ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

పదహారవ సమావేశము, సంపుటము IV, నంబరు. 19

ఖరనామ సం. ఫాల్గుణ బ. 14

**WEDNESDAY, THE 21TH MARCH , 2012**

**SIXTEENTH SESSION, VOLUME IV, NO.19**

**1CHAITRA, 1934 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

# LEGISLATURE SECRETARIAT,
# PUBLIC GARDENS,
# HYDERABAD - 500 004.

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | ః | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | ః | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | ః | శ్రీ మహమ్మద్ జానీ<br>శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి<br>శ్రీ బి. చెంగల్‌రాయుడు<br>శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | ః | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీమతి వి. గిరిజాసుందరి<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ జి. వెంకటక్రిష్ణ<br>శ్రీ బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | ః | శ్రీమతి వై. వెంకట రమణమ్మ<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి బి. నరసమ్మ<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ జె. రామలింగేశ్వర్ రావు<br>శ్రీ ఎల్. తిరుమల రావు<br>శ్రీ ఎమ్. విజయరాజు<br>శ్రీ హెచ్.ఎ. షఫీ<br>శ్రీ వి. రమేష్ కుమార్<br>శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |

| | | |
|---|---|---|
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## బుధవారం, మార్చి 21, 2012

## విషయ సూచిక

సభా కార్యక్రమం ః

1. వాయిదా తీర్మానముల అనుమతి గురించి.

2. ఎస్.ఇ.జెడ్‌లపై జాయింట్ కమిటీ ఏర్పాటుపై ప్రకటన.

3. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు.

4. ఉగాది సందర్భంగా శాసన పరిషత్తు భవనాన్ని విద్యుద్దీపాలతో అలంకరించక పోవడంపై చర్చ.

5. సభా సమక్షంలో ఉంచిన పత్రాలు.

6. ప్రభుత్వ బిల్లులు.

1. ఎల్.ఎ.బిల్.నెం. 19, 2011 (ప్రొఫెషనల్ టాక్స్)
2. ఎల్.ఎ.బిల్.నెం. 20, 2011 ( మునిసిపల్ లాస్)
3. ఎల్.ఎ.బిల్.నెం. 21, 2011 ( ల్యాండ్ రిఫాంస్)
4. ఎల్.ఎ.బిల్.నెం. 24, 2011 ( అవినీతి నిరోధక )
5. ఎల్.ఎ.బిల్.నెం. 25, 2011 ( ఎ.పి. యూనివర్సిటీ ఆఫ్ లా )
6. ఎల్.ఎ.బిల్.నెం. 1, 2011 ( కోపరేటివ్ సొసైటీస్)

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు**

**2012, మార్చి 21 వ తేది, బుధవారం**

**పదహారవ సమావేశపు పంతొమ్మిదవ రోజు**

**(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

– – –

MR. CHAIRMAN: I have received four adjournment motion notices today.

The first adjournment motion notice given by Sri Jalli Wilson Garu and others regarding need to discuss about the Bus Accident at Thugaram, Raghavapuram of Kothagudam Mandal, Khammam District resulting in death of 8 School Children and action taken against concerned in this regard has been disallowed.

The second adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu regarding need to discuss about the problems of Workers in Sanghi Polysters Limited, Sanghi Nagar, Hayathnagar Mandal, Ranga Reddy District has been disallowed.

The third adjournment motion notice given by Dr. K. Nageshwar Garu regarding need to take necessary steps on the management for non-payment of salaries etc., to the workers of Sanghi Polyster Limited, Hayathnagar Mandal, Ranga Reddy District has been disallowed.

The fourth and last adjournment motion notice given by Sri K.S. Lakshmana Rao and others regarding need to discuss about the School Bus Accident occurred at Khammam District causing death of 10 school children has also been disallowed.

MR. CHAIRMAN: I would like to say one important thing which I have came to know about the Bus Accident at Thugaram, Raghavapuram of Kothagudam Mandal, Khammam District.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి గారికి అందరి తరపున జన్మదిన శుభాకాంక్షలు. అమోస్ గారూ.. సుధాకర రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయండి.

శ్రీ కె.ఆర్. అమోస్ ః అధ్యక్షా, ఈ రోజు సుధాకర రెడ్డి గారికి 51వ పుట్టిన రోజు సందర్భంగా మన హౌస్ తరపున శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.

(హర్ష ధ్వానాలు)

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, కృతజ్ఞతలు.

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ జల్లి విల్సన్, చేరుపల్లి సీతారాములు, కె.యస్. లక్ష్మణరావు తాము ఇచ్చిన వాయిదా తీర్మానం నోటీసుల మీద మాట్లాడే అవకాశం ఇవ్వాలని తమ, తమ స్థానాలలో నిలబడి కోరసాగారు)

శ్రీ జల్లి విల్సన్ (అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఖమ్మం జిల్లా, కొత్తగూడెం మండలం, రాఘవాపురం పెద్దవాగు దగ్గర నిన్న జరిగిన బస్సు దుర్ఘటన చాలా బాధాకరమైనది. విషాదకరమైనది. ఆ బస్సులో ప్రయాణం చేస్తున్న దాదాపు 30మందిలో 20 మంది బయటపడ్డా, 8 మంది చనిపోవడమనేది చాలా బాధాకరమైన విషయం. ఆసుపత్రిలో చేరిన 20 మందిలో 10 మంది పరిస్థితి చాలా ప్రమాదకరంగా ఉందని వార్తలు వచ్చాయి. ఇటువంటి స్కూల్ బస్సులు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. రవాణా శాఖ ఇచ్చే ఫిట్‌నెస్ సర్టిఫికేట్ అనేది ఉందా? లేదా? అనేది చూడకుండా, కన్డెమ్డ్ బస్సులను కూడా వాడటం వల్ల ఇటువంటి దుర్ఘటనలు జరగడానికి అవకాశం ఏర్పడింది. డ్రైవర్ స్థానంలో క్లీనర్ ఉన్నాడు అనేది రూఢిగా తెలిసింది. అలాగే, ఈ ప్రమాదం జరిగిన ప్రాంతంలో ఉన్న బ్రిడ్జికి కనీసం రెయిలింగ్ కూడా లేదు. రెయిలింగ్ కూడా లేకపోవడం వల్ల, రోడ్లు అస్తవ్యస్తంగా ఉండటం వల్ల, క్లీనర్ నడపటం వల్ల, ఆ మలుపు కూడా V ఆకారంలో ఉండటం వల్ల, ఈ ప్రమాదం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆలాగే, చనిపోయిన ఆ పిల్లల తల్లిదండ్రులకు ఎక్స్‌గ్రేషియాగా పెద్ద మొత్తంలో సహాయం చేయాలనీ, అలాగే, ఆసుపత్రిలో చికిత్స

పొందుతున్న గాయపడిన వారికి వైద్య సేవలు సక్రమంగా చేసేందుకు ప్రభుత్వం సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్. లక్ష్మణ రావు (కృష్ణా, గుంటూరు ) ః అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో నిన్న జరిగిన బస్సు దుర్ఘటన పత్రికలలో చదవడం, చూడడం జరిగింది. ఇటువంటి దుర్ఘటనలు గత సంవత్సర కాలంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 10, 15 వరకు జరిగాయి. ముఖ్యంగా, విద్యా శాఖ, రవాణా శాఖల మధ్య సమన్వయం లేకపోవడం వల్లనే ఇటువంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని తెలిసింది. రవాణా శాఖ, విద్యా శాఖ రెండు కూడా సమన్వయంతో పని చేయడం కోసం దీనిని తమరు చర్చకు అనుమతించాలని కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) ః అధ్యక్షా, విద్య మీద మొన్న సభలో చర్చ జరిగినప్పుడు ఎంత ఐక్యత వ్యక్తమైందనేది తమరు చూశారు. ఇప్పుడు ఈ దుర్ఘటన జరిగింది. అసలు ప్రయివేటు వాళ్లకు ఉన్న రూల్సు ఏమిటి? బస్సు విషయంలో కాని, బోధనా విషయంలో కాని, బడి విషయంలో కాని ఏ విధమైన ప్రమాణాలున్నాయి? దీని మీద చర్చ జరపాలని కోరుతున్నాను. దీనిని చిన్న విషయంగా తీసుకోకూడదు. రాబోయే నాలుగైదు రోజులలో ఏదో ఒక సందర్భంలో చర్చకు అనుమతించండి.

మిస్టర్ ఛైర్మన్ ః బాలసుబ్రహ్మణ్యం గారూ....దయచేసి కూర్చోండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా,..

MR. CHAIRMAN ః I am not allowing anybody. రాజకుమారి గారూ, వాళ్లు మూవ్ చేసిన వాయిదా తీర్మానాన్ని డిస్-అలౌ చేస్తే, వాళ్లు రెండు మాటలు వ్యక్తం చేశారు. దీనిలో రెండవ అభిప్రాయం ఎవరికీ లేదు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా, సంతాపం తెలియజేస్తాను.

మిస్టర్ ఛైర్మన్ ః మొత్తం హౌజ్ తరపున, I will come with a reply….

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఇది చాలా ఘోరమైన దుర్ఘటన. మెజార్టీ అభిప్రాయం అనేది కాకుండా అన్ని రకాలుగా పటిష్టమైన చర్యలు సెక్యూరిటీ యాస్పెక్ట్‌లో తీసుకోవాలి కాబట్టి హౌస్ తరపున ఒక మెసేజ్ అంటే ఒక తీర్మానం చేద్దాం. ఆ తీర్మానంలో ఒకటి, సంతాపం

తెలియచేయడం, రెండవది, ఆ కుటుంబాలను ఆదుకోవడం, మూడవది, ఆ బస్సుకు సంబంధించిన ఎల్.వి.రెడ్డి మెమోరియల్ స్కూల్ గుర్తింపును కూడా రద్దు చేసే కార్యక్రమం చేయాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (మెదక్, ఆదిలాబాద్, ఇజామాబాద్, కరీంనగర్ ) ః అధ్యక్షా, ఖమ్మం జిల్లాలో నిన్న జరిగిన బస్సు దుర్ఘటన ఒక్కటే కాదు. వాస్తవంగా, ఒక వ్యాపార పద్ధతిలో స్కూల్‌ను పెట్టి పిల్లలను బస్సులలో స్కూళ్లకు చేరవేస్తున్నారు. కాని, ఆ బస్సులు కండిషన్‌లో ఉన్నవా? లేవా అనేది పరిశీలించకుండా మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు ఏమి చేస్తున్నారు? ఆ స్కూల్ బస్సులు కండిషన్‌లో ఉన్నాయా? లేదా అనేది చెక్ చేయడం లేదు.

రెండవది, తల్లిదండ్రులు తమ పిల్లలను బస్సు ఎక్కించి స్కూలుకు పంపిస్తే, మరల ఆ పిల్లలు తిరిగి వస్తారా? లేదా అన్నది గ్యారంటీ లేకుండా ఉంది. దీనికి సంబంధించిన పాఠశాల మీద ఏ విధంగా చర్యలు తీసుకుంటారు? భవిష్యత్తులో ఇతర పాఠశాలల్లో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటారు? స్పష్టమైన పద్ధతిలో గైడ్‌లైన్స్‌ను ప్రభుత్వం తీసుకురావలసిన అవసరం ఉంది. ప్రయివేట్ పాఠశాలలకు కళ్లాలు వేయకపోతే భవిష్యత్తులో చాలా ఘోరాలు జరుగుతాయి.

ఉ.10.10

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అధ్యక్షా,....

మిస్టర్ ఛైర్మన్ ః ఏమి చెబుతారమ్మా!

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ ) ః అధ్యక్షా, ఏమి చెబుతున్నారనేది ముఖ్యం కాదు. ఇక్కడ మనం ఎంత ఆవేదన వెలిబుచ్చుతున్నామనేది కావాలి. మేమేమి చెబుతాం అనేది కాదు. ఎంతమంది తల్లిదండ్రులకు కడుపు కోత అయిందో మీరు చూసే ఉంటారు. ఈరోజున మరల రాజోలు దగ్గర కూడా ఇంకొక బస్సు పడిపోయింది కాని ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అదృష్టం బాగుంది. కాకపోతే, కొంతమందికి గాయాలైనాయి.

హైదరాబాద్ నగరంలో కూడా ఏదో ఒక ప్రాంతంలో ప్రతిరోజూ ఆర్టీసీ బస్సులు వచ్చి రోడ్డు మీద నిల్చున్న పిల్లల మీదుగా వెళ్లిపోవడమనే సంఘటనలు జరుగుతున్నాయి. ఇప్పటి వరకు కూడా స్కూల్ పిల్లల మీద ఆర్టీసీ బస్సులు వెళ్లుతున్నాయి. కాని, ఈరోజు పాఠశాల బస్సును పడేయటమనేది చాలా దారుణం. ప్రభుత్వం దీని మీద తగిన చర్య తీసుకోవాలి. దీని మీద సభ కొంత సమయాన్ని వెచ్చించి, చర్చ జరిపి, తగిన సూచనలు ప్రభుత్వానికి చేయాలని కోరుతున్నాను. ఈ పెద్దల సభ ద్వారా చనిపోయిన

పిల్లలకు సంతాపం తెలియచేద్దాం. నష్టపరిహారంగా రు.50వేలు ఇస్తామంటున్నారు. వాళ్లంతా కూలి, నాలి చేసుకొనే మధ్య తరగతికి చెందిన  సామాన్యులు. అతి సామాన్యులు. మీరు ఫోటోలలో కూడా చూసే ఉంటారు. కాబట్టి ఏ విధంగా వారికి ఎక్కువ నష్ట పరిహారం ఇవ్వగలమనేది ఒకసారి ఆలోచించి పెద్ద మొత్తంలో ఇవ్వాల్సిన అవసరం ఉంది. కనీసం రెండు, మూడు లక్షల రూపాయలకు తక్కువ కాకుండా అందజేయవలసిన అవసరం ఉంది.

MR. CHAIRMAN: I am not allowing anybody and I have no objection to discuss on this issue. Moreover, today we are having heavy agenda. There is no difference of opinion on this issue and this August House expresses deep sense of concern on the sudden deaths of School Children in Bus Accident at Thugaram, Raghavapuram of Kothagudam Mandal, Khammam District. Bus accidents are occurring repeatedly every where in West Godavari, Vizag etc. This August House is totally endorses the feelings of all the Members and we are expressing our deep sense of concern and conveying our sense of sympathy and sorrow on the incident. Luckily, our Hon'ble Home Minister Smt. P. Sabitha Indra Reddy also present to a make clear statement on this issue.

శ్రీమతి పి. సబిత (మహేశ్వరం ) ః అధ్యక్షా, నిన్న జరిగిన సంఘటనకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ఇది  చాలా బాధాకరమైన విషయం. నిజంగా, ఆ పిల్లల తల్లిదండ్రుల బాధను ఎవరం తీర్చలేము. నిన్న జరిగిన సంఘటన మీదే కాకుండా, గతంలో  జరిగిన ఇటువంటి సంఘటనల మీద కూడా చర్యలు తీసుకోవాలని ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పారు. ఆర్టీసీ, విద్యా శాఖలే కాకుండా, పోలీస్ డిపార్ట్‌మెంట్ కూడా ఇన్‌వాల్వ్ అయి ఇటువంటి సంఘటనలపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొన్ని చర్యలను ఇప్పటికే తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. నిన్న జరిగిన సంఘటనకు సంబంధించి ప్రభుత్వం తరపున కూడా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. సహాయ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అక్కడ గాయపడిన వారికి ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ ఇప్పించడం వంటి చర్యలను తీసుకోవడం జరిగింది. మూడు డిపార్ట్‌మెంట్లను  సమన్వయం చేసి ఒక ప్రణాళికను రూపొందించడం ద్వారా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా ఉండటానికి ప్రయత్నం చేస్తామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః (హోం మంత్రి గారిని ఉద్దేశించి) ఇటువంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి.  మా పిల్లలు చదువుకుంటున్నప్పుడు స్కూల్ తరపున ఒక వ్యక్తి ఆ స్కూల్  బస్సులలో వెళ్లేవారు. వారు డ్రైవర్ ప్రక్కన ఉన్న సీట్లో కూర్చొని  వాళ్లు చెపుతుంటారు.  నిన్న జరిగిన సంఘటనలో క్లీనర్ డ్రైవ్ చేస్తున్నాడని పిల్లలు అభ్యంతరం వ్యక్తం చేస్తే,  మీకెందుకని అన్నాడని కూడా తెలిసింది. దీనిలో మేనేజ్‌మెంట్ తప్పిదం కూడా కనపడుతోంది. అందువల్ల, డ్రైవర్ ప్రక్కన ఒక సీటు ఉండేటట్లు ఇన్‌సిస్ట్ చేయాలి. ఆ సీట్లో స్కూల్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించిన వ్యక్తి ఒకరు కూర్చొని పిల్లలను తీసుకొని పోవాలి.

శ్రీమతి పి. సబిత ః అధ్యక్షా, బాధ్యతారహితంగా ప్రవ ర్తించిన స్కూల్ మేనేజ్‌మెంట్‌పై తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ ః క్లీనర్ డ్రైవింగ్ చేస్తుంటే చెకింగ్ కూడా లేదు. ట్రాఫిక్ కానిస్టేబుల్ కూడా టచ్‌లో ఉండాలి. రిపీటెడ్‌గా ప్రతివారం ఎక్కడో ఒక చోట ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల కాలంలోనే వెస్ట్ గోదావరి జిల్లాలో కెనాల్‌లో ఒక బస్సు పడింది.

శ్రీమతి పి. సబిత ః అధ్యక్షా, ఆర్టీసీ వాళ్లను కూడా దీనిలో ఇన్‌వాల్వ్ చేసి తప్పకుండా సీరియస్ యాక్షన్ తీసుకోవడం జరుగుతుంది తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: If all the members are satisfied then will take up the Question Hour.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, రెయిలింగ్‌లు కూడా లేవు.

శ్రీ దాడి వీరభద్రరావు ( స్థానిక సంస్థలు ) ః ఈ ప్రమాదాలన్నింటికి కారకులైన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని తమరు తాలూకు రూలింగ్ కూడా ఇవ్వడంతో, హోం మంత్రి గారు కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది. చాలా చోట్ల జరిగిన సంఘటనలలో ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్ల తాలుకూ నిర్లక్ష్యాలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు వాహనాలను సరిగ్గా తనిఖీ చేయకపోవడం, డ్రైవింగ్ లైసెన్స్‌లు ఉన్నాయా? లేవా? అనేది చూడకపోవడం, ఫిట్‌నెస్ సర్టిఫికేట్ ఇర్రెగ్యులర్‌గా ఇవ్వడం వంటి వాటి మూలంగా ఇటువంటి దుర్ఘటనలు జరుగుతున్నాయి. వీటన్నింటి మీద సంబంధిత డిపార్ట్‌మెంట్లు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇటువంటి లోపాలున్నప్పుడు హోం డిపార్ట్‌మెంట్ సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడమే కాకుండా, ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన సంబంధిత వ్యక్తులపై కూడా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఇప్పుడు ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు తప్పించుకుపోతున్నారు. వాళ్ల మీద చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఏదేమైనా, తగిన చర్యలు తీసుకుంటామని హోం మంత్రి గారు హామీ ఇచ్చారు కాబట్టి దీనిని ఇంకా పొడిగించాల్సిన అవసరం లేదని మేము భావిస్తున్నాం.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, ఇక్కడ పెద్దల సభలో ఇంటలెక్చ్యువల్స్ కూడా ఉన్నారు. సచిన్ టెండూల్కర్ భారత దేశం మొత్తం గర్వించదగ్గ రీతిలో వంద సెంచరీలు చేసి రికార్డు సృష్టించిన నేపథ్యంలో, సభ ఏకగ్రీవంగా వారిని అభినందించాలి. భారత దేశ చరిత్రలో ఇంత పెద్ద రికార్డ్ సృష్టించిన

వ్యక్తి కాబట్టి ఆయనకు భారత రత్న ఇవ్వదగ్గ పర్సనాల్టీ ఉంది. ఏదేమైనా, వారిని అభినందిస్తూ సభ తీర్మానం చేయాలని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః ఈ సభ ఏకగ్రీవంగా అభినందిస్తుంది. ఇది వరల్డ్ రికార్డ్ కాబట్టి సభ ఏకగ్రీవంగా, మనస్ఫూర్తిగా అభినందిస్తుంది. Once again we are congratulating Sachin Tendulkar.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, థాంక్యూ.

(హర్షధ్వానాలు)

SRI SYED ALTAF HYDER RAZV (Assembly) I: Sir, I would like to present one small submission regarding the Bus Accident, the old vehicles which are being used by the school management for transportation are to be replaced and such vehicles need to be properly verified by the Police officials. Further, each and every school management those who are providing transportation facilities must obtain necessary clearance certificate from the concerned authorities.

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ ) ః అధ్యక్షా, సంఘీ పాలిస్టర్ మేనేజ్‌మెంట్ 300 మంది కార్మికులను రోడ్డున పడవేసింది. దాదాపు 14 నెలల నుండి వారికి జీతాలు లేవు. వాళ్లకు ఉద్యోగం లేదు. పైగా ఆ కంపెనీకి జీతాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. దాదాపు రు.2000కోట్లను బ్యాంకుల నుండి అప్పులు తెచ్చుకున్నారు. అప్పులు ఎగవేయడానికి వాళ్లు చేస్తున్న ప్రయత్నం ఇది. అప్పులు చెల్లించకపోవడం వల్ల ఆ కంపెనీని బ్యాంక్ వాళ్లు సీజ్ చేయడం జరిగింది. బ్యాంక్ వాళ్లు సీజ్ చేస్తే, కార్మికుల జీవితాలతో చెలగాటమాడకూడదు కదా. కార్మికుల జీవితాలతో చెలగాటమాడకుండా వారికి జీత, భత్యాలు ఇవ్వవలసిన అవసరం ఉంది. కంపెనీని తిరిగి తెరిపించి పనిచేయించాల్సిన అవసరం ఉంది. మూడు వేల ఎకరాల భూములను ప్రభుత్వం నుండి వీళ్లు తీసుకున్నారు. సర్, మైక్ లేదు.

MR. CHAIRMAN: Cherupally Seetha Ramulu Garu, I am not giving mike. మెన్షన్ చేశారు అయిపోయింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, ఆ కార్మికులకు పని కల్పించాలి.

MR. CHAIRMAN: Cherupally Seetha Ramulu Garu, you come under Rule 70, I will consider.

ఉ. 10.20

శ్రీ ఎం. వి. ఎస్. శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) : అధ్యక్షా, సభాసమయాన్ని దుర్వినియోగం చేయడం కోసం మేము వాయిదా తీర్మానాలు ఇవ్వడం లేదు. బయట ఇబ్బంది పడుతున్న వాళ్ల సమస్యలు సభలో చర్చించారు అని తెలిస్తే, వారికి కొంత ఊరట. వారి సమస్యలను ప్రభుత్వం ఎలాగూ పరిష్కరించడం లేదు. మనమైనా వారి బాధపై స్పందించారని తెలిస్తే వారు సంతోషిస్తారు సార్. We don't want to misuse the time of the august House.

## రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూలులో చేర్చుటకు గ్రామాల గుర్తింపు

ప్రశ్న నెం.6106(131)

సర్వశ్రీ ఎం.వి.ఎస్. శర్మ, బాలసుబ్రమణ్యం విటపు, కె.ఎస్. లక్ష్మణ రావు, ఎం.ఎల్.సి.లు,

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) పెసా చట్టం ప్రకారం రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌లో చేర్చవలసిన గ్రామాలను గుర్తించే లక్ష్యాన్ని జిల్లా కలెక్టర్లకు అప్పగించిన విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, రాష్ట్రంలో గుర్తించిన జిల్లాల సంఖ్య ఎంత; ఈ విషయంలో ఒక్కొక్క జిల్లాలో ఇప్పటివరకు సాధించిన పురోగతి వివరాలు ఏమిటి?

**గౌరవనీయులైన గిరిజన సంక్షేమ శాఖ మంత్రిగారు (శ్రీ పి. బాలరాజు)**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎం .వి. ఎస్. శర్మ ః అధ్యక్షా, శ్రీ పి.బాలరాజుగారికి మాకు చాలా అనుబంధం ఉన్నది, అందుకని ఆయన ప్రశ్నలన్నింటికి లేదు, ఉత్పన్నం కాదు అని అంటున్నారు. ఏమైనా ఆయన చెప్పిన సమాధానాన్ని నేను తప్పు పట్టను. నేను అడగదల్చుకున్నదేమంటే పెసా చట్టం 1996లో చేసిన తరువాత 2011లో రాష్ట్రప్రభుత్వం రూల్స్ ఫ్రేమ్ చేయడం జరిగింది. ఆ రూల్స్ ప్రకారం జి.వో. ఎం. ఎస్. నెం. 66 ఇవ్వడం జరిగింది. దాని ప్రకారం ట్రైబల్ వెల్ఫేర్ కమీషనర్, జిల్లా కలెక్టర్లను గ్రామాల జాబితాను ప్రకటించమని కోరాలి. అలా కోరారా, లేదా? మార్చి, 2011 నాడు జి.వో ఇస్తే ఇంతవరకూ ఆ రకమైన గ్రామాల జాబితా రాకపోవడానికి కారణమేమిటి? రెండవ సప్లిమెంటరీ ఏమిటంటే – 5వ షెడ్యూల్‌లో 812 గ్రామాలను చేర్చాలి అనే ప్రతిపాదన చాలాకాలం నుండి జరుగుతోంది. ఇప్పుడు పెసా చట్టం, రూల్సు వచ్చిన తరువాత కూడా అది జరగకపోవడం వల్ల 812గ్రామాలలోని గిరిజనులు ఈ షెడ్యూలు ఏరియాలోకి రాక, వారికి రాజ్యాంగం కల్పించిన హక్కులు పొందలేకపోతున్నారు. ఆ హక్కులను కాపాడడానికి ప్రభుత్వం ఏమి చేస్తుంది? మన ఏజెన్సీ గిరిజనులకు సంబంధించిన లిస్ట్ ఫైనలైజ్ చేయకపోవడం వల్ల ఆ ప్రాంతాలలో గిరిజనేతరులు మైనింగ్ విచ్చలవిడిగా చేస్తూ, గిరిజనులకు సంబంధించిన సంపదను దోచుకుంటున్నారు. దీనిని అరికట్టడానికి గిరిజన సంక్షేమ శాఖ ఏమి చేస్తోందనే వివరాలు చెప్పవలసిందిగా తమ ద్వారా మంత్రిగారిన కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః కలెక్టర్లకు ఈ లక్ష్యాన్ని నిర్దేశించే బాధ్యత అప్పగించారా అని అడిగితే లేదన్నారు, మరి ఎవరికి అప్పగించారో చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఐటిడిఏకి ఏమైనా ఇచ్చారా? లేక మరెవరికైనా ఇచ్చారా? ఎవరు ఆ బాధ్యతను నిర్వర్తిస్తారు? ఎప్పటిలోపల చేస్తారనే విషయాలను చెప్పవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె. ఎస్. లక్ష్మణరావు ( కృష్ణా, గుంటూరు ) ః పెసా చట్టం గిరిజనులకు సంబంధించి ముఖ్యమైన చట్టమని అందరూ అంగీకరిస్తున్నారు. కానీ, ఆ చట్టాన్ని అమలు చేయడానికి గిరిజన సంక్షేమ శాఖ తీసుకుంటున్న చర్యలేమిటో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు (అసెంబ్లీ ) ః అధ్యక్షా, 5వ షెడ్యూల్‌లో గ్రామాలను చేర్చగలిగితే భారత ప్రభుత్వం ఎక్కువ గ్రాంటును ఇవ్వడానికి అవకాశముంటుంది. మొత్తంమీద అభివృద్ధికి నూరు శాతం నిధులను సంపాదించుకునేందుకు వసతి ఉంటుంది. దానిని త్వరితగతిన పూర్తి చేస్తే గ్రాంటును పొందడానికి వీలుంటుంది.

శ్రీ పి. బాలరాజు ( పాడేరు ) ః అధ్యక్షా, గిరిజనుల అభివృద్ధికి, సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలకు బాగా దోహదపడుతుందనే లక్ష్యంతో ఈ పెసా చట్టాన్ని ప్రతిష్టాత్మకమైనటువంటి చట్టంగా తీసుకురావడం జరిగింది. జి.వో.ఎం.ఎస్. నెం 66 కింద 24.3.2011లో ఇందుకు సంబంధించిన నిబంధనలను జారీచేయడం జరిగింది. ఇటువంటి ప్రతిపాదనలు పంపించడానికి, అమలు చేయడానికి దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉన్నదనే విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను. ఇప్పటికే, జిల్లా కలెక్టర్లకు, జిల్లా యంత్రాంగానికి, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారులకు పెసా చట్టానికి సంబంధించిన గ్రామాలను ఎంపిక చేయడానికి మరియు అక్కడ ఉన్నటువంటి స్థానిక పరిస్థితులను తెలియచేయమని ప్రభుత్వం కోరడం జరిగింది. మొదటిగా – గ్రామ పంచాయతీలను ఒక గ్రూపుగా తీసుకున్నట్లయితే వేరే రకమైన ఇబ్బందులు కూడా వస్తున్నాయి కాబట్టి, హాబిటేషన్లను గానీ, క్లస్టర్లను గానీ ఒక గ్రూపుగా తీసుకుని పెసా చట్టాన్ని అమలు చేస్తే బాగుంటుందని ఒక ప్రతిపాదన తయారుచేయడానికి గాను, జిల్లా యంత్రాంగానికి , స్థానిక ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులకు ఆదేశాలు జారీచేయడమైనది. ఆ రకంగా తయారు చేసిన రెండు జిల్లాలకు సంబంధించిన సమాచారం రావడం జరిగింది. అక్కడున్న స్థానిక పరిస్థితులను, దూరాన్ని , తెగలను ప్రాతిపదికగా తీసుకుని ఒక గ్రూపుగా , క్లస్టర్‌గా తయారు చేయాలనే ప్రతిపాదనలు చేయడం జరుగుతోంది. పెసా చట్టాన్ని సత్వరంగా అమలు చేస్తే, చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి చేయడం, మద్యం ఉత్పత్తుల తయారీ నియంత్రణ , భూములు అన్యాక్రాంతం కాకుండా నిరోధించడం వంటి కార్యక్రమాలపై చర్యలు తీసుకునే కార్యక్రమం జరుగుతుంది. మార్కెట్లు, అంగళ్లు మొదలైన వాటికి లైసెన్స్ మంజూరు చేసే కార్యక్రమం, షెడ్యూలు ప్రాంతాలలో మరమ్మత్తులు, నిర్వహణ పునరుద్ధరణ , చిన్న తరహా అటవీ పరిశ్రమలు సేకరించి, వినియోగించే కార్యక్రమం వాటి హక్కులు అనేటటువంటి అంశాలను ఈ పెసా చట్టం కింద పొందుపరచి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అటవీ శాఖాధికారులు మాత్రం ఈ కార్యక్రమాన్ని చక్కగా అమలు చేయడానికి ఇప్పటికే తగు చర్యలు తీసుకోవడం జరిగింది. ఏమైనప్పటికీ క్లస్టర్లను తయారు చేసే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లకు, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారులను ఆదేశిస్తూ, అందుకు సంబంధించిన వివరాలు పంపమని కోరడం జరిగింది. ఇప్పటికే ఖమ్మం మరియు శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన రంపచోడవరం ప్రాంతానికి సంబంధించిన వివరాలు పంపడం జరిగింది. మిగతా జిల్లాల అధికారులు, కలెక్టర్లు ఆయా వివరాలను తయారు చేయడం జరుగుతోంది. ఈ పెసా చట్టంపై చైతన్యం తీసుకురావడానికి మండల స్థాయిలోనూ, ఐటిడిఎ స్థాయిలోనూ, డివిజన్ స్థాయిలో అవేర్‌నెస్

క్యాంపులను పెట్టడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతోందనే విషయాన్ని గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను.

పెసా చట్టంతోపాటు కొన్ని గిరిజన తండాలను, గిరిజనులు నివశిస్తున్న ఆవాసాలను ఉపప్రణాళికల కింద అభివృద్ధి చేసేందుకు ఆయా గ్రామాలను ఇందులో కలపమనే ప్రతిపాదన కూడా పరిశీలనలో ఉన్నది. ఆ రకంగా 812 గ్రామాలను కలపమని కోరడం జరిగింది. ఈ ప్రతిపాదనలు భారతప్రభుత్వం యొక్క ఆదేశాలకోసం పంపడం జరిగిందని ఈ సందర్భంగా తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, 2011, మార్చిలో జి.వో ఇచ్చారు. నేను పాడేరు ఐటిడిఎలో ఎన్క్వైరీ చేస్తే దీనికి సంబంధించి ఎటువంటి సూచనలు జిల్లా కలెక్టర్ల దగ్గర నుండి రాలేదని చెప్పారు. మరి జివో 2011లో ఇస్తే, జిల్లా కలెక్టర్లకు ఎప్పుడు పంపించారు. ఇప్పటిదాకా లిస్ట్ ఫైనలైజ్ చేయలేకపోతున్నామంటే గిరిజన సంక్షేమ శాఖ ఏంచేస్తున్నది. జాబితా తయారు చేయడానికి ఎంత టైం పడుతుంది? చట్టం అందరికంటే ముందు ఇచ్చి ఉండవచ్చు. మరి అమలు చేయడంలో కూడా ముందు ఉండాలి కదా! దీనివల్ల గిరిజనులకు రావలసిన హక్కులు దెబ్బతింటున్నాయి. ఏ తేదీలోగా లిస్ట్ ప్రకటిస్తారనే విషయాన్ని మంత్రిగారు చెప్పగలరా?

ప్రస్తుతం చింతపండు సీజన్. వారు చింతపండు అమ్ముకుంటామంటే, అమ్ముకునే హక్కు లేదని అటవీ అధికారులు అడ్డుకుంటున్నారు. మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూసెస్‌ను అమ్ముకునే హక్కు పెసా చట్టం ఇస్తుంటే, దానిని అటవీ అధికారులు అడ్డుకుంటున్నారు. ఈ విషయమై జిల్లా అధికారికి ఫిర్యాదు చేసినా మాకేమీ సంబంధం లేదనట్లు ఉంటున్నారు. బయట చింతపండు, రూ.60, 70లకు అమ్ముతుంటే సంతలో దళారీలు వారిదగ్గర నుండి రూ.12, 15లకు కొంటున్నారు. దీనిపై జి.సి.సి. జోక్యం చేసుకుని న్యాయమైన రేటుకు కొనాలని ఏజెన్సీ అంతా బంద్ చేయడం జరిగింది, కానీ ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందనా లేదు. గిరిజనుల పట్ల ఇంత అన్యాయం, వివక్ష తగదు. దీనిపై మంత్రిగారిని స్పందించాలని కోరుతున్నాను. చింతపండు రేటు రూ. 30లు వారు అడుగుతున్నారు. జి.సి.సి. ద్వారా దానిని ప్రకటించి కొనుగోలు చేస్తారా లేదా అనే విషయాన్ని మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః వైజాగ్‌లో కలెక్టర్ ఉంటారు, అక్కడ రెవ్యూ మీటింగ్స్ ఉంటాయి అక్కడ మాట్లాడవచ్చు కదా!

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః ఐటిడిఏల పైన రెవ్యూ మీటింగ్స్ జరగడంలేదు సార్.

శ్రీ దాడి వీరభద్రరావు ః రెవ్యూ మీటింగ్స్‌లో డిస్ట్రిక్ట్ ఇన్‌ఛార్జి మినిస్టరుగారు వచ్చి గంటన్నర, రెండు గంటలు ఉంటారు. రెండుగంటలలో రెవ్యూ ఏం జరుగుతుంది సార్. అక్కడ అఫెక్టివ్‌గా జరిగే పరిస్థితులు లేవు. అప్పటికీ రెండు రోజులు జరపమని అడుగుతున్నాము. అన్ని జిల్లాలలోనూ ఇదే పరిస్థితి ఉన్నది.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అంతా శ్రీ వైష్ణవులే కానీ బుట్టలో రొయ్యలు కనపడడం లేదు అన్నట్లుంది సార్. అంతా ఇక్కడే ఉన్నాము, కానీ గిరిజనులకు మాత్రం న్యాయం జరగడం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, పెసా చట్టం గురించి మనం మాట్లాడుకున్నాము. ఏదైనా ఒక అంశంపై మనం మాట్లాడుతుంటే, ఇది మాకు సంబంధం లేదు, మా డిపార్ట్‌మెంట్ కాదు, మాకు తెలియదు అంటున్నారు. అన్ని చట్టాలగురించి, అన్ని శాఖల అధికారులు తెలుసుకోవలసిన అవసరమున్నది. వేరే చట్టం గురించి నాకు తెలియదు, నా చట్టం గురించే నేను మాట్లాడతాను అనే విధానం ఈ మధ్య ఎక్కువగా కనిపిస్తోంది.

ఉ. 10.30

బాక్సైట్ గురించి గతంలో మనం రెండు సార్లు చర్చించినపుడు కూడా ఈ పెసా చట్టం గురించి పరిశ్రమల శాఖకు, గనుల శాఖకు తెలియదని చెబుతున్నారు. ఈ పెసా చట్టంలో అటువంటి నిబంధనలు లేవని చట్టానికి వ్యతిరేకంగా సభలో రికార్డులను తారుమారు చేసేటటువంటి పరిస్థితులు కనిపించేలా ఉన్నాయి. ముఖ్యంగా, గిరిజనులకు చాలా అన్యాయం జరుగుతుంది కాబట్టి పీసా చట్టం ప్రకారం బాక్సైట్ ప్రాంతమంతా కూడా, ముడి పదార్థ ప్రాంతమంతా పది వేల ఎకరాల స్థలం గిరిజన ప్రాంతంలో ఉంది. దీనిని ప్రభావితం చేసేటటువంటి ఏ పరిశ్రమలనైనా అక్కడ స్థాపించినప్పటికీ ఔట్‌సైడ్ ది షెడ్యూల్డ్ ఏరియాలో పరిశ్రమలు స్థాపించినప్పటికీ కూడా గ్రామసభల యొక్క అభిప్రాయాన్ని తీసుకోవలసిన అవసరం ఉందని పెసా చట్టంలో ఉంది. ఆ విధంగా ఉన్నదా లేదా అనే విషయాన్ని సభకు తెలియజేయవలసిందిగా మంత్రిగారిని ఆదేశించండి. ఒక వేళ ఆ విధంగా ఉన్నట్లయితే గనుల శాఖ మంత్రిగారికి గానీ, పరిశ్రమల శాఖ మంత్రిగారికి గానీ తెలియదని వారు అంటున్నారు. కాబట్టి గనుల శాఖ, పరిశ్రమల శాఖ, అటవీ శాఖ ఈ మూడు శాఖలకు చెందిన మంత్రులు మరియు అధికారులందరితో, సంబంధిత ఫ్లోర్ లీడర్స్‌నందరినీ పిలిచి చర్యలు ఏ విధంగా ఉన్నా దీనిపై కనీస అవగాహన వచ్చేవిధంగా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తారా అనే విషయాన్ని సభకు తెలియజేయవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారూ, సమావేశాన్ని ఏర్పాటు చేస్తారా అని ఎల్.ఒ.పి. అడుగుతున్నారు.

శ్రీ పసుపులేటి బాలరాజు : అధ్యక్షా, ఈ పీసా చట్టం క్రింద వస్తున్న శాఖలన్నింటితో సమావేశం ఏర్పాటు చేసి వారి యొక్క ఆమోదం పొందిన తరువాత జి.వొ.ను జారీ చేయడం జరిగింది. ఈ పెసా చట్టంలో గ్రామ సభలకు అధికారాలు యిస్తూ, మినరల్స్, మైన్స్ మాత్రమే ఆ పరిధిలోకి తీసుకురావడం జరిగింది. గిరిజనుల గనులకు సంబంధించి అనుమతులను యిచ్చేటటువంటి హక్కు ఒక్క గ్రామ సభకు మాత్రమే ఉంటుంది. ఆ రకంగా ఈ గ్రామ సభలను బలోపేతం చేస్తూ అక్కడ వారి కిందకు తీసుకువస్తున్నటువంటి ఏవైతే మినరల్స్, మైన్స్ ఉన్నాయో కొన్ని శాఖల ద్వారా జరుగుతున్న కార్యక్రమాలన్నీ కూడా ఈ పీసా చట్టం క్రిందకు వస్తాయి.

రెండవది, కేవలం చట్టం చేయడమే కాకుండా, ఈ చట్టాన్ని అమలు పరిచే విధంగా కూడా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని గౌరవ సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ చెప్పడం జరిగింది. తప్పకుండా ఆ దిశగానే ప్రభుత్వం పనిచేస్తుంది. ఇప్పటికే రెండు జిల్లాల నుంచి దానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించడం జరిగింది. ఆ సమాచారాన్ని సేకరించడంతో పాటు వాటికి సంబంధించిన కార్యక్రమాల వివరాలను త్వరగా పంపించవలసిందిగా మిగతా జిల్లాల అధికార యంత్రాంగాన్ని కూడా కోరడం జరిగింది. సాధ్యమైనంత త్వరగా మిగతా జిల్లాల నుంచి కూడా ఆ సమాచారాన్ని సేకరించి అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

బాక్సైట్‌కు సంబంధించినంత వరకూ పెసా చట్టం పరిధిలోకి రాదనే అంశం చట్టంలో క్లియర్‌గా ఉంది. అది మేజర్ మైన్స్ క్రింద డిక్లేర్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుని, దానికి సంబంధించిన అనుమతులు యివ్వవలసిన అవసరం ఉంది. అందులో కూడా ఏరియా పరంగా తీసుకున్నారా, మైన్స్ పరంగా తీసుకున్నారా, గ్రామాల పరంగా తీసుకున్నారా అనే దానిపై చర్చించి ఆ విషయాలను కూడా పరిశీలించడం జరుగుతుంది. గిరిజనులకు గానీ, గిరిజన ప్రాంతాలకు గానీ నష్టం వాటిల్లే కార్యక్రమాలు ఈ ప్రభుత్వం చేపట్టదనే విషయాన్ని తమ ద్వారా గౌరవ సభ్యులకు గర్వంగా చెప్పగలుగుతున్నాము. అటువంటి సమస్యలు ఏమి వచ్చినా కూడా గిరిజనుల తరపున నిలబడడానికి వారి అభివృద్ధికి కోసం తగిన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఎల్లవేళలా సిద్ధంగా ఉందనే విషయాన్ని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

ప్రభుత్వం నిర్ణయించిన మేరకు గిరిజన కోఆపరేటివ్ కార్పోరేషన్ ఒక ఇండిపెండింట్ కార్పోరేషన్‌గా ఒక ధరను నిర్ణయించడం జరిగింది. బయట ఎవరైనా మనం నిర్ణయించిన ధరకన్నా అధిక ధరకు యిచ్చినట్లయితే వారు కొనుగోలు లావాదేవీలు చేయడానికి ఎటువంటి ఆటంకాలు పెట్టకుండా ఉండడానికి సూత్రప్రాయంగా అంగీకరించడం జరిగింది. అక్కడ ఉన్న డిమండు మేరకు

గతసంవత్సరం కంటే ఈ సంవత్సరం కొంచెం ఉత్పత్తి తక్కువ అవడం వల్ల రేటు పెరిగిన విషయం తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఒక్కొక్కసారి ఒక్కొక్కరకమైన ధరను నిర్ణయించడం జరిగింది. ఆ రకమైన చర్యలపై కూడా జి.సి.సి. ఉన్నతాధికారులు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి దానికి సంబంధించినటువంటి వ్యత్యాసాలు ఏవైతే అయితే ఉన్నాయో వాటిని సరి చేయడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతోంది. స్థానికంగా అప్పుడప్పుడు జరుగుతున్నటువంటి ఈ ధర్నాలు, బంద్‌లు అక్కడున్న స్థానిక పరిస్థితులను బట్టి జరుగుతున్నాయి. ఉన్నటువంటి ఆందోళనలన్నింటినీపై కూడా న్యాయపరంగా ఏ రకంగా చర్యలు తీసుకోవాలో ఆ చర్యలను తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఆ చట్టం ఇందులో వర్తించదని మంత్రిగారు చెబుతున్నారు. గిరిజన శాఖా మంత్రిగారే ఈ చట్టం వర్తించదని అంటే భగవంతుడే గిరిజనులను రక్షించాలి. అది వర్తించదని అనడం కరెక్టు కాదు. భారీ పరిశ్రమలు ఏవైనా స్థాపించినపుడు వాటి ప్రభావం గిరిజనుల ప్రాంతంలో మరియు షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్నట్లయితే తప్పనిసరిగా పెసా చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలి, గ్రామ సభల ఆమోదం పొందాలని చట్టంలో ఉంది.

రెండవది, నేడు పదివేల ఎకరాల భూములలో బాక్సైట్‌కు సంబంధించిన అక్కడ ఉన్న ముడి పదార్థ ప్రాంతమంతా త్రవ్వడానికి కావలసిన అనుమతులు యివ్వడం జరుగుతోంది. అదంతా గిరిజన ప్రాంతాలను ఎఫెక్ట్ చేస్తున్న పరిస్థితి. కాబట్టి దానికి సంబంధించిన పరిశ్రమను ఔట్‌సైడ్ ది షెడ్యూల్డ్ ఏరియాలో స్థాపించారు. కానీ ప్రభావితం చేసేది గిరిజనుల తాలూకా పది వేల ఎకరాల స్థలం మరియు దాని చుట్టుప్రక్కల ప్రాంతాల వ్యవహారం. కాబట్టి పెసా చట్టం ప్రకారం గ్రామ సభల యొక్క అనుమతులను తీసుకోవలసిన అవసరం ఉంది. దానిని మంత్రిగారు పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. ఆ తరువాత సంబంధిత మంత్రులందరితో సమావేశాన్ని ఏర్పాటు చేసి దానిపై చర్చకు తేదీని ప్రకటిస్తారా లేదా ? అనేది మరొకసారి తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, జిల్లాలలో ఐ.టి.డి.ఏ. సమావేశాలు జరగడం లేదు. ఆ సమావేశాలు జరుగుతుంటే, ఐ.టి.డి.ఏ.లు నిర్వహించే ఆ సమావేశాలకు జిల్లాలలో ఉన్నటువంటి శాసనపరిషత్తు సభ్యులను ఎందుకు పిలవడం లేదు. ఒకిరిద్దరిని మాత్రమే పిలుస్తున్నారు. మిగతావారికి సభ్యత్వం లేదని చెబుతున్నారు. ఆ జిల్లాలనుంచి ఎన్నికైనటువంటి శాసన పరిషత్తు సభ్యులను ఆ సమావేశాలకు పిలవడానికి చట్టాలను మారుస్తారా లేక వారిని ప్రత్యేక ఆహ్వానితులుగా పిలుస్తారా? ఆ జిల్లా నుంచి రిప్రజెంటేటివ్‌గా ఎన్నికైన శాసన పరిషత్తు సభ్యుల పరిస్థితి ఏమిటి? శాసన పరిషత్తు

సభ్యులందరినీ ఎందుకని పిలవడంలేదనే నా ప్రశ్నకు సమాధానం చెప్పవలసిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

SRI M.V.S. SARMA: As per the PESA Act, in every Gramsabha scheduled area approve the plan, programmes and the projects for social and economic development, before such plan programmes and projects are taken up for implementation.

అని చాలా క్లియర్‌గా వ్రాసి ఉంది. కానీ మెమెరాండలో సంతకాలు అయిపోతున్నాయి, ఫాక్ట్ ఫైండింగ్ కమిటీలు వస్తున్నాయి. పబ్లిక్ హియరింగ్‌లు కండక్ట్ చేస్తున్నారు. గ్రామ సభలు ఏర్పాటు చేయడంలేదు. మాకు హక్కులేదని గిరిజన శాఖ మంత్రిగారు చెబుతుంటే యిక గిరిజనులను ఎవరు రక్షిస్తారు ? మేము ప్రతిపక్షంలో ఉన్నాము. మేము పాలక పక్షంలో ఉంటే రక్షించి ఉండేవాళ్లము.

Mr. CHAIRMAN : We can have a discussion in the meeting.

శ్రీ కె.ఆర్.ఆమోస్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా, పెసా యాక్ట్ క్రింద బాక్సైట్ త్రవ్వకాలలో గిరిజనులకు సంబంధంలేదని మంత్రిగారు చెబుతున్నారు. అసలు ఈ రాష్ట్ర ప్రభుత్వానికే ఒక పాలసీ లేదు. పరిశ్రమల మంత్రిగారు ఒక విషయం చెబుతారు, గనుల శాఖ మంత్రి ఒక విషయం చెబుతారు, బాక్సైట్ త్రవ్వకాల విషయంలో రాష్ట్ర ప్రభుత్వ పాలసీ ఏమిటి ? కేంద్ర ప్రభుత్వ పాలసీ ఏమిటి ? గిరిజన ప్రాంతాలకు వర్తించే విషయంలో క్లారిటీ రాకపోతే ప్రజలకు ఏమి తెలుస్తుంది?

ఉ.10.40

Sri D. MANIKYA VARAPRASAD: Sir, the Hon'ble Member referred my name. Hence I want to clarify. ఈ బాక్సైట్ మైన్స్ ఈస్టర్న్ ఘాట్స్ మీద ఉన్నాయి. ఈస్టర్న్ ఘాట్స్ అనేది మన రాష్ట్రానికి నేషనల్ రిసోర్సెస్. ఈస్టర్న్ ఘాట్స్ లేకపోతే మన రాష్ట్రానికే కాదు దక్షిణ భారతదేశానికే వర్షాలు రావు. బాక్సైట్ మైనింగ్ చేస్తే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారు, ఆర్థిక వనరులు పెంపొందుతాయి, మన రాష్ట్రానికే మేలు జరుగుతుందనే భావన తప్పు.

(ప్రతిపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

ఈస్టర్న్ ఘాట్స్ వలన భవిష్యత్తులో రాష్ట్రంలో వర్షాలే రావు. రాష్ట్రమే నాశనమైపోతుంది. దేశమే నాశనమైపోతుందనేది నా వ్యక్తిగత అభిప్రాయం అది. బాక్సైట్ అలా చేయడానికి వీలు లేదు. అది నేచరల్‌గా ఉండాలనేది వ్యక్తిగతంగా నేను ఫీల్ అయ్యేది.

(ప్రతిపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

SRI **VITAPU BALASUBRAHMANYAM:** We support and congratulate the Minister.

శ్రీ దాడి వీరభద్రరావు : గిరిజన మంత్రిగారు కూడా ఆ విధమైన సమాధానం చెబితే బాగుంటుంది.

శ్రీ పసుపులేటి బాలరాజు : అధ్యక్షా, పెసా చట్టంలో ఉన్న పరిధిలకు సంబంధించినంతవరకు మాత్రమే నేను చెప్పగలిగాను. ఈ పెసా చట్టం పరిధిలోకి మేజర్ మైన్స్ రావని మాత్రమే చెప్పాను తప్పితే బాక్సైట్‌కు సంబంధంలేదని చెప్పలేదు. ఇదే విషయాన్ని హౌజ్‌లో చెప్పమన్నా, బయట చెప్పమన్నా చెప్తాను. ప్రభుత్వ విధానాలలో ఏమున్నాయనేది తమరికి తెలుసు. గౌరవ సభ్యులకు తెలుసు. బాక్సైట్ తవ్వకం వలన అక్కడ నష్టం జరుగుతుందనే అభిప్రాయం గౌరవ ప్రతిపక్ష సభ్యులకు, గౌరవ స్వపక్ష సభ్యులలో అనేకమందికి ఉంది. ఇటీవల తమరు కూడా అరకు పర్యటన చేశారు. గౌరవ శాసనసభ్యులందరూ కూడా బాక్సైట్ తవ్వకం గురించి అభిప్రాయాన్ని తెలిపారు.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : కేంద్ర గిరిజన మంత్రిగారు కూడా చెప్పారు.

శ్రీ పసుపులేటి బాలరాజు : అక్కడ బాక్సైట్ తవ్వకం చేయవద్దని ప్రజలు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారనే విషయం మీరు కూడా తెలుసుకున్నారు. అక్కడి ప్రజానీకం అభిప్రాయానికి నూటికి నూరు శాతం ఏకీభవిస్తూ, అక్కడ తవ్వకాల వల్ల జరిగే నష్టాలను వ్యక్తిగతంగా మేము ప్రభుత్వ దృష్టికి తీసుకురావడమేగాక, వ్యతిరేకించడానికి సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

MR. CHAIRMAN: We will have a meeting..
శ్రీ దాడి వీరభద్రరావు : చట్టం పరిధిలోకి వచ్చే శాఖలను చెప్పండి.

శ్రీ పసుపులేటి బాలరాజు : అధ్యక్షా, పెసా చట్టం పరిధిలోకి రెవెన్యూ, మైనర్ ఇరిగేషన్, మైన్స్ అండ్ జియాలజీ, ఎక్సైజ్, జిసిసి, మార్కెట్ కమిటీ, ఎడ్యుకేషన్, బిసి వెల్ఫేర్, హెల్త్, విమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీరాజ్, కో-ఆపరేషన్, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్స్ రావడం జరుగుతుంది. వీటికి సంబంధించినంతవరకు ఇప్పటికే రెండు జిల్లాల నుండి మేము సమాచారం తెప్పించుకోవడం జరిగింది. మిగతా జిల్లాల నుండి కూడా రెండు, మూడు నెలలలో తప్పకుండా సమాచారన్నంతా తెప్పించి కేంద్రప్రభుత్వానికి పంపడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

అలాగే 812 గ్రామాలను షెడ్యూల్ ప్రాంతాల కింద పరిగణనలోకి తీసుకోమని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపించడం జరిగింది. కేంద్రప్రభుత్వం నుండి ఆమోదం రావలసి ఉంది. తప్పకుండా మీరు అనుమతి ఇచ్చినా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను.

మేజర్ మినరల్స్‌ను కూడా గ్రామ సభల పరిధిలోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం చట్టం చేయాల్సివున్నా, కేంద్ర ప్రభుత్వం చట్టం చేయాలివున్నా, దీనికి నేను వ్యక్తిగతంగా వ్యతిరేకం కాదు. అన్ని డిపార్టుమెంట్స్‌కు ఈ విషయంలో అభిప్రాయబేధం ఉంది, అవగాహన లేదంటున్నారు కాబట్టి, అన్ని డిపార్టుమెంట్స్‌ను పిలిచి ఒక సమావేశం ఏర్పాటు చేస్తే మేము కూడా తగిన సమాచారంతో మీ ముందుకు రావడానికి తయారుగా ఉంటామని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాము.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః చింతపండు అమ్ముకునే స్వేచ్ఛ ఉందా లేదా తెలియజేయండి.

శ్రీ పసుపులేటి బాలరాజు ః చింతపండు అమ్ముకునే స్వేచ్ఛ ఉంది.

MR. CHAIRMAN: Changal Rayudu garu, Minister said we will have a meeting. I don't know what do you want still.

శ్రీ బి.మోహన్ రెడ్డి ః ఎం.ఎల్.సిలను సమావేశాలకు పిలవడంలేదని అడిగాము. దానికి సమాధానం రాలేదు.

శ్రీ పసుపులేటి బాలరాజు ః ఐ.టి.డి.ఏ పరిధిలోకి వచ్చే ఎం.ఎల్.సిలు ఎవరెవరైతే ఉన్నారో వారందరూ కూడా ఇప్పటికే సమావేశాలకు హాజరవడం జరుగుతోంది. ఆ పరిధిలోకి రానివారు సమావేశాలకు రావడంలేదు.

శ్రీ బి.మోహన్ రెడ్డి ః మేము ఆ పరిధిలోకే వస్తాము.

శ్రీ పసుపులేటి బాలరాజు ః పరిధిలో ఉన్నారా లేదో పరిశీలన చేయడం జరుగుతోంది. పరిధిలోకి వస్తున్నామని చెబుతున్నారు. అయితే మీరు కూడా సమావేశానికి హాజరవుతున్నామని చెబితే సంతోషించేవాళ్ళము.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః మేము హాజరవుతున్నాము. కానీ మోహన్ రెడ్డిగారు ఎందుకు మిస్ అవుతున్నారో తెలియదు.

శ్రీ పసుపులేటి బాలరాజు ః శ్రీశైలంలో బాలసుబ్రహ్మణ్యంగారు, వైజాగ్‌లో శర్మగారు, సూర్యనారాయణరాజుగారు హాజరవుతున్నారు. ఆ పరిధిలో చట్టపరంగా ఎవరెవరినైతే ఆహ్వానించడానికి అవకాశం ఉందో వారందరూ కూడా హాజరవుతున్నారు. ఎవరైనా రావడానికి అవకాశముండి, సమాచారంలేక రాలేకపోతే అటువంటి వారిని ఆహ్వానించడానికి మాకెటువంటి అభ్యంతరం లేదు. తప్పకుండా పరిశీలన చేయడం జరుగుతుంది.

శ్రీ బి.మోహన్ రెడ్డి ః అధ్యక్షా, నేను రెండు సంవత్సరాల క్రితం ఈ సమస్యను ముఖ్యమంత్రిగారు, గిరిజన మంత్రిగారు ఉన్నపుడు మీ దృష్టికి, హౌజ్ దృష్టికి తీసుకువచ్చాను. ఎం.ఎల్.సిలను ఎందుకు పిలవడంలేదు? ఒక్క ఎం.ఎల్.సినే పిలిచారు. వాళ్ళెవరూ పిలవనప్పటికీ నేను సమావేశానికి వెళ్ళాను. ఎందుకు పిలవలేదని అడిగితే ఇందులో కొందరే సభ్యులుంటారనీ, జిల్లాలో ఉన్న ఎం.ఎల్.ఏలు, ఎం.ఎల్.సిలు అందరూ సభ్యులుగా ఉండరని జిల్లా కలెక్టర్‌గారు సమాధానమిస్తే నేను వాకౌట్ చేసి ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి వచ్చాను. ఇప్పటివరకూ ఒక్క సమావేశానికి కూడా నన్ను పిలవలేదు. దీని సంగతి ఏదో చూడండి. మా హక్కులను కాపాడాల్సిన బాధ్యత ఛైర్మన్‌గారి మీద ఉందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. దీనిపై డిమాండ్ ఇప్పించండి.

(అంతరాయం)

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః అధ్యక్షా, మా దగ్గర టీచర్ ఎం.ఎల్.సి శ్రీనివాసులు నాయుడుగారిని, సూర్యనారాయణ రాజుగారిని, ఎల్.ఓ.పి గారిని, నన్ను పిలుస్తున్నారు.

శ్రీ బి.మోహన్ రెడ్డి ః పిలుస్తున్నవాళ్ళ సంగతి కాదు. పిలవని వాళ్ళ సంగతేంటి?

శ్రీ ఎం.వి.ఎస్.శర్మః ఎందుకు మినహాయిస్తున్నారు? ఆ వివక్షత ఏమిటి?

(అంతరాయం)

శ్రీ బి.మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ఎందుకు పిలవడంలేదు? నేను ఆ సమావేశానికి వెళ్తే కొంతమందినే సెలక్టు చేసే చట్టమున్నది, ఇందులో మీరు సభ్యులు కాదన్నారు. ఆ జిల్లాల నుండి ఎన్నికైన

శాసనమండలి సభ్యుడిని సమావేశానికి రానివ్వకపోతే ప్రజాస్వామ్యానికే అవమానం. ఇవాళ మాకు జరగవచ్చు. రేపు మీకు జరగవచ్చు.

శ్రీ వై.శ్రీనివాసులు రెడ్డి : అధ్యక్షా, మోహన్ రెడ్డిగారు చెప్పినదానికి న్యాయం చేయాలి. సమాధానం చెప్పాలి.

(అంతరాయం)

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, వరంగల్ జిల్లా ఏటూరునాగారం ఐ.టి.డి.ఏలో విచిత్రమైన పరిస్థితి. గతంలో మన సమావేశాలు జరిగేటప్పుడే గౌరవ మంత్రివర్యులు శాసనసభ్యులతో ఒకసారి సమావేశం ఏర్పాటుచేశారు. కానీ మళ్ళీ ఇంతవరకు సమావేశాన్ని నిర్వహించిందీ లేదు, ఎం.ఎల్.సిలను పిలిచిందీ లేదు. గౌరవ మంత్రివర్యులకు ఇది వరకు కూడా నేను విన్నవించాను. ఏటూరునాగారం ఐటిడిఏ గవర్నింగ్ బాడీ మీటింగ్‌ను పెట్టాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

MR. CHAIRMAN: Minister garu, we will have a short meeting where we can discuss all these things.

(అంతరాయం)

MOHAN REDDY: Sir, you have taken the issue very easily. నేను శాసనమండలి సభ్యుల హక్కు గురించి మాట్లాడుతున్నాను. నన్ను పిలవకపోతే నేనేమీ బాధపడను. మేము ఉంటాము, లేకపోతే పోతాము. కానీ సభలోని సభ్యుల హక్కులు ముఖ్యం, ప్రజాస్వామ్యం ముఖ్యమని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మీరు చాలా ఈజీగా తీసుకుంటున్నారు. అదే మీకు జరిగితే మేము బాధపడతాము.

MR. CHAIRMAN: Come with a name. ఫలానా ఏరియా నుండి ఫలానా ఏఎం.ఎల్.సిలను పిలవలేదో పేర్లు చెప్పండి. మంత్రిగారు సమాధానం చెప్తారు.

(అంతరాయం)

శ్రీ బి.మోహన్ రెడ్డి : ఆ సభకు వెళ్ళి నేను కలెక్టర్‌ను అడిగాను. తమరి ముందు చెప్పాను. రికార్డు తీయండి.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి : పిలుస్తారు. ఏదైనా ఉంటే కమ్యూనికేషన్ గ్యాప్. మా సభ్యులంతా ఐటిడిఏ, భద్రాచలం సమావేశాలకు వెళ్తున్నాము.

(అంతరాయం)

MR. CHAIRMAN: Mohan Reddy garu, I am demanding you to give the name, I will ask the Minister and take his explanation. Please take your seat, we will have a meeting.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః గవర్నింగ్ బాడీ మీటింగ్ ఈ ఐదు సంవత్సరాలలో ఒకసారి జరిగింది. ఎన్ని సార్లు జరగాలనేది చెప్పండి.

MR. CHAIRMAN: Subramanyamgaru, shortly we will have a threadbare and comprehensive meeting. ఈ పాయింట్స్ అన్నీ రాసుకుని మంత్రిగారికి అందజేసి త్వరలోనే సమావేశం నిర్వహిద్దాము. అన్ని డిపార్టుమెంట్‌లకు ఇందులో సంబంధం ఉంది. ఇవన్నీ కూడా డిస్కస్ చేద్దాము అయిపోతుంది. That is why I gave a direction to come with the record with the concerned officials also. We will frame issues and discuss issue by issue and arrive at the conclusions and decisions.

ఉ. 10.50

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, గతంలో దివంగత నేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారు ఉన్నప్పుడు కూడా ఈ విషయాల మీద రెండు రోజుల పాటు డిస్కషన్ చేశారు. ఎం.ఎల్.సి.ల తాలూకు విధుల మీద వాటి తాలూకు ప్రమేయం పైన, వారికి ఇవ్వవలసిన ఉత్తర్వుల మీద చర్చించారు. ఈ విషయమై మంత్రి శ్రీ డి. శ్రీధరుబాబు గారికి కూడా ఆ విధంగా చేయమని మీరు ఆథరైజ్ చేశారు. ఆ విధంగా గవర్నమెంటు వారు కూడా ఆథరైజ్ చేయడం జరిగింది. అంతేగాకుండా, మీరు పంచాయతీరాజు శాఖతోనూ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషను డిపార్టుమెంటుతోనూ రెండుసార్లు మీటింగులు పెట్టారు. కానీ, ఎటువంటి ఫలితాలు ఉండడం లేదు. సమావేశాలు జరిగే వరకూ, మంత్రులు హామీలు ఇచ్చేవరకూ మాత్రమే జరుగుతోంది. ఎం.ఎల్.సి.ల తాలూకు విధానాలను ఏమి ఇవ్వాలన్న విషయమై ఇప్పటివరకూ ముగ్గురు మంత్రులు హామీలు ఇచ్చారు. కానీ, ఒక్క హామీ కూడా అమలుజరగడం లేదు. మంత్రిగారు సంబంధిత శాఖలతో స్ట్రిక్టుగా మరొకసారి సమావేశాన్ని ఏర్పాటు చేసి ...

మిస్టర్ ఛైర్మన్ ః అందుకనే ఈ ప్రశ్నకు సంబంధించి దాదాపు 45 నిముషాల పాటు సమాయాన్ని కేటాయించాము. అంతకన్నా ప్రశ్నోత్తరాల సమయంలో ఏమీ చేయలేము కదా. We can’t go more than that.

శ్రీ దాడి వీరభద్ర రావు ః మరొక విషయం...

MR. CHAIRMAN: Time limitation is there for me and the entire House. ఇంతవరకూ సాధించాము, ఇప్పటికే సమయం 11.00 గంటలు అవుతోంది...

శ్రీ బి. మోహన్ రెడ్డి ః నిన్న ప్రశ్నోత్తరాల సమయం మధ్యాహ్నం వరకూ జరిగింది. మాకు న్యాయం జరగకపోతే ఎలా ...

మిస్టర్ ఛైర్మన్ ః ఏం మాట్లాడతారో, మాట్లాడండి మధ్యాహ్నం 1.00 వరకూ చేద్దాం.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, గవర్నింగు బాడీ అన్నప్పుడు అది కొంతవరకే పరిమితం అయితే ఎలా? ప్రజాస్వామ్యం కన్నా ఎక్కువా అది...

మిస్టర్ ఛైర్మన్ ః ఇది ప్రజాస్వామ్యమే...

శ్రీ బి. మోహన్ రెడ్డి ః ప్రజాస్వామ్యంలో న్యాయం జరగకపోతే ఏం చేస్తాం, వెళ్ళిపోతాము, లేదంటే వాక్ అవుట్ చేస్తాము... ఈ విషయమై ఎన్ని సార్లు, మమ్మల్ని పిలవడం లేదంటే కూడా పట్టించుకోరు...

MR. CHAIRMAN : I am demanding you to give the names, so that..

శ్రీ బి. మోహన్ రెడ్డి ః రెండు సంవత్సరాల నుండి ఇప్పటివరకూ ఏమయింది?

MR. CHAIRMAN : You give the names, right now I will ask for explanation.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః ఎన్ని సార్లు ఇస్తారు, ఎప్పుడు ఇస్తారు, ఒక ప్రొఫార్మా వ్రాసి చూపెట్టండి... నేను గత రెండు సంవత్సరాల నుండీ ట్రై చేస్తున్నాను...

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, పాపం మోహన్ రెడ్డి గారి పేరు అందులో పెట్టించండి...

మిస్టర్ ఛైర్మన్ ః నేను అదే అడుగుతున్నాను. ఫలానా మినిస్టరుకు, ఫలానా మెంబరుకు రాలేదని ...

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ఇది నా ఒక్కడి సమస్య కాదు, శాసన మండలి సభ్యులందరికీ సంబంధించింది...

మిస్టర్ ఛైర్మన్ ః వారు పిలుస్తున్నామంటున్నారు, మీరు లేదంటున్నారు. Then I told you to give the specific names, so that I would take explanations from all the Ministers.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, నన్ను పిలవలేదని స్పష్టంగా చెబుతున్నాను, ఇంకా స్పెసిఫిక్ నేమ్ ఎలా చెబుతారు? స్పష్టమైన హామీలే ఇవ్వరు. ఇచ్చిన హామీలే నిలబడవు.

శ్రీ పసుపులేటి బాలరాజు ః అధ్యక్షా, వారు మూడు జిల్లాలకు రిప్రజెంటు చేస్తున్నారు...

శ్రీ బి. మోహన్ రెడ్డి ః నాలుగు జిల్లాలకు...

శ్రీ పసుపులేటి బాలరాజు ః నాలుగు జిల్లాలకు వారు రిప్రజెంటు చేస్తున్నారు. అంటే, ఓటర్లకు సంబంధించి నాలుగు జిల్లాలు. స్టేటుకు రిప్రజెంటు చేస్తున్నారు. వారు ఆప్షన్ ఎక్కడ ఇచ్చారు అనేది పరిశీలిస్తాము. అంతేగాకుండా, ఐటిడిఏలో గానీ, టి.ఎ.సి.కి సంబంధించి గానీ కొన్ని ప్రత్యేకమైన ప్రాతిపదికలు ఉంటాయి. తప్పకుండా, గౌరవ సభ్యుల ఆవేదనను పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. తప్పకుండా ఈ అంశానికి సంబంధించి పరిశీలన చేసి, పిలవడానికి అవకాశం ఉండి, ఎక్కడైనా జాప్యం జరిగినట్లయితే తప్పకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః కనీసం స్పెషల్ ఇన్వైటీగా అయినా పిలవవచ్చు కదా...

శ్రీ పసుపులేటి బాలరాజు ః తప్పకుండా, ఆ విధంగా కూడా పరిశీలన చేసి, వారికి సమాచారం పంపించడం జరుగుతుంది.

మిస్టర్ ఛైర్మన్ ః వీరభద్ర రావు గారు ప్రశ్నలు చాలా ఉన్నాయి, తరువాత బిల్సు కూడా 6 ఉన్నాయి. ఎస్.సి., ఎస్.టి. సబ్-ప్లాన్‌కు సంబంధించి షార్టు డిస్కషన్ కూడా ఉంది. దీనిని 11.00 గంటలకల్లా పూర్తి చేద్దాము, తరువాత బిల్సు తీసుకుందాము.

శ్రీ దాడి వీరభద్ర రావు ః సార్, ముందు బిల్సు పూర్తి చేద్దాము.

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా, ప్రశ్నలు చాలా ఉన్నాయి, వాటిని పూర్తి చేద్దాము...

MR. CHAIRMAN: If you all agree, with the consent of the House, we will have a working Lunch without adjourning the House and we will continue the discussion and complete the Bills and also short discussion on SC, ST Welfare and Sub-Plan.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, ఈ రోజు బిల్సు వరకూ పూర్తి చేద్దాము... సబ్-ప్లానును తరువాత చేద్దాము...

శ్రీ జల్లి విల్సన్ ః 26వ తారీఖున పెట్టుకుందాము...

MR. CHAIRMAN: Yesterday, somebody told me that the names of Joint Committee Members were announced. I met the Speaker yesterday in connection with a small function in the premises of the old Assembly Hall and talked to him. స్పీకర్‌గారు జాయింట్ కమిటీకి సంబంధించి ఎటువంటి పేర్లను అనౌన్స్ చేయలేదు. కౌన్సిలు దగ్గర నుండి పేర్లు వచ్చిన తరువాతనే, మీ దగ్గర నుండి కూడా పేర్లు వచ్చిన తరువాతనే I will announce the Joint Committee on Land Allotment to SEZs అని చెప్పారు. ఇంతవరకూ వేయలేదు. నేను నిన్న కూడా స్పీకరుగారితో చెప్పాను. ఇప్పటివరకూ వేయలేదని ఆయన నాతో స్పష్టంగా చెప్పారు.

శ్రీ దాడి వీరభద్ర రావు ః అధ్యక్షా, గతంలో అసెంబ్లీలో ఒక కమిటీని అనౌన్సు చేయడం కరక్టే. రెండు నెలల క్రితం ఒక హౌజ్ కమిటీని అనౌన్స్ చేయడం జరిగింది. దానిమీద మనం కూడా కౌన్సిల్‌లో స్పందించాము. తమరు కూడా The Joint House Committee అన్నప్పుడు అసెంబ్లీ వారు దీనిని అడాప్ట్ చేశారు. మనం కూడా దానిని తిరిగి అడాప్ట్ చేయడం అనేది జరిగింది. దాంతో పాత కమిటీ రద్దు అయింది.

MR. CHAIRMAN : One thing, I am sending this letter today to the Hon'ble Speaker, A.P. Assembly, which is to the following effect:

"I transmit a copy of the Motion adopted on 21st February, 2012 by the Andhra Pradesh Legislative Council to constitute up a Joint Committee to enquire into the allotment of land to SEZs."

The resolution was adopted by this House on 21st February. The Motion adopted by this House was to the following effect:

"That this House concurs with the A.P. Legislative Assembly to constitute a Joint Committee consisting of the Members of this House and the Members of the A.P. Legislative Assembly to inquire into the alleged irregularities in the allotment of land to SEZs".

ఇదంతా వచ్చింది కాబట్టి, I want to correct the record. మూడు రోజుల క్రింద కమిటీని వేశారని ఎవరో అన్నారు. కానీ, ఇంకా ఈ కమిటీని వేయలేదు. I enquired and placing the matter before the House.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మొత్తం కమిటీలో ఎంత మంది సభ్యులు అన్న సంఖ్యను నిర్ణయించిన తరువాత అందులో నుంచి వన్‌థర్డ్ షేరును మనకు వచ్చేలాగా చర్యలు తీసుకోండి.

MR. CHAIRMAN: Yes. Now, 2nd question (Question No.132). Thippeswamygaru, please put your question.

**మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమం**

ప్రశ్న నెం.6285 (132)

శ్రీ గుండుమల తిప్పేస్వామి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఎంజిఎన్ఆర్ఇజిపి క్రింద చేపట్టబడిన పనులతోపాటు నమోదు చేసిన కార్మికుల జిల్లా వారీ వివరాలు, గత 3 సంవత్సరాలలో ఖర్చు చేసిన నిధుల వివరాలు ఏమిటి ;

ఆ) వారి ద్వారా వ్యవసాయానికి సంబంధించిన పనులను చేపట్టే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా ;

ఇ) అయితే, అనంతపురం జిల్లాలోని వ్యవసాయ క్షేత్రాలలో వారి సేవలు ఉపయోగించుకునేందుకు చేపట్టిన చర్యలు ఏమిటి ;

ఈ) పై పథకం క్రింద నీటివనరుల పరిరక్షణకు సంబంధించిన పనులను చేపట్టడమవుతున్నదా ;

ఉ) అయితే, అనంతపురం జిల్లాలో చేపట్టిన అట్టి పనుల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన ఎంజిఎన్ఆర్ఇజిఎస్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి **(శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్)**

అ) ఎంజిఎన్ఆర్ఇజిఎస్ క్రింద కార్మికుల, చేపట్టిన పనులు, చేసిన వ్యయానికి సంబంధించిన జిల్లా వారీ వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఆ) చట్టం 1వ అనుసూచిలోని 9 కేటగిరీలలో పేర్కొన్న పనులను మాత్రమే చేపట్టేందుకు చట్టం అనుమతిస్తుంది. ఈ పథకం క్రింద, అన్ని జిల్లాలలోనూ భూములను అభివృద్ధి చేయడం, పూడిక తీయడం ద్వారా నేలలను సారవంతం చేయడం, భూమిని చదునుచేయడం, నీటి పరిరక్షణ కాలువలు, క్షేత్ర చెరువులు మొదలైనటువంటి పనులను చేపట్టడమవుతున్నది.

ఇ) అనంతపురం జిల్లాలో 3.00 లక్షల ఎకరాలకు మట్టి గట్టున పనులు, 40429 క్షేత్ర చెరువులను త్రవ్వడం, 0.16 లక్షల ఎకరాల భూమిని చదును చేయడం, 1.09 ఎకరాలలో పూడిక తీయడం వంటి పనులను చేపట్టడమయింది.

ఈ) అవునండీ.

ఉ) అనంతపురం జిల్లాలో చేపట్టిన అట్టి పనుల వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

1

గత ఐదు సంవత్సరాలలో నివేదించిన కార్మికులు , ఖర్చు అయిన వ్యయానికి సంబంధించిన జిల్లావారీ వివరాలను చూపుతున్న శాసనపరిషత్తు ప్రశ్న నెం.6285 (ఎ) ఖండానికి సమాధానం.

| వరుస సంఖ్య | జిల్లా పేరు | జారీ చేసిన జాబ్ కార్డుల సంఖ్య (లక్షలలో) | నివేదించిన కార్మికుల సంఖ్య (సంచిత) లక్షలలో | చేపట్టిన పనుల సంఖ్య (లక్షలలో) | వ్యయం (రూ. కోట్లలో) | | | | | | మొత్తం వ్యయం (రూ.కోట్లలో) |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | 2006-07 | 2007-08 | 2008-09 | 2009-10 | 2010-11 | 2011-12 | |
| 1 | అదిలాబాద్ | 4.72 | 8.4 | 1.9 | 37.4 | 134.3 | 121.9 | 213.3 | 278.6 | 181.4 | 966.9 |
| 2 | అనంతపూర్ | 7.20 | 10.8 | 2.1 | 87.9 | 169.6 | 164.3 | 270.2 | 335.9 | 270.5 | 1298.5 |
| 3 | చిత్తూరు | 6.09 | 7.8 | 2.9 | 81.3 | 141.3 | 152.6 | 217.7 | 249.9 | 212.7 | 1055.5 |
| 4 | తూర్పు గోదావరి | 5.90 | 9.5 | 1.6 | 0.0 | 125.1 | 163.8 | 174.3 | 212.2 | 224.8 | 900.2 |
| 5 | గుంటూరు | 6.10 | 5.9 | 1.0 | 0.0 | 32.9 | 73.2 | 32.5 | 116.9 | 118.7 | 374.1 |
| 6 | కడప | 5.23 | 7.1 | 1.6 | 59.6 | 132.2 | 140.4 | 199.8 | 229.8 | 155.1 | 916.9 |
| 7 | కరీంనగర్ | 6.06 | 10.3 | 1.6 | 33.0 | 126.1 | 142.2 | 259.2 | 255.8 | 141.8 | 958.2 |
| 8 | ఖమ్మం | 5.44 | 9.9 | 1.7 | 38.7 | 122.9 | 161.6 | 201.8 | 205.6 | 170.9 | 901.4 |
| 9 | కృష్ణా | 5.01 | 5.5 | 0.9 | 0.0 | 0.0 | 18.9 | 39.5 | 119.8 | 95.6 | 273.7 |
| 10 | కర్నూల్ | 7.30 | 11.3 | 1.8 | 0.0 | 139.1 | 182.3 | 236.0 | 266.2 | 246.9 | 1070.5 |
| 11 | మహబూబ్ నగర్ | 7.95 | 11.9 | 1.9 | 48.2 | 150.7 | 161.0 | 256.4 | 321.1 | 212.6 | 1149.9 |
| 12 | మెదక్ | 4.82 | 8.4 | 1.3 | 29.6 | 116.1 | 102.6 | 193.1 | 262.7 | 151.9 | 856.2 |
| 13 | నల్గొండ | 8.03 | 11.7 | 1.8 | 52.1 | 131.9 | 140.7 | 228.8 | 303.2 | 194.5 | 1051.3 |
| 14 | నిజామాబాద్ | 4.10 | 7.3 | 1.0 | 33.3 | 101.0 | 114.0 | 175.6 | 295.6 | 107.2 | 826.7 |

2

| | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 15 | ప్రకాశం | 5.82 | 8.6 | 1.1 | 0.0 | 29.1 | 90.3 | 169.8 | 255.4 | 173.9 | 718.5 |
| 16 | రంగారెడ్డి | 2.89 | 4.4 | 0.8 | 26.1 | 49.7 | 61.7 | 116.5 | 138.2 | 119.4 | 511.8 |
| 17 | ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు | 4.92 | 7.2 | 1.0 | 0.0 | 56.4 | 90.8 | 112.7 | 147.9 | 122.6 | 530.4 |
| 18 | శ్రీకాకుళం | 4.66 | 8.1 | 1.3 | 0.0 | 50.2 | 91.7 | 226.8 | 305.6 | 265.0 | 939.4 |
| 19 | విశాఖపట్టణం | 4.82 | 7.9 | 1.3 | 0.0 | 0.0 | 41.4 | 201.0 | 262.7 | 278.7 | 783.8 |
| 20 | విజయనగరం | 4.80 | 8.0 | 1.8 | 28.3 | 88.3 | 129.5 | 252.9 | 307.3 | 297.6 | 1103.8 |
| 21 | వరంగల్ | 6.46 | 13.1 | 1.4 | 31.6 | 110.7 | 131.1 | 247.2 | 340.0 | 190.9 | 1051.6 |
| 22 | పశ్చిమ గోదావరి | 5.41 | 6.2 | 0.9 | 0.0 | 0.0 | 25.4 | 77.6 | 198.8 | 109.2 | 411.1 |
| **మొత్తం** | | **123.73** | **189.1** | **32.7** | **587.3** | **2008.0** | **2501.5** | **4103.0** | **5409.3** | **4041.7** | **18650.9** |

శాసనపరిషత్తు ప్రశ్న నెం.6285 (ఇ) ఖండానికి వివరణ, అనంతపురం జిల్లాలో నీటి వనరుల పరిరక్షణకు సంబంధించిన పనుల వివరాలను చూపుతున్న వివరణ.

| వరుస సంఖ్య | పని పేరు | మంజూరైన పనుల సంఖ్య | మంజూరైన మొత్తం (లక్షల్లో) | పూరోగతి లేని పనుల సంఖ్య | పూర్తి అయిన పనుల సంఖ్య | మొత్తం వ్యయం (రూ.లక్షల్లో) |
|---|---|---|---|---|---|---|
| 1 | చెక్ డ్యాం | 2383 | 4528.09 | 1439 | 140 | 223.6 |
| 2 | చెక్ వాల్ | 758 | 1093.82 | 47 | 525 | 588.06 |
| 3 | ఊట చెరువులో పూడిక తియ్యడం, లోతు చేయటం | 59 | 30.21 | 5 | 0 | 1.41 |
| 4 | ప్రస్తుత చెక్ డ్యామ్ లో పూడిక తీయడం, లోతు చేయడం | 172 | 147.48 | 45 | 0 | 18.63 |
| 5 | చెరువులు త్రవ్వడం | 10749 | 4875.89 | 3229 | 123 | 841.17 |
| 6 | వ్యవసాయ చెరువులు | 477 | 164.76 | 89 | 3 | 17.5 |
| 7 | 11 x 9 మీటర్ల పరిమాణంగల వ్యవసాయ కుంటలు | 284 | 170.78 | 8 | 0 | 1.14 |
| 8 | గాబియన్ | 11 | 4.03 | 0 | 0 | 0 |
| 9 | చిన్న తరహా ఊట చెరువులు | 7440 | 5150.44 | 1904 | 81 | 649.28 |
| 10 | ఊట చెరువు | 5234 | 20255.26 | 1124 | 605 | 2287.83 |
| 11 | ఎండిపోయిన దిగుడు బావులను మెరుగుపరచడం | 51 | 2.6 | 0 | 0 | 0 |
| 12 | ప్రస్తుతం ఉన్న చెక్ డ్యామ్ లకు మరమ్మతులు | 51 | 33.55 | 1 | 1 | 0.28 |
| 13 | ప్రస్తుతం ఉన్న ఊట చెరువులకు మరమ్మతులు | 33 | 17.3 | 2 | 0 | 0.29 |
| 14 | రాతితో కట్టే డ్యామ్ | 11505 | 1765.69 | 4128 | 3611 | 386.82 |
| 15 | అస్థిర ట్రెంచ్ లు | 5257 | 22445.72 | 1629 | 67 | 3814.61 |

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| 16 | సబ్ సర్ఫేస్ డైక్ లు | 4 | 77.66 | 0 | 0 | 0 |
| 17 | ఇంకుడు గుంటలు | 3745 | 123.49 | 165 | 330 | 6.44 |
| 18 | కొండల దిగువన నీటి శోషణ కాలువలు | 762 | 1867.42 | 308 | 6 | 542.68 |
| | మొత్తం | 48975 | 62754.19 | 14123 | 5492 | 9379.74 |

శ్రీ జి. తిప్పేస్వామి ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, అనంతపురం జిల్లాలో దాదాపు 20 లక్షల ఎకరాలలో వేరుశనగ పంట వేస్తున్నారు. గణాంకాల ప్రకారం తీసుకుంటే, గత 16 సంవత్సరాలలో కేవలం 2, 3 సంవత్సరాలు మాత్రమే వేరుశనగ పంట వేయని దాఖలాలు ఉన్నాయి. వేరు శనగ పంటకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఖర్చులు ఇచ్చే అవకాశం ఏమైనా ఉందా అని మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. దయచేసి దీనికి సంబంధించి ప్రభుత్వం ద్వారా కృ

షి చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, రైతులకు ఒక ఎకరాకు రూ.10,000లు ఖర్చు వస్తుంది. దానిలో కేవలం అరూ.5,000లు వేరుశనగ పంట పెట్టడానికి, పంట కోయడానికి, కలుపు తీయడానికి దాదాపు 40, 50 మంది కూలీల అవసరం ఉంటుంది. ఆ 50 మంది కూలీలకు అయ్యే ఖర్చు సుమారు రూ.5,000లను ప్రభుత్వ ఉపాధి హామీ పథకం ద్వారా ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అదేవిధంగా...

మిస్టర్ ఛైర్మన్ ః సింగిల్ సప్లిమెంటరీ... 11.00 గంటలు అవుతోంది...

శ్రీ జి. తిప్పేస్వామి ః ఆ విషయమే చెబుతున్నాను. మొదటి ప్రశ్నకు సంబంధించి సుమారు ఒక గంట సమయం ఇచ్చారు. నేను అడగబోయేది రైతాంగానికి సంబంధించినది. త్రాగడానికి నీరు లేక, తినడానికి తిండి లేక అనంతపురం జిల్లా వాసులు అల్లాడుతున్నారు. మా పైన కొంచెం కరుణించాలి.

అధ్యక్షా, రెండవ విషయం ఏమిటంటే, చెరువుల పూడిక తీయడానికి సంబంధించింది. ఈ సమస్యకు సంబంధించి నిబంధన ఏమిటంటే, అనంతపురం జిల్లాలో కేవలం నూరు ట్రాక్టర్లు కూడా కూడా పనిచేయడం లేదు. కేవలం ఆంధ్రప్రదేశ్ జిల్లాలో రిజిస్టర్ చేసుకున్న ట్రాక్టర్లు మాత్రమే పనిచేయాలనే నిబంధన పెడితే, వీరు ఈ రోజున చేసినటువంటి పనులకు ...

మిస్టర్ ఛైర్మన్ ః సప్లిమెంటరీ వెయ్యండి, ఇప్పటికే ...

శ్రీ జి. తిప్పేస్వామి ః మీరు కూర్చోమంటే, కూర్చుంటాను. కానీ, ఇది చాలా ముఖ్యమైన అంశం. ఇందులో ఉండేవారు అందరూ కూడా రైతులే అధ్యక్షా. రైతులపైన ఇంత అన్యాయం ఉంటే, ఎలా అధ్యక్షా. ఆ విధంగా ట్రాక్టర్లకు సంబంధించిన రూల్స్‌ను కూడా సడలింప చేసి, మన ఆంధ్రప్రదేశ్‌లోనూ, కర్ణాటకలోనూ రిజిస్టర్ అయిన ట్రాక్టర్లను కూడా అనుమతించాలి.

ఆ తరువాత చెక్ డ్యాములకు సంబంధించి కృష్ణా జిల్లాకు ఒకే రూలు, అనంతపురం జిల్లాకు ఒకే రూలు పెడితే ఎలా? అనంతపురం జిల్లాలోనూ, మహబూబ్ నగర్ జిల్లాలోనూ ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయి. అనంతపురం జిల్లాలో చెక్ డ్యాములు కట్టడానికి సాఫ్ట్ వేర్ లేదంటున్నారు. ఆ సాఫ్ట్‌వేరును కూడా జిల్లా పరిస్థితులకు మరియు భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా నిర్మించాలని కోరుతున్నాను.

అదేవిధంగా, బావుల పూడికకు సంబంధించి పూడిక తీయడానికి కూడా సాఫ్ట్ వేరు లేదంటున్నారు. కాబట్టి, దానికి సంబంధించిన సాఫ్ట్‌వేర్ లేకపోతే, అవి పెట్టి ప్రయోజనం ఏమి ఉంటుంది? అలాగే, ఫ్లడ్ బ్యాంక్స్ కూడా కడుతున్నారు. వాటిని కట్టడానికి రాళ్ళను తీసుకురావడంలో

ట్రాన్స్‌పోర్టేషనును ఇవ్వమనీ అంటున్నారు. రాళ్ళు తీసుకురాకపోతే, ఫ్లడ్ బ్యాంకులను ఎలా కడతారు? కాబట్టి, ఈ కార్యక్రమాలన్నింటికీ ఉపాధి హామీ పథకం ద్వారా సౌకర్యాలన్నీ సమకూర్చాలనీ, వాటికి సంబంధించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాము.

***ఉ.11.00***

శ్రీ డి. మాణిక్యవరప్రసాద రావు ( తాడికొండ ): అధ్యక్షా! వేరుశనగ పంటకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము (ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) ద్వారా కూలీ ఇవ్వాలని సభ్యులు అడుగుతున్నారు. ఈ సమస్య మీద గౌరవ ముఖ్యమంత్రిగారు, వ్యవసాయ రంగాన్ని, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకానికి అనుసంధానం చేయాలనే ఉద్దేశ్యాన్ని తెలియచేస్తూ కేంద్ర ప్రభుత్వానికి లెటరు రాయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం నుంచి దీనికి అనుమతి రావలసి ఉంది. అయితే కొన్ని వ్యవసాయ పనులను, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకానికి అనుసంధానం చేస్తూ, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ప్లానింగ్ కమీషన్ మెంబరు, కొన్ని పర్మిషన్లు ఇచ్చారు. ఆ యొక్క వ్యవసాయ పనులకు మాత్రం ఈ సంవత్సరం నుంచి కూలీ ఇవ్వడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దానిని ఇప్పుడు అమలు చేస్తున్నాము. వేరు శనగకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావలసి ఉంది. తరువాత చెరువుల పూడికలు, ట్రాక్టర్ల గురించి సభ్యులు అడిగారు. ట్రాక్టర్ల విషయమై, గతంలో కొంత బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్‌లు ఉండటం వల్ల కొన్ని రెస్ట్రిక్షన్లను ఇంపోజ్ చేశాము. అనంతపురం జిల్లాలో ఉన్న ప్రత్యేక పరిస్థితులను కూడా దృష్టిలో పెట్టుకొని, ఆలోచించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది. అదే విధంగా చెక్ డ్యాంల over exploited mandals లో పర్మిట్ చేశాము. మిగతా మండలాలలో చెక్ డ్యాంలకు బదులు మిని సర్క్యులేషన్ ట్యాంకులు తీసుకున్నామని చెప్పడం జరిగింది. నిర్మాణపనులకు సంబంధించి మిగతా విషయాలు ఏమైనా ఉంటే మేము ఫ్లెక్సిబుల్‌గా ఆలోచిస్తామని తెలియచేస్తున్నాను. అదేవిధంగా Open Wells కు చాలా వరకు పర్మిషన్లు ఇచ్చాము. అయితే వీటిలో కూడా కొన్ని బ్యాడ్ ఎక్స్‌పీరియన్స్ ఉండటం వలన కొన్ని రెస్ట్రిక్షన్లను ఇంపోజ్ చేశాము. ఈ విషయాన్ని కూడా రెవ్యూ చేయడం జరుగుతుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను.

MR. CHAIRMAN: **LCQ No. 6052 (133) -** 'Welfare fund for construction workers' is postponed at the request of the Member.

## ఐ.సి.డి.యస్. కేంద్రాలు

ప్రశ్న నెం.5957 (134)

శ్రీ కె.ఆర్. అమోస్, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ఇందిరా క్రాంతి పథం, మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న ఐసిడిఎస్ కేంద్రాలు, ఆయాలతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తల సంఖ్య ఎంత ;

ఆ) ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి నుండి 5 సంవత్సరాల వయోవర్గంలోని పిల్లలలో 38.8 శాతం మంది పిల్లలు పౌష్టికాహారం లోపంతో ఉన్నారనీ, లోపభూయిష్టమైన పిల్లల ఆహార అలవాట్లు, పేదరికం, అజ్ఞానం కారణంగా 48.1 శాతం పిల్లలలో ఎదుగుదల లేదని జాతీయ పౌష్టికాహారం సంస్థ (ఎన్ఐఎస్) సర్వే తెలియజేసిన విషయం వాస్తవమేనా ;

ఇ) అయితే, ఆహారం తీసుకోవడంలో మెరుగుదలకు పిల్లలకు ప్రత్యేక అనుబంధ ఆహారాన్ని సమకూర్చడంలో తీసుకున్న చర్యలు ఏమిటి?

సమాధానం

గౌరవనీయులైన ఇందిరా క్రాంతి పథం, ఫించన్లు, స్వయం సహాయక బృందాలు, మహిళల, శిశువుల, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ మంత్రి

**(శ్రీమతి వి. సునీతాలక్ష్మారెడ్డి)**

అ) రాష్ట్రంలో 78,313 ప్రధాన అంగన్‌వాడి కేంద్రాలు, 7,633 మిని అంగన్‌వాడి కేంద్రాల (మొత్తం 85,946అంగన్‌వాడి కేంద్రాలు) తో 387 సమగ్ర శిశు అబివృద్ధి పథకం ప్రాజెక్టులు పనిచేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 75,866 మంది అంగన్‌వాడి కార్యకర్తలు, 79,729 మంది అంగన్‌వాడి హెల్పర్లు పనిచేస్తున్నారు.

ఆ) అవునండీ. ఆంధ్రప్రదేశ్‌లో 2010-11లో జాతీయ పౌష్టికాహార పర్యవేక్షణ బ్యూరో (ఎన్ఎన్ఎంబి) జరిపిన సర్వే తాత్కాలిక ఫలితాల ప్రకారంగా, ప్రస్తుతం బరువు తక్కువగా ఉన్న, బలహీన పడుతున్న, ఎదుగుదల లేని పిల్లల శాతం వరుసగా 48.1 శాతం, 38.8 శాతం, 12.8 శాతం ఉంది.

ఇ) పరిస్థితిని మెరుగు పరచడానికి, అనేక చర్యలు, తీసుకోవడం జరుగుతున్నది. అందులో కొన్ని ఈ క్రింది విధంగా ఉన్నాయి.

- అంగన్ వాడి కేంద్రాల వద్ద ప్రత్యేకించి గ్రామ ఆరోగ్య, పౌష్టికాహార దినోత్సవం (వి.హెచ్.ఎన్.డి) రోజున, ఆరోగ్య, ఐ.సి.డి.ఎస్. కార్య నిర్వాహకులు ముందస్తు ప్రోత్సాహక పౌష్టికాహార & ఆరోగ్య సేవలను కల్పించడం జరుగుతున్నది.

- గర్భిణీ, పాలిచ్చే తల్లులకు 5 సంవత్సరాలలోపు పిల్లలకు అదనపు పౌష్టిక ఆహారాన్ని సమకూర్చడం జరుగుతుంది.
- సూక్ష్మ-పోషకాలతో కూడిన బలవర్ధకమయిన అనుభంధ ఆహారాన్ని ఇవ్వడం జరుగుతున్నది.
- శిశువు జన్మించిన ఒక గంట లోపు ఆహారంగా ముర్రుపాలను అందించేలా చూడటమవుతున్నది.
- అప్పుడే జన్మించిన వారికి 6 నెలల వరకు తల్లిపాలను మాత్రమే అందించేలా చూడటం.
- ఆరునెలల తరువాత, బలవర్ధకమయిన ఆహారాన్ని ఇవ్వడాన్ని ప్రారంభించాలి.
- మంచి ఆహార అలవాట్లు, పరిశుభ్రత పై అవగాహన కల్పించడమవుతున్నది.
- ఎదుగుదల పర్యవేక్షణను చేపట్టడమవుతున్నది.
- డయోరియా, ఎ.ఆర్.ఐ పై అవగాహనను కల్పించడమవుతున్నది.
- ప్రతి సంవత్సరం పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించడం జరుగుతున్నది.
- ప్రతి జిల్లాలో పౌష్టికాహార పునరావాస కేంద్రాలు (ఎన్.ఆర్.సి)లను ఏర్పాటు చేయడం జరుగుతున్నది.

శ్రీ కె.ఆర్.ఆమోస్ ( అసెంబ్లీ ) : అధ్యక్షా! మంత్రిగారు వివరంగా సమాధానం ఇచ్చారు కాబట్టి, దీనిలో ఎక్కువగా సప్లిమెంటరీకి అవకాశం లేదు. ఈ సబ్జెక్టులో ఒకే ఒక పాయింట్ సార్. అంగన్‌వాడీ కేంద్రాలలో అన్నం వండటానికి, గ్యాస్‌ని, ఇతర వంట సామాగ్రిని సప్లై చేసే బాధ్యత గవర్నమెంటుకు ఉంది, ఆ విధంగా సప్లై చేయాలని కోరుతున్నాను. రెండవది, అంగన్ వాడీ కేంద్రాలను, ఐకెపి గ్రూపులతో అనుసంధానం చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయని నా ఉద్దేశ్యం.

శ్రీమతి వి.సునీతాలక్ష్మారెడ్డి ( నర్సాపూర్): అధ్యక్షా, ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి కూడా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరుగుతుంది. వీటి కోసం ప్రతి జిల్లాలో ప్రాజెక్టు డైరెక్టర్లకు కొంత అమౌంటును కేటాయించడం జరిగింది. గ్యాస్ కనెక్షన్లను సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు నుంచి ఇవ్వవలసి ఉంది. చాలా సెంటర్లకు గ్యాస్ కనెక్షన్లను ఇవ్వడం జరిగింది. సివిల్ సప్లైస్ డిపార్టుమెంటు వారితో మాట్లాడి, కనెక్షన్లు లేని సెంటర్లకు తొందరగా కనెక్షన్లు ఇప్పించే ప్రయత్నం చేయడం జరుగుతుంది. ఐకెపి గ్రూపులకు సంబంధించి అంగన్‌వాడీ సెంటర్లను అనుసంధానం చేసే విషయమై గౌరవ ముఖ్యమంత్రిగారు ఒక మంచి నిర్ణయం తీసుకోవడం జరిగింది. డ్వాక్రా గ్రూపు మహిళలకు సంబంధించి, గ్రామ సమాఖ్యల ఆధ్వర్యంలో ఎన్.డి.సి.సి సెంటర్లను నిర్వహించే విధంగా ప్రయత్నం చేయడం జరుగుతుంది. దాదాపు రాష్ట్రంలో సుమారు 4000 ఎన్.డి.సి.సి సెంటర్లు ఉన్నాయి. ఈ సెంటర్లలో గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు హాట్ కుక్ ఫుడ్‌ని ఇవ్వడం జరుగుతుంది. అంటే ఉదయం అల్పాహారంగా బెల్లం, గుడ్డు, గ్లాసు పాలు. అలాగే మధ్యాహ్నం, రాత్రి భోజనంలో ఆకుకూర, గడ్డకూర, పప్పుతో అన్నం వండి పెట్టడం జరుగుతుంది. ఈ రకమైన పౌష్టికాహారాన్ని అందించడం వలన వారికి నేషనల్ హెల్త్ ఎడ్యుకేషన్ పై అవ గాహన కల్పించడం వల్ల, ఏవిధంగా పిల్లలకు పెంచాలి, తల్లి పాలు ఏ విధంగా ఇవ్వాలి, పిల్లలను ఏ విధంగా సంరక్షణ ఇవ్వాలి అనే విషయాలపై వారికి అవగాహనను కల్పించడంతోపాటు, అనుభంద పౌష్టిక ఆహారాన్ని అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా వారికి సరఫరా చేయడం వలన మన రాష్ట్రంలో ఐ.ఎం.ఆర్, ఎం.ఎం.ఆర్ రేట్లు చాలా వరకు తగ్గాయని తెలియ చేయడం జరుగుతుంది.

## క్రిమినల్ కేసులు

ప్రశ్న నెం.6007 (135)

శ్రీ జల్లి విల్సన్, పి.జె.చంద్రశేఖర రావు, నారదాసు లక్ష్మణ రావు, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. ప్రత్యేక తెలంగాణ, సమైక్యాంధ్ర ప్రదేశ్ ఉద్యమాల సందర్భంగా విద్యార్థులపై పెట్టిన కేసులు ఎన్ని; వాటిలో ఉపసంహరించుకున్న కేసులు ఎన్ని ;

ఆ. మిగిలిన కేసులను ఎప్పటిలోగా ఉపసంహరిస్తారు;

ఇ. ప్రాణాలు పోగొట్టుకున్న ఉద్యమకారులు ఎందరు; ఆత్మహత్య చేసుకొన్న వారు ఎందరు;

ఈ. ఉద్యమాలలో మరణించిన వారి కుటుంబాలకు అందిన సహాయం వివరాలు ఏమిటి?

సమాధానం

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి

**(శ్రీమతి బి.సబిత )**

అ. ప్రత్యేక తెలంగాణ, సమైక్యాంధ్ర ప్రదేశ్ ఉద్యమాల సందర్భంగా విద్యార్థులపై 847 కేసులను నమోదు చేయడమయింది. 136 కేసులను ఉపసంహరించుకోవడం జరిగింది.

ఆ. మిగిలిన కేసుల ఉపసంహరణ ప్రభుత్వం వద్ద ప్రాసెస్ లో ఉంది.

ఇ. 316 మంది ఉద్యమకారులు ఆత్మహత్యలకు పాల్పడి, వారి ప్రాణాలను కోల్పోయారు.

ఈ . ఎటువంటి సహాయాన్ని సమకూర్చలేదు.

శ్రీ జల్లి విల్సన్: అధ్యక్షా! ప్రత్యేక తెలంగాణా, సమైక్యాంధ్ర ఉద్యమాల సందర్భంగా 847 కేసులు నమోదు చేస్తే, కేవలం 136 కేసులను మాత్రమే ఉపసంహరించుకోవడం జరిగింది. పెద్ద సంఖ్యలో 711 కేసులు ఇంకా మిగిలి ఉన్నాయి. వీరి యొక్క భవిష్యత్తు చాలా అంధకారంగా, ఆగమ్యగోచరంగా ఉంది. ఈ కేసులను ఎప్పటిలోగా ఉపసంహరిస్తారు? విద్యార్థులే కాకుండా ఇంకా ఇతరులు ఎవరైనా ఈ కేసులలో ఉన్నారా? ఉద్యమాలలో మరణించిన కుటుంబాలకు ఎటువంటి సహాయాన్ని సమకూర్చలేదని మంత్రిగారు చెప్పారు. సహాయాన్ని సమకూర్చే ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికి ఏమైనా ఉందా? ఉంటే దానియొక్క వివరాలు తెలియచేయాలని కోరుతున్నాము.

శ్రీమతి పి.సబిత: అధ్యక్షా! సమైక్యాంధ్ర, తెలంగాణ ఉద్యమాలలో విద్యార్థులు, యువకులు అనుకోని విధంగా క్షణికావేశంలో హింసాత్మక ఘటనలలో పాల్గొన్నారని, ఇది ఒక భావోద్వేగాలకు సంబంధించిన అంశమని, వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని చాలా మంది రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ప్రభుత్వాన్ని అభ్యర్థించడం జరిగింది. యువకుల భవిష్యత్తును, అభ్యర్థుల ఉద్యోగ అవకాశాలను ఒకవైపు, శాంతి భద్రతలను కాపాడాలని మరోవైపు దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం సానుకూలమైన ఆలోచన చేసి, నేరాల స్వభావం మరియు తీవ్రతను బట్టి కేసును ఉపసంహరించే విధంగా నిర్ణయించడం జరిగింది. డిశంబరు, 2009వ సంవత్సరం నుండి, 2010 వ సంవత్సరం వరకు ఉన్న కేసులను పరిశీలించాలని ఆరోజు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది. గతంలో ముఖ్య మంత్రిగారు శాసన సభలో ఇచ్చిన హామీ మేరకు, డిశంబరు 29, 2009 వ సంవత్సరం నుండి, సెప్టెంబరు 15, 2010 సంవత్సరం వరకు ఉన్న కేసులను పరిశీలించాలని, దాని ప్రకారం మొత్తం 1667 కేసులకు గాను 800 మంది ఉద్యమ కారులు, విద్యార్థులు, యువకులు ఉన్నారు. మొత్తం 847 మంది మీద కేసులు రిజిస్టరు కావడం జరిగింది.

11.10AM

ఇందులో యూనిట్ ఆఫీసర్స్ న్యాయస్థానాల పరిధిలోని 401 కేసులు ఎత్తివేయడం జరిగింది. 712 కేసుల ఉపసంహరణకై ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చాయి. 478 కేసులకు సంబంధించి యూనిట్ ఆఫీసర్స్ నుంచి సానుకూలంగా ప్రభుత్వానికి ప్రతిప్రాదనలు రానప్పటికి, ముఖ్యమంత్రి గారు జోక్యము చేసుకొని వీటన్నింటిని క్లోజ్ చేయాలని ఆదేశించడం జరిగింది. ఇందులో భాగంగా ఇప్పటికే 578 ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది, ఇంకా 608 కేసులు ఉపసంహరణకై ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. ఈ కేసులలో ఉద్యమ కారులు, విద్యార్థులు, యువకులు అన్ని రకాల వారు ఉన్నారు. ఈ 1667 కేసులను ఎత్తివేయాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. గౌరవ సభ్యులు అడిగినట్లు విద్యార్థులది మాత్రమే చెప్పడం జరిగింది. దానిలో కేసులు 800 పై చిలుకు విద్యార్థుల మీద ఇప్పటి వరకు ఉన్నాయి.

కాని 2009 నుండి 2010 వరకు 2016 మంది యువకులు మరియు విద్యార్థుల మీద 562 కేసులు నమోదు కాబడ్డాయి. దీనిలో 136 కేసులు యూనిట్ ఆఫీసర్స్ లెవల్‌లో క్లోజ్ చేయడం జరిగింది, ఈ 136 కేసులలో 796 మంది విద్యార్థులు మరియు యువకులు ఉండడం జరిగింది. 121 కేసులకి సంబంధించి కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగింది దానిలో భాగంగానే 1286 మంది విద్యార్థులు మరియు యువకుల మీద కేసులు కూడా తీసివేయడం జరిగింది. అలాగే, 1659 మంది విద్యార్థులు, యువకుల మీద ఏవైతే 305 కేసులు ప్రాసెస్‌లో ఉన్నాయో, వాటిని కూడా త్వరలో క్లోజ్ చేయడం జరుగుతుందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంకా ఎవరైతే ఆత్మహత్యలు చేసుకున్నారో, వారికి కాంపెన్సేషన్ ఇవ్వాలని మాత్రం ప్రభుత్వం తరపున నిర్ణయం ఏమి తీసుకోలేదు. కాని జిల్లాలో అక్కడ ఉన్నటువంటి కుటుంబాల పరిస్థితిని బట్టి కాంపెన్సేషన్ ఇవ్వడానికి అవకాశం ఉంటే, అలాంటి కేసుల విషయంలో రెవెన్యూ డిపార్ట్‌మెంట్ వారు కొన్ని ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించడం జరుగుతోంది.

శ్రీ నారదాసు లక్ష్మణరావు ( మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ ) : అధ్యక్షా, ఈ కేసులన్నీ ఉద్యమ నేపథ్యంలో జరిగినటువంటివి. కేసుల సంఖ్య కూడా మంత్రి గారు తప్పు చెప్పారు. వేలాది మంది మీద, వేలాది కేసులు పెట్టడం జరిగింది. తెలంగాణ ఏర్పడడం లేదనే ఆవేదనతో దాదాపు 750 మంది చనిపోయారు. నేర స్వభావము కలిగినటువంటి కొన్ని కేసులను అలానే ఉంచామని మంత్రిగారు చెప్పారు. ఈ కేసులన్నీ నేర స్వభావముతో చేసినటువంటి కేసులు కాదు. ఉద్యమ నేపథ్యంలో వారి ఆకాంక్షను తెలియజేసే క్రమంలో జరిగినటువంటివి. అన్ని కేసులను ఉద్యమ నేపథ్యంలో జరిగినటువంటివిగా ఒకే రకమైనటువంటివిగా భావించి ఈ కేసులన్నీ ఎప్పటిలోగా ఎత్తివేస్తారో మంత్రిగారు స్పష్టంగా చెప్పాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇప్పటికే దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నది, ప్రభుత్వం స్పష్టంగా హామీ కూడా ఇవ్వడం జరిగింది, కాని దానిని అమలులో పెట్టడం లేదు. అలాగే చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలనీ, అలాగే ప్రభుత్వం ఎప్పటిలోగా విద్యార్థుల మీద కేసులను ఎత్తివేస్తారనేది చెప్పాలనీ, విద్యార్థులు పోటీ పరీక్షలు మరియు ఇతరత్రా పరీక్షలు కోల్పోతున్నారు. కాబట్టి ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, తెలాంగాణ ప్రాంత ప్రజలకు సంబంధించిన ప్రజల ప్రజాస్వామిక ఆకాంక్ష. విద్యార్థుల మీద పెట్టిన కేసులను ప్రభుత్వం అనేక దఫాలుగా విరమిస్తామని చెప్పి హామీలిచ్చినప్పటికీ ఈ రోజు వరకు కేసుల ఉపసంహరణ కాక పోవుట వలన, ప్రభుత్వం ఏదైతే లక్షా ఇరవై వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిందో, దానికి విద్యార్థులు హాజరు కాలేనటువంటి పరిస్థితి ఉన్నది. 136 కేసులు విత్‌డ్రా అయినప్పటికీ, ఒక్కొక్క విద్యార్థి మీద నాకు తెలిసిన

76, మరొకరి మీద 116 కేసులున్నాయి. ఒకదాంట్లో కేసు విత్‌డ్రా అయింది కాని మిగతా 96 కేసులు నడుస్తున్నాయి. విద్యార్థి, ఉద్యోగము అనే రెండింటికి సంబంధించి ఎటువంటి కేసులైనా సరే ప్రభుత్వం కేసులు ఉపసంహరించాల్సింది ఉంటుంది. కాబట్టి కేసులను ఉపసంహరించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను. విద్యార్థులు ఎవరైతే ఆత్మహత్యలు చేసుకొని చనిపోయారో వారికి ఉదారంగా వారికి ఏమైనా సహాయం చేస్తున్నారా అని మంత్రి గారిని మీ ద్వారా అడుగుతున్నాను.

మిష్టర్ ఛైర్మన్ః రజ్వీ గారు, I am not allowing you..... మిమ్మల్ని allow చేస్తే ఎలా? మీకన్న ముందు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు గారు చేతి ఎత్తారు.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లుః అధ్యక్షా, ఇది సెంటిమెంటుకు సంబంధించినటువంటి విషయం. దయచేసి ఒకరిద్దరికి అవకాశం ఇవ్వండి.

మిష్టర్ ఛైర్మన్ః మన రాష్ట్రానికి సంబంధించి, ప్రజలకు సంబంధించే ఇక్కడ ఉంది. వేరే రాష్ట్రానికి సంబంధించింది కాదు, వేరే ప్రజలకు సంబంధించింది కాదు. రాష్ట్ర ప్రజల సంక్షేమానికి సంబంధించి మొత్తం పది ప్రశ్నలు.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వరుః అధ్యక్షా, హోం మంత్రి గారిని ఒకటే రిక్వెస్టు చేస్తున్నాను. విద్యార్థుల కేసులు ఎత్తివేయడం విషయంలో ప్రభుత్వం నుంచి నాన్చుడు ధోరణి జరుగుతోంది. ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పారు, ఆ ఉద్యోగ అవకాశాల్లో, ఈ కేసులున్నటువంటి విద్యార్థులకు అవకాశం లేకుండా పోతోంది. దయచేసి ప్రభుత్వం అన్ని కేసులు ఎత్తివేయాలని మీ ద్వారా కోరుతున్నాము.

SRI SYED ALTAF HYDER RAZVI (Assembly) : Sir, the Learned Hon'ble Chief Minister had assured in the Assembly in this regard. In the same duration, the communal riot took place in the old city of Hyderabad. Sir, it is about the withdrawal of the cases arising out of the said riot. The Hon'ble Chief Minister had assured that the persons involved, be it the students or the first-time offenders, the rowdy sheets against them will be closed. Now the only question, I want to ask the Hon'ble Minister is, as to how far they have reached on this assurance and whether, any cases have been withdrawn as such?

శ్రీమతి పి. సబిత ః అధ్యక్షా, ఈ కేసులను ఎత్తివేయాలని రిక్వెస్టు వచ్చిన రోజే చాలా క్లియర్‌గా కేసు, కేసును పరిశీలిస్తూ అంచెల వారిగా ఎత్తివేస్తామని చెప్పడం జరిగింది. ఒక్కొక్క కేసుకు ఒక్కొక్క జి.ఓ.ను ఇవ్వడం జరుగుతున్నది. ప్రతి ఫైలు పోలీసు డిపార్టుమెంటు నుండి లా డిపార్టుమెంటుకు వెళ్లడం జరుగుతోంది. అలాగా రెండు డిపార్టుమెంటులు కో-ఆర్డినేట్ చేసుకొని జి.ఓ. లు ఇవ్వాల్సిన పరిస్థితి ఉంది

కాబట్టి, కాస్త లేటు అవుతుంది. ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ.ల మీద మళ్లీ కోర్టుల చుట్టూ తిరగకుండా ఉండాలనే చిత్తశుద్ధితో, అలాగే ప్రభుత్వం ఇచ్చిన హామీని చిత్తశుద్ధితో నెరవేర్చాలనే ఉద్దేశంతో ఈ process చేయడం జరుగుతోంది. 1667 కేసులలో ఒక్కొక్క కేసుని యూనిట్ ఆఫీసర్స్‌నుండి తెప్పించుకొని మళ్లీ లా డిపార్టుమెంటుకు పంపించి అక్కడ లీగల్ ఒపీనియన్ తీసుకొని process చేయడం జరుగుతోందని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. యూనిట్ ఆఫీసర్ లెవల్‌లో 401 కేసులు క్లోజ్ చేయడం జరిగింది. ప్రభుత్వానికి ప్రతిపాదనలు వచ్చిన దాంట్లో 578 మందికి సంబంధించినటువంటి కేసులకి జి.ఓ.లు ఇవ్వడం జరిగింది. మిగతా 688 కేసులలో, ఒక్కొక్క కేసుని ఎత్తివేయడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని, దీనిలో ముఖ్యంగా 478 కేసులకు సంబంధించి క్రింది స్థాయిలో యూనిట్ ఆఫీసర్స్ ఎవరు ఎత్తివేయడానికి ఇష్టపడకపోయినా, ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని వీటిని ఖచ్చితంగా క్లోజ్ చేయాలని ఆదేశాలు ఇవ్వడం వల్ల వాటిని అమలు చేస్తూ, process చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు కాంపెన్సేషన్ గురించి కూడా అడగడం జరిగింది, దానిమీద ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేయలేదు. అలాగే ఉద్యోగ అవకాశాలకి నోటిఫికేషన్ ఇచ్చి ఉన్నారు, కాబట్టి విద్యార్థుల మీద కేసులుంటే ఉద్యోగ అవకాశాలకు ఇబ్బంది అవుతుందనేది వ్యక్తపరిచారు. అయితే ఉద్యోగ అవకాశాలకి అప్లై చేసుకోడానికి ఎలాంటి ఇబ్బంది లేదు. మనం అది మళ్లీ, మళ్లీ మాట్లాడడం వల్ల నిజంగా క్రింది లెవల్లో అప్లై చేస్తున్న వారు అపోహపడి వెనక్కి పోయే పరిస్థితి ఉంది. ఆ విధంగా కేసులున్నా కూడా ఉద్యోగాలకి అప్లై చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని మాత్రం మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

11.20a.m.

ఈ 1667 కేసులను ఎలాగూ తీసేయాలనుకుంటున్నాం . వాళ్లు అప్లై చేసుకుని ఎగ్జామ్ రాసి అవన్నీ కంప్లీట్ అయ్యే లోపల కేసులు కుడా లిఫ్ట్ చేయడం జరుగుతుంది కాబట్టి అటువంటి ఆందోళన అవసరం లేదని తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులు రజ్వీగారు అడిగిన దానికి – హైదరాబాదు సిటీకి సంబంధించిన కేసులకు సంబంధించి ప్రత్యేకంగా గౌరవ శాసనసభ్యులందరినీ పిలిచి ఒక మీటింగు పెట్టడం జరిగింది. ఇంకొక మీటింగు కూడా పెట్టుకుని, దాన్ని డిస్కస్ చేసి వీలైనంత త్వరలో దాని మీద నిర్ణయం తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః రెండేళ్లయింది, మెరిట్‌పై కేసులను ప్రాసెస్ చేయమనండి.

శ్రీమతి పి.సబిత ః చేస్తున్నాం సార్. దీంట్లో 688 కేసులున్నాయి, వాటిని కూడా త్వరలో క్లోజ్ చేయడానికి ప్రాసెస్ స్పీడప్ చేస్తామని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## సర్వీసు భూముల అమ్మకం

ప్రశ్న నెం .6033(136)

శ్రీ మహ్మద్ జాని, ఎం.ఎల్.సి.,

గౌరవనీయులైన అల్ప సంఖ్యాకవర్గాల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) గుంటూరు, దాని పరిసర ప్రాంతంలోని సర్వే నెంబర్లు 499,500,504, 505,506,507,509 లలో గల 77.53 ఎకరాల విస్తీర్ణం మేరకు వక్ఫ్‌కు చెందిన ఎన్ఐఆర్‌కెహెచ్ఐ సర్వీసు భూములను ప్రైవేటు వ్యక్తులకు విక్రయించిన విషయం వాస్తవమేనా ;

బి) అయితే, వాటి వివరాలు ఏమిటి ; ఈ విషయంలో వక్ఫ్ బోర్డు పొందిన మొత్తం ఎంత?

అల్పసంఖ్యాకవర్గాల సంక్షేమ శాఖ మంత్రి

**( సయ్యద్ మహమ్మద్ అహ్మదుల్లా )**

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ మహ్మద్ జానిః చైర్మన్ సార్, గుంటూరు పట్టణం మధ్యలో వున్న 77 ఎకరాలను అమ్మేశారు. ప్లాట్లు వేసి అమ్ముకున్నారు. ఇళ్లు కట్టుకుని వుంటున్నారు. ఈ మధ్యన ఆ ప్లేసులో ఒక గుడి కూడా కట్టారు. మంత్రిగారు లేదండీ అని ఆన్సర్ ఇస్తే అది సత్యదూరం అవుతుంది. మీరే చెప్పండి. ఇదంతా రికార్డుల్లోకి పోతోంది. నేను అడిగేది సింపుల్ క్వశ్చన్. మైనారిటీ డిపార్టుమెంటు సెక్రటరీగా ఐఏయస్ ఆఫీసర్ వుంటారు కదా, ఆ ఐఏయస్ ఆఫీసర్‌ను అదే విధంగా వక్ఫ్‌బోర్డు సిఇఓ ను అక్కడికి పంపించి పరిశీలించమని చెప్పండి. పరిశీలించి సమస్యను సాల్వ్ చేయండి. అక్కడ వున్న గుడి సెలను తొలగించ డానికి చర్యలు తీసుకోండి.

చైర్మన్ః విక్రయించారా అంటే విక్రయించలేదని అన్నారు.

శ్రీ మహ్మద్ జానిః ఎంక్వైరీ చేయించమని అంటున్నాను. ఐఏయస్ ఆఫీసర్‌తో ఎంక్వైరీ చేయించండి. అది ఎక్కడో కాదు నా ఇంటి ప్రక్కనే వుంది. గుంటూరు పట్టణం మధ్యలో 77 ఎకరాలుంది, ఎకరం రూ.10కోట్లు చేస్తుంది. అందుకని నిన్న రెవెన్యూ మినిష్టర్‌కు చెప్పాను, ఈ భూములను పేద ముస్లింలకు ఇస్తే దండాలు పెడతారు. గవర్నమెంటుకు దండాలు పెడతారు, అలాగే కాంగ్రెస్ పార్టీకి దండాలు పెడతారు. అందుకని ఆ పని చేయండి.

మిస్టర్ ఛైర్మన్ః సేల్ అయిందని అంటున్నారు.

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా ( కడప ) ః సార్, సేల్ కాలేదు . అది వక్ఫ్ భూమి, ఎన్‌క్రోచ్ మెంట్ అయింది. ఈ సభాముఖంగా చెబుతున్నాను, ఎవరైనా పొరపాటున ఈ స్థలాన్ని సేల్ చేస్తే అది చెల్లదు. వక్ఫ్ భూమి వక్ఫ్ భూమే. నూరు సంవత్సరాలైనా అది వక్ఫ్ భూమిగానే పరిగణించబడు తుంది.

శ్రీ మహ్మద్ జాని ( అసెంబ్లీ) ః ఎన్‌క్రోచ్‌మెంట్ అంటే పరుల ఆధీనంలోకి పోయిందని అర్థం కాదా? 03-05-2011 నాడు వక్ఫ్‌బోర్డు సిఇఓ - గుంటూరు జిల్లా కలెక్టర్‌కు ఒక లెటర్ రాశారు. ఆ లెటర్ కాపీ మీ దగ్గర వుందో లేదో నాకు తెలియదు. స్థలాన్ని అమ్ముతున్నారు, ఎన్‌క్రోచ్ అవుతోంది, జాగ్రత్తగా ఆ స్థలాన్ని ప్రొటెక్ట్ చేయమని కోరుతూ సిఇఓ-గుంటూరు జిల్లా కలెక్టర్‌కు లెటర్ రాశారు(తన దగ్గర వున్న కాపీని చూపించారు).

మిస్టర్ ఛైర్మన్ః జానీగారూ, మీరొకటి అడగండి, what are the measures to be taken to protect the said land అని అడగండి.

శ్రీ మహ్మద్ జాని ః ఎంక్వైరీ చేయడానికి ఐఏయస్ ఆఫీసర్‌ను పంపించండి, మీ సిఇఓను పంపించండి. మంత్రిగారిని వెళ్లి చూడమనండి, నేను కూడా వస్తాను, ఒక డేటు ఫిక్స్ చేయండి, అందరం వెళ్లి పరిశీలిద్దాం .

శ్రీ సయ్యద్ మహ్మద్ అహ్మదుల్లా ః సార్, అన్నగారు పెద్ద మనిషి, ఎక్స్‌పీరియన్స్‌తో మంచి సలహా ఇచ్చారు. ఆయన చెప్పినట్లుగా ఒక ఐఏయస్ ఆఫీసర్‌ను, సిఇఓను పంపిద్దాం, వీలుంటే నేను కూడా ఒక డేటు ఫిక్స్ చేసుకుని, అందరమూ పోయి పరిశీలిద్దాం .

ప్రశ్న నెం . 6344 (137)

సర్వశ్రీ దాడి వీరభద్రరావు,
యలమంచిలి వెంకటబాబు రాజేంద్రప్రసాద్,
పట్నం నరేందర్ రెడ్డి,
ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

ఎ) జిహెచ్ఎంసి, జివిఎంసి తో సహా మునిసిపాలిటీలు, కార్పోరేషన్లలో ప్రాంతీయ డైరెక్టర్లు, మునిసిపలు కమీషనర్లు,జోనల్, డిప్యూటీ, అసిస్టెంట్ కమీషనర్లు డెప్యూటేషను పై, రెగ్యులరు ప్రాతిపదికపై వారి స్వస్థానాలలో పని చేస్తున్న విషయం వాస్తవమేనా ;

బి) అయితే, వారి మాతృ శాఖలు, వారు ఎప్పటి నుండి పని చేస్తున్నారో ఆయా తేదీలతో సహా మునిసిపాలిటీలు, మునిసిపలు కార్పోరేషన్లలో పని చేస్తున్న అధికారులందరి వివరాలు ఏమిటి ;

సి) వారిని ఉపసంహరించి, మునిసిపలు పరిపాలన శాఖలోని ఉద్యోగులతో లేదా నేరు నియామకం ద్వారా ఆ పదవులను భర్తీ చేయడానికి తీసుకున్న చర్య ఏమిటి ?

సమాధానం

మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి

**(శ్రీ ఎం. మహీధర్ రెడ్డి)**

ఎ) అవునండీ,

కొంతమంది అధికారులు డెప్యుటేషను, రెగ్యులరు ప్రాతిపదికపై వారి స్థానిక జిల్లాలలో పని చేస్తున్న విషయం వాస్తవమే.

బి) మునిసిపాలిటీలు, మునిసిపలు కార్పోరేషన్ల విషయంలో డెప్యుటేషను, రెగ్యులరు ప్రాతిపదికపై వారి స్థానిక జిల్లాలలో పని చేస్తున్న అధికారుల వివరాలను వరుసగా అనుబధం– I, II ద్వారా సభా సమక్షంలో ఉంచడమయింది.

సి) వివిధ గ్రేడులలోని మునిసిపలు కమీషనర్ల కేటగిరీల సీనియారిటీ జాబితాను ఖరారు చేయడానికి ఇప్పటికే చర్యను ప్రారంభించడమయింది. సీనియారిటీని ఖరారు చేసిన వెంటనే, సంబంధిత పదవుల ఫీడరు కేటగిరీ నుండి బదిలీ ద్వారా పదోన్నతి / నియామకం పై అర్హులైన అభ్యర్ధులతో ఆ పదవులను భర్తీ చేయడానికి జాబితాలను రూపొందించడమవుతుంది.

మునిసిపలు కమీషనరు గ్రేడు – II, III కేటగిరీలో నేరు నియామకం కోసం ఉద్ధేశించిన ఖాళీలను ఇప్పటికే ఎపిపిఎస్సికి పంపడమయింది. నియామక ప్రక్రియ తుది దశలో ఉన్నది. ఎపిపిఎస్సి అభ్యర్ధులను ఎంపిక చేసిన వెంటనే నియమించడమవుతున్నది. నియామక, పదోన్నతి ప్రక్రియ పూర్తి అయిన వెంటనే డెప్యుటేషను పై నియమించిన సభ్యులను ఉపసంహరించి, వారిని, వారి మాతృశాఖలకు తిరిగి పంపడమవుతుంది.

శాసనపరిషత్తు సభ్యులు సర్వశ్రీ దాడి వీరభద్రరావు, యలమంచిలి వెంకట బాబూ రాజేంద్ర ప్రసాద్, పట్నం నరేందర్ రెడ్డి ఇచ్చిన నోటీసులోని శాసనపరిషత్తు ప్రశ్న సం. 6344లోని (బి) ఖండానికి సమాధానం.

అనుబంధం - 1

తమ స్వస్థలంలోని మునిసిపాలిటీలలో పనిచేస్తున్న మునిసిపల్ కమీషనర్ల జాబితా

| వరుస సంఖ్య | మునిసిపాలిటీ పేరు | మున్సిపల్ కమీషనర్ పేరు | ప్రస్తుత ప్రదేశంలో పనిచేస్తున్న తేది. | రెగ్యులర్ ప్రాతిపదికన/స్వంత వేతనం/డిప్యుటేషన్ పై పని చేయడం | మునిసిపల్ కమీషనర్ గా పనిచేస్తున్న సభ్యుని వాస్తవ హోదా | మునిసిపల్ కమీషన రు యొక్క మాతృ శాఖ | స్థానిక జిల్లా |
|---|---|---|---|---|---|---|---|
| I | శ్రీకాకుళం జిల్లా | | | | | | |
| 1 | రాజాం | బి. రాము | 24.7.2008 | స్వంత వేతనం | సూపరింటెండెంట్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | శ్రీకాకుళం |
| II | తూర్పు గోదావరి జిల్లా | | | | | | |
| 2 | అమలాపురం | సిహెచ్. వి.వి.ఎస్. బాపిరాజు | 7.9.2009 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్, గ్రేడ్-1 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | తూర్పు గోదావరి |
| 3 | పిఠాపురం | బి. విసుబాబు | 20.1.2011 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్, గ్రేడ్-111 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | తూర్పు గోదావరి |
| 4 | మండపేట | వి. రవీంద్ర | 21.11.2009 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్, గ్రేడ్-11 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | తూర్పు గోదావరి |
| 5 | ముమ్మడి వరం | ఎన్.వి. నాగేశ్వర రావు | 10.1.2012 | ఒ.డి ప్రాతిపదికన | శానిటరీ సూపర్ వైజర్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | తూర్పు గోదావరి |
| 6 | గొల్లప్రోలు | ఎమ్. రామ్మోహన్ | 9.1.2012 | ఒడి ప్రాతిపదికన | శానిటరీ సూపర్ వైజర్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | తూర్పు గోదావరి |
| III | పశ్చిమ గోదావరి | | | | | | |
| 7 | భీమవరం | జి.వి.వి.ఎస మూర్తి | 21.11.2009 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్, సెలెక్షన్ గ్రేడ్-11 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | పశ్చిమ గోదావరి |
| 8 | పాలకొల్లు | కె. వెంకటేశ్వర రావు | 23.11.2011 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్, గ్రేడ్-1 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | పశ్చిమ గోదావరి |
| 9 | తాడేపల్లి గూడెం | సిహెచ్ . నాగ నరసింహరావు | 20.11.2009 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్, గ్రేడ్-1 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | పశ్చిమ గోదావరి |
| IV | గుంటూరు జిల్లా | | | | | | |
| 10 | రేపల్లె | పి. జె. సంపత్ కుమార్ | 26.12.2008 | స్వంత వేతనం | అసిస్టెంట్ డైరెక్టరు | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | గుంటూరు |
| 11 | పొన్నూరు | ఎం. జస్వంత్ రావు | 20.6.2008 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్, గ్రేడ్-11 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | గుంటూరు |

Contd..2....

| వరుస సంఖ్య | మునిసిపాలిటీ పేరు | మున్సిపల్ కమీషనర్ పేరు | ప్రస్తుత ప్రదేశంలో పనిచేస్తున్న తేది. | రెగ్యులర్ ప్రాతిపదికన/స్వంత వేతనం/డిప్యుటేషన్ పై పని చేయడం | మునిసిపల్ కమీషనరుగా పనిచేస్తున్న సభ్యుని వాస్తవ హోదా | మునిసిపల్ కమీషన రు యొక్క మాతృ శాఖ | స్థానిక జిల్లా |
|---|---|---|---|---|---|---|---|
| 12 | మాచెర్ల | శ్రీమతి కె. కృష్ణకుమారి | 9.1.2011 | స్వంత వేతనం | మేనేజర్ కేటగిరి-1 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | గుంటూరు |
| 13 | సత్తెనపల్లి | ఎ. భాను ప్రతాప్ | 24.7.2009 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-111 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | గుంటూరు |
| 14 | తాడెపల్లి | ఎ. జె. మాథ్యూస్ | 12.11.2009 | స్వంత వేతనం | మేనేజర్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | గుంటూరు |
| V | అనంతపూర్ జిల్లా | | | | | | |
| 15 | గుంతకల్ | సి. ఓబులేసు | 26.11.2009 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-1 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | అనంతపూర్ |
| 16 | రాయదుర్గ్ | పి. కృష్ణ మూర్తి | 29.6.2011 | స్వంత వేతనం | డిపిఓ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | అనంతపూర్ |
| VI | వరంగల్ జిల్లా | | | | | | |
| 17 | పరకాల | బి. ఇంద్రసేన రెడ్డి | 9.1.2012 | ఒడి ప్రాతిపదికన | శానిటరీ ఇన్ స్పెక్టర్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | వరంగల్ |
| 18 | మహబూబాబాద్ | ఎన్. రవీందర్ | 5.1.2012 | ఒడి ప్రాతిపదికన | సూపరింటెండెంట్, ఒ/ఒ ఆర్ డి ఎం.ఎ. వరంగల్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | వరంగల్ |
| VII | కరీంనగర్ జిల్లా | | | | | | |
| 19 | సిరిసిల్లా | బి. సుమన్ రావు | 20.6.2011 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-11 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | కరీంనగర్ |
| 20 | కోరట్ల | ఎం. వెంకటేశం | 1.10.2010 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-111 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | కరీంనగర్ |
| 21 | మెట్ పల్లి | ఎం. రాజారాం | 7.7.2010 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-111 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | కరీంనగర్ |
| 22 | వేములవాడ | బి. సురేందర్ రావు | 6.1.2012 | ఒడి ప్రాతిపదికన | మేనేజర్-11 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | కరీంనగర్ |
| 23 | జమ్మికుంట | జి. లక్ష్మా రెడ్డి | 5.1.2012 | ఒడి ప్రాతిపదికన | మేనేజర్-11 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | కరీంనగర్ |
| 24 | హుజురాబాద్ | వి. దేవేంద్ర | 9.1.2012 | ఒడి ప్రాతిపదికన | శానిటరీ ఇన్ స్పెక్టర్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | కరీంనగర్ |
| VIII | ఖమ్మం జిల్లా | | | | | | |
| 25 | కొత్తగూడెం | ఎం. వెంకటేశ్వర్లు | 30.4.2011 | రెగ్యులర్ | మునిసిపల్ కమీషనర్ గ్రేడ్-1 | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | ఖమ్మం |

Contd..3….

::3::

| వరుస సంఖ్య | మునిసిపాలిటీ పేరు | మున్సిపల్ కమీషనర్ పేరు | ప్రస్తుత ప్రదేశంలో పనిచేస్తున్న తేదీ. | రెగ్యులర్ ప్రాతిపదికన/స్వంత వేతనం/డిప్యుటేషన్ పై పని చేయడం | మునిసిపల్ కమీషనరుగా పనిచేస్తున్న సభ్యుని వాస్తవ హోదా | మునిసిపల్ కమీషన రు యొక్క మాతృ శాఖ | స్థానిక జిల్లా |
|---|---|---|---|---|---|---|---|
| IX | ఆదిలాబాదు జిల్లా | | | | | | |
| 26 | కాగజ్ నగర్ | సి.వి.ఎస్. రాజు | 20.1.2012 | ఒడి ప్రాతిపదికన | శానిటరీ ఇన్ స్పెక్టర్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | ఆదిలాబాద్ |
| 27 | మందమర్రి | ఆర్. త్రయంభకేశ్వర రావు | 5.1.2012 | ఒడి ప్రాతిపదికన | శానిటరీ ఇన్ స్పెక్టర్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | ఆదిలాబాద్ |
| X | నల్గొండ జిల్లా | | | | | | |
| 28 | నక్రేకల్ | ఇషక్-అత్-ఖాన్ | 12.1.2012 | ఒడి ప్రాతిపదికన | మేనేజర్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | నల్గొండ |
| 29 | హుజూర్ నగర్ | డి. జైత్రం | 11.1.2012 | ఒడి ప్రాతిపదికన | శానిటరీ ఇన్ స్పెక్టర్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | నల్గొండ |
| XI | మహబూబ్ నగర్ జిల్లా | | | | | | |
| 30 | గద్వాల్ | కె. జయంత కుమార్ రెడ్డి | 2.9.2011 | స్వంత వేతనం | శానిటరీ ఇన్ స్పెక్టర్ | మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | మహబూబ్ నగర్ |

సంక్షిప్తి

| | |
|---|---|
| రెగ్యులర్ ప్రాతిపదికపై పనిచేస్తున్న మునిసిపల్ కమీషనర్లు | 13 |
| సొంత వేతన ప్రాతిపదికపై పనిచేస్తున్న మునిసిపల్ కమీషనర్లు | 6 |
| ఒ డి ప్రాతిపదికపై పనిచేస్తున్న మునిసిపల్ కమీషనర్లు | 11 |
| మొత్తం | 30 |

ఎం. మహీధర్ రెడ్డి,
మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి.

అనుబంధం - II

రాష్ట్రంలో తమ స్వంత జిల్లాలలో పనిచేస్తున్న మునిసిపల్ కార్పొరేషన్ల కమీషనర్లు/జోనల్, డిప్యూటీ, అసిస్టెంటు కమీషనర్ల జాబితా

| వరుస సంఖ్య | పదవి పేరు | పదవిని నిర్వహిస్తున్న అధికారి పేరు | పదవిలో చేరిన తేది | డిప్యుటేషన్/రెగ్యులర్/స్వంత వేతనం ప్రాతిపదికపై పనిచేస్తున్నారా | అధికారి మాతృ శాఖలోని వాస్తవ హోదా, పేరు | స్థానిక జిల్లా | నియామక ఉత్తరువులు ఇచ్చిన అధికార వర్గం పేరు |
|---|---|---|---|---|---|---|---|
| I | గ్రేటర్ హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ | | | | | | |
| 1 | అదనపు కమీషనర్ (ఐటి & ఎలక్ట్రికల్) | శ్రీ ఎం. రాజేశ్వర్ రావు | 18.06.2009 | రెగ్యులర్ ప్రాతిపదికన | అదనపు డైరెక్టర్, మునిసిపలు పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 2 | అదనపు కమీషనర్ (పార్కులు, క్రీడలు) | శ్రీమతి అనూరాధ | 02.02.2010 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఆర్ డి-కం-ఎస్, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 3 | డిప్యూటి కమీషనర్, 5వ సర్కిల్ | శ్రీమతి నళినీ పద్మావతి | 03.12.2009 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. గ్రేడ్-1, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 4 | డిప్యూటి కమీషనర్, 6వ సర్కిల్ | శ్రీమతి విజయ లక్ష్మి | 20.02.2009 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. ప్రత్యేక గ్రేడ్-1, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 5 | డిప్యూటి కమీషనర్, 13వ సర్కిల్ | శ్రీ ఎస్. సురేష్ రావు | 27.07.2011 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. ఎంపిక గ్రేడు, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 6 | ఎస్టేట్ ఆఫీసర్ | శ్రీమతి ఎస్. అన్నపూర్ణ | 24.03.2012 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. ప్రత్యేక గ్రేడు, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 7 | కమీషనరుకు ఓఎస్ డి | శ్రీ కె. సత్యనారాయన్ | 02.08.2011 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. గ్రేడ్-I, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 8 | విఎఎల్ఎన్ అధికారి | శ్రీ బి. గీతా రాధిక | 31.01.2012 | రెగ్యులర్ ప్రాతిపదికన | అసిస్టెంట్ డైరెక్టర్, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 9 | విఎఎల్ఎన్ అధికారి | శ్రీమతి పి. సరోజ | 01.09.2009 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. గ్రేడ్-II, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 10 | అసిస్టెంట్ కమీషనర్ | శ్రీ కె. వేణుగోపాల్ | 20.02.2009 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. గ్రేడ్-II, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 11 | అసిస్టెంట్ కమీషనర్ | శ్రీ యు. మధుసూధన్ | 20.02.2009 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. గ్రేడ్-II, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 12 | అసిస్టెంట్ కమీషనర్ | శ్రీ జి. సత్యనారాయణ | 23.07.2009 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. గ్రేడ్-II, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 13 | అసిస్టెంట్ కమీషనర్ | శ్రీ వి. అశోక్ | 16.07.2010 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. గ్రేడ్-II, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 14 | అసిస్టెంట్ కమీషనర్ | శ్రీ పి. నరేందర్ గౌడ్ | 16.07.2010 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. గ్రేడ్-II, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 15 | అసిస్టెంట్ కమీషనర్ | శ్రీ కె. బాబయ్య | 16.07.2010 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. గ్రేడ్-II, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| 16 | అసిస్టెంట్ కమీషనర్ | శ్రీ ఎస్. జయంత్ | 01.11.2011 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎం.సి. గ్రేడ్-II, ఎంఏ యుడి | హైదరాబాదు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| II | గ్రేటర్ విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్ | | | | | | |
| 17 | అదనపు కమీషనర్ (ప్రాజెక్టులు) | శ్రీ కె. రమేష్ | 16.04.2010 | రెగ్యులర్ | ఎం.సి. ఎంపిక గ్రేడు, ఎం.ఏ. యుడి | విశాఖపట్టణం | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| III | విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ | | | | | | |
| 18 | అసిస్టెంట్ కమీషనర్ | సి.హెచ్. అనసూయ దేవి | 28.1.2011 | స్వంత వేతనం ప్రాతిపదికపై | సూపరింటెండెంటు, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ | కృష్ణా | విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ |
| 19 | అసిస్టెంట్ కమీషనర్ | ఏ. నాగ కుమార్ | 1.6.2010 | స్వంత వేతనం ప్రాతిపదికపై | సూపరింటెండెంటు, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ | కృష్ణా | విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ |
| 20 | అసిస్టెంట్ కమీషనర్ | ఏ. యూన్సీ లక్ష్మి కుమారి | 28.1.2011 | స్వంత వేతనం ప్రాతిపదికపై | సూపరింటెండెంటు, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ | కృష్ణా | విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ |
| IV | రాజమండ్రి మునిసిపల్ కార్పొరేషన్ | | | | | | |
| 21 | అదనపు కమీషనర్ | వై. సాయి శ్రీకాంత్ | 23.12.2010 | రెగ్యులర్ ప్రాతిపదికన | ఎంపిక గ్రేడు మునిసిపల్ కార్పొరేషన్, మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | తూర్పు గోదావరి | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| V | కాకినాడ మునిసిపల్ కార్పొరేషన్ | | | | | | |
| 22 | కమీషనర్ | వి. రవి కుమార్ | 25.6.2011 | డిప్యుటేషన్ ప్రాతిపదికపై | జాయింట్ ఇన్ స్పెక్టర్ జనరల్, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ | తూర్పు గోదావరి | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| VI | గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ | | | | | | |
| 23 | డిప్యూటీ కమీషనర్ | ఎం. అబ్దుల్ లతీఫ్ | 4.11.2011 | డిప్యుటేషన్ ప్రాతిపదికపై | డిప్యూటీ రిజిస్ట్రార్, సహకార శాఖ | గుంటూరు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |
| VII | తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ | | | | | | |
| 24 | అదనపు కమీషనర్ | కె. ఈశ్వరయ్య | 1.10.2011 | డిప్యుటేషన్ ప్రాతిపదికపై | ప్రభుత్వ సహాయ కార్యదర్శి మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ | చిత్తూరు | మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ |

**ఎం. మహీధర్ రెడ్డి,**

**మునిసిపలు పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి.**

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఇటీవల ఈ మున్సిపాలిటీలలో పెర్‌ఫార్మెన్స్ పెంచడానికి, మంచి పెర్‌ఫార్మెన్స్ తీసుకురావడానికి మంత్రిగారు ప్రయత్నం చేస్తున్నారు. అందులో భాగంగా ఉన్నటువంటి లోపాలన్నీ కూడా ఈరోజు ఆన్సర్‌లో ఇవ్వడం జరిగింది. సేమ్ నేటివ్ డిస్ట్రిక్టులో గ్రేడ్-1 అధికారులు పని చేయకూడదని నిబంధన ఉన్నప్పటికీ కూడా సుమారు 35 మంది అధికారులు ఆవిధంగా మున్సిపల్ కమిషనర్స్‌గా పని చేస్తున్నారు. వాళ్లందరినీ ఎప్పుడు విత్‌డ్రా చేస్తారు?

సుమారు 17 మున్సిపల్ కార్పోరేషన్స్ వుంటే కేవలం నాలుగు కార్పోరేషన్స్‌లోనే ఐఏయస్ అధికారులున్నారు. మిగిలిన వాటిల్లో డెప్యూటీ కలెక్టర్, ఆర్డీఓ, సెలెక్షన్ గ్రేడ్ కమిషనర్స్ ఐదుగురు, డెప్యుటేషన్ మీద ఆడిట్ నుంచి డెప్యూటీ డైరెక్టర్లు, ఎక్సైజ్ డిపార్టుమెంటుకు చెందిన డెప్యూటీ కమిషనర్, కోఆపరేటివ్ డిపార్టుమెంటుకు చెందిన అడిషనల్ కమీషనర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులున్నారు. వీళ్లందరూ కూడా కార్పోరేషన్స్ కమిషనర్స్‌గా పని చేయడమన్నది సబబేనా? ఎందుకంటే అర్బనైజేషన్ అవుతున్న టైములో, అర్బన్ డెవలప్‌మెంటులో అనుభవం వున్న వారు, సరైన రెగ్యులర్ ఆఫీసర్స్ వుంటే బాగుంటుందే తప్ప ఇదేదో రిహాబిలిటేషన్ సెంటర్స్‌గా మున్సిపల్ కార్పోరేషన్స్/మున్సిపాలిటీలను తయారు చేయడం జరిగింది. వీళ్లందరినీ వెనక్కి పంపించవలసిన అవసరం వుంది.

కాకినాడ, కరీంనగర్ లేదా ఒంగోలు ఇవన్నీ డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్. మీరొక పాలసీ పెట్టి డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌ల్లో ఐఏయస్ ఆఫీసర్స్‌ను నియమించేలా చర్యలు తీసుకుంటారా? డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో వుండే కార్పోరేషన్స్‌కు ఒక హుందా లేకపోతే ఏమీ చేయలేం . కాబట్టి వాటన్నింటికీ ఐఏయస్ అధికారులను నియమించడానికి తగిన చర్యలు తీసుకోవాలి. ఆ కేడర్‌ను మార్చాలి, కమీషనర్స్‌కు కేడర్ పోస్టులను తయారుచేయాలి. వీళ్లందరినీ విత్‌డ్రా చేసి ఐఏయస్ అధికారులను వేస్తే ఎఫీషియన్సీ పెరగడానికి అవకాశం ఉంటుంది. దాని మీద చర్యలు తీసుకుంటారా? 150 మున్సిపాలిటీలుంటే, ఈరోజు రెగ్యులర్‌గా పని చేసే వాళ్లు 53 మంది మాత్రమే వున్నారు. ఓన్ పే మీద 40 మంది పని చేస్తున్నారు, ఓ.డి. మీద 28 మంది పని చేస్తున్నారు, ఖాళీగా వున్నవి 29 మున్సిపాలిటీలున్నాయి. ఓ.డి. మీద చిన్న చిన్న వాళ్లు పని చేస్తున్న పరిస్థితి వుంది. ఫుల్ టైము పని చేసే రెగ్యులర్ కమిషనర్స్ 1/3 మంది కూడా లేరు. ప్రమోషన్స్ ఇవ్వవలసిన వారికి ప్రమోషన్స్ ఇవ్వాలి. అవి ఎప్పుడు ఇస్తారు?

ఉ. 11.30

రెండవ విషయమేమంటే - డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో 30 శాతం రావాలి. ఇంతవరకు డైరెక్ట్ రిక్రూటీస్ రాలేదు. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ కొరకు నోటిఫికేషన్ ఇచ్చారా? ఇస్తే ఎప్పటివరకు అపాయింట్ చేయడం జరుగుతుంది? అర్బనైజేషన్‌లో ప్లానింగ్ మీద అనుభవం ఉన్నవాళ్లని వేయాలి. మంచి వాళ్లని, క్వాలిఫికేషన్ ఉన్నవారిని వేయాలి. అంటే, అనుభవంతోపాటు క్వాలిఫికేషన్ కూడా ఉండాలి. లీగల్

బ్యాక్‌గ్రౌండ్ ఉన్నవాళ్లు కూడా అవసరం. అధ్యక్షా, ఇటువంటి వాటిపై దృష్టి పెట్టుకుని అర్బనైజేషన్‌లో కమీషనర్ల తాలూకు పాత్ర ఎక్కువగా ఉన్నందున వీటన్నింటిపై తగిన చర్య తీసుకుని, సరైన అధికారులను నియమించడానికి ఏ విధమైన చర్య తీసుకుంటారని తమ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ( కందుకూరు ) ః అధ్యక్షా, మునిసిపల్ కమీషనర్‌లకు సంబంధించిన విషయంలో మునిసిపాలిటీల వరకూ బయటనుండి ఎక్కడా మునిసిపల్ కమీషనర్లుగా పెట్టలేదు. ఒక్క కార్పొరేషన్‌లో మాత్రం ఈ కార్యక్రమం జరిగింది. ఇక్కడ సిబ్బంది కొరత అనేది చాలా రోజులనుండి వస్తున్నది. కొన్ని ప్రమోషన్లు ఇచ్చే పరిస్థితుల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విషయంలో మరియు కార్పొరేషన్లలో సర్వీసునుండి ఫీడర్ క్యాటగిరీ ద్వారా వచ్చే వాటిల్లో న్యాయపరమైన చిక్కులు ఉన్నందువల్ల జాప్యం జరిగింది. కొంతమంది గౌరవ సభ్యులు కొత్త మునిసిపాలిటీలలో 150 మునిసిపాలిటీలకు గాను 122 మునిసిపాలిటీలలో కమీషనర్‌ను రెగ్యులర్ బేసిస్ మీద గానీ, ఓ.డి. బేసిస్ మీద గానీ ఏర్పాటు చేశారా అని అడిగారు. ఈ సందర్భంగా సభ దృష్టికి తీవాల్సిన అంశమేమంటే – సుమారు 42 నగర పంచాయతీలను గానీ, 42 నూతన మునిసిపాలిటీలను ఇటీవల ప్రకటించడం జరిగింది. ఈ పోస్టులకు సంబంధించి ఎంత క్యాడర్ స్ట్రెంగ్త్ ఉండాలనే స్టాఫింగ్ పాట్‌రన్‌ని ఆర్థిక శాఖ పరిశీలనకు రాష్ట్రప్రభుత్వం పంపించడం జరిగింది. అందుకు సంబంధించిన సూత్రప్రాయ అంగీకారం కూడా బహుశః నిన్న ఇచ్చినట్లుగా విన్నాను. గతంలో ఎప్పుడూ లేని విధంగా సుమారు 4,048 పోస్టులను రాష్ట్ర వ్యాప్తంగా మునిసిపాలిటీలను బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి దశల వారీగా భర్తీ చేసేందుకు ప్రభుత్వం ఏ.పి.పియస్సీకి వ్రాయడం జరిగింది. మునిసిపాలిటీలలో బహుశః ఇంతకుముందు ఎక్కడా లేని విధంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ కు సంబంధించి ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్లను తీసుకోవడం కూడా జరిగింది. Transport planning, G.S. Operations, Town Survey Posts, Horticulture Officers Major Municipality లకు సంబంధించి 4, 048 పోస్టులను 2011-12, 2012-13, 2013-14 నాటికి వీటిని సంపూర్ణంగా భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతోంది. కొత్త పోస్టులకు సంబంధించి మరియు గ్రేడ్ 2, గ్రేడ్ 3కు సంబంధించి ఏపిపియస్సీ ద్వారా ప్రకటన ఇచ్చి ఉన్నాము. త్వరలోనే వీటిని పూర్తి చేయడం జరుగుతుంది. మరికొన్ని అడిషనల్ మునిసిపల్ కమీషనర్లకు సంబంధించి ఏపిపియస్సీ నియామక ప్రకటన కోసం తెలియపరచడం జరిగింది.

శ్రీ దాడి వీరభద్రరావు ః మొత్తం ఎంతమంది కమీషనర్ పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చారు.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి ః మొత్తం కమీషనర్లకు సంబంధించి 13మందిని ఒకసారి పిలిచాము. తరువాత 18, ఆ తరువాత 29 మందిని మొత్తం 47 మందిని 2004 నుండి 2012వరకూ ఏపిపియస్సీ

ద్వారా నియామకం కోసం ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం 27మంది కమీషనర్ పోస్టులకు సంబంధించి నోటిఫికేషన్ ఇష్యూ చేయడం జరిగింది. అయితే, రిక్రూట్‌మెంట్ కోసం ఏపిపియస్సీకి వ్రాయడం, భర్తీ చేసేసరికి సుమారు రెండు సంవత్సరాల కాలం పడుతోంది. దీనికి సంబంధించి మనం 2004లో పిలిచాము. 2007లో ఈ ప్రక్రియ పూర్తయింది. అప్పుడు ముగ్గురు అభ్యర్థులు ఎంపిక అయి కూడా, జాయిన్ కాలేదు. తరువాత ఇద్దరో, ముగ్గురో జాయిన్ అయిన తరువాత ఉద్యోగాలు వదిలిపెట్టి వెళ్లిపోవడం జరిగింది. ఆ ఖాళీలను భర్తీ చేసేందుకు మళ్లీ పిలుస్తున్నాము. ఏదేమైనా ఏపిపియస్సీ వారు మనకు ఇచ్చిన హామీ మేరకు వెనువెంటనే నోటిఫికేషన్ ఇచ్చి, భర్తీ చేసే ప్రక్రియ పూర్తి చేస్తామని అన్న మాట మేరకు ఈ సంవత్సరంలోనే ఈ భర్తీ కార్యక్రమం పూర్తవుతుందని భావిస్తున్నాము.

ఇంతకుముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు, మిగతా డిపార్ట్‌మెంట్స్‌నుండి ఈ డిపార్ట్‌మెంట్‌కు వచ్చారు అనే మాట వాస్తవం. రెవెన్యూ, ఎక్సైజ్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్, ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్, సోషల్ వెల్ఫేర్ మరియు స్టేట్ ఆడిట్ నుండి వచ్చి ఉన్నారు. దశలవారీగా పోస్టులు భర్తీ అయినట్లయితే వారిని వెనక్కి పంపించడం జరుగుతుంది. అక్కడ ఉన్న ఖాళీలను పదోన్నతులద్వారా గానీ, నేరుగా మాత్రమే భర్తీ చేయలనే ఆలోచనతో ఉన్నాము. ఇంత భారీ ఎత్తున మునిసిపాలిటీలలో క్యాడర్ స్ట్రెంగ్త్‌ని, ఖాళీలను భర్తీ చేయడం ఎప్పుడూ జరగలేదు. అలాగే, ఈ మధ్యనే మనకు కొత్త మునిసిపాలిటీలు వచ్చాయి కాబట్టి, వీటికి సంబంధించి స్టాఫింగ్ పాట్రన్ ఆర్థిక శాఖ యొక్కఆమోదం పొందిందని నిన్ననే తెలిసింది. ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన వెంటనే ఖాళీలను భర్తీ చేసే కార్యక్రమం జరుగుతుంది. కానీ, మునిసిపాలిటీలలో ఉన్న ఖాళీలలో మునిసిపాలిటీకి సంబంధించిన ఉద్యోగస్తుల ద్వారానే అంటే, ఫీడర్ క్యాటగిరీలనుండి కానీ, పదోన్నతుల ద్వారా గానీ లేదా డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా గానీ భర్తీ చేయడం జరుగుతుంది. మొత్తంమీద ఈ మూడు రకాలుగా మాత్రమే భర్తీ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అతి తొందరలోనే బయటనుండి ఈ డిపార్ట్‌మెంట్‌లోకి వచ్చే వారిని సంపూర్ణంగా నిరోధిస్తామని తెలియచేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః అర్బనైజేషన్ జరుగుతున్నటువంటి ఈ సందర్భంలో ఈ విషయంలో కొంత శ్రద్ధ తీసుకోవలసిన అవసరమున్నది. శానిటేషన్ తదితర తీవ్ర సమస్యలున్నాయి. ఇప్పటికీ దాదాపు 30మంది స్వంత జిల్లాలలో పనిచేస్తున్నారు. ఆ విధంగా నిబంధనలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నవారిని వెనక్కి ఎప్పుడు పంపిస్తారు? ప్రమోషన్ల విషయంలో పెండింగ్ డెసిషన్ ఆఫ్ ది కోర్టు అనేది చాలా డిపార్ట్‌మెంట్స్‌లో చేస్తున్నాము. ఎప్పుడో కోర్టు జడ్జిమెంట్ ఇస్తుంది. అప్పటివరకూ ప్రమోషన్‌కు అర్హులైన వారు ప్రమోషన్ రాకుండానే రిటైర్ అయిపోతున్నారు. వాళ్లకు కనీసం కమీషనర్ అయ్యామనే జాబ్ శాటిస్‌ఫాక్షన్ లేకుండా పోతుంది. అడ్‌హాక్ ప్రమోషన్ ఇవ్వడమనేది ఆనవాయితీగానే

వస్తున్నది. అందుకని వారికి ప్రమోషన్ ఇవ్వడానికి ఎప్పుడు చర్యలు తీసుకుంటారని మంత్రిగారిని అడుగుతున్నాను.

అధ్యక్షా, అదే విధంగా, జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో గల మునిసిపల్ కార్పొరేషన్లలో కమీషనర్ క్యాటగిరీని కేడర్ క్యాటగిరీ క్రింద మార్చి ఐఏఎస్ అధికారులను నియమించడానికి తగు చర్యలు తీసుకుంటారా అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : మునిసిపాలిటీలలో నేటివ్ డిస్ట్రిక్ట్స్‌లో పనిచేస్తున్నవారి సంఖ్య 30 అని చెప్పాము. కానీ ఇందులో గ్రేడ్ 2 క్యాటగిరీలో పనిచేస్తున్నవారికి నేటివ్ డిస్ట్రిక్ట్స్ లో పనిచేయడం కోసం రిలాక్సేషన్ ఉన్నది. గ్రేడ్ 1, ఆపైన క్యాటగిరీలో ఉన్నవారికి నేటివ్ డిస్ట్రిక్ట్స్‌లో పనిచేయడానికి వీలు లేదు. మిగతా అన్ని శాఖలలో ఏ విధంగా ఉన్నదో ఆ విధంగానే సర్వీసు నిబంధనలు ఉన్నాయి. అయితే, గ్రేడ్ 1, ఆ పైన వారిని చూసినట్లయితే నలుగురు మాత్రమే మునిసిపాలిటీలలో పనిచేస్తున్నారు. వేకెన్సీలు అధికంగా ఉన్నాయి కాబట్టి, విధిలేని పరిస్థితులల్లో ఈ విధమైన కార్యక్రమం చేయవలసి వస్తున్నది. రిక్రూట్‌మెంట్ జరిగి, పోస్టులు భర్తీ చేసిన వెంటనే వారిని నేటివ్ డిస్ట్రిక్ట్స్‌నుండి బయటకు పంపించడం జరుగుతుంది.

ప్రభుత్వం తరపునుండి ఐఏఎస్ అధికారులను వేయమని అడగడం జరిగింది. అయితే, పైనుండి అధికారుల లభ్యత బట్టి తప్పకుండా అడ్జస్ట్ చేస్తామని చెప్పారు. ప్రమోషన్లకు సంబంధించి కోర్టు ఫర్‌దర్ ఆర్డర్స్ వచ్చేదాకా సీనియారిటీ లిస్ట్‌ను పెండింగ్ పెట్టమని చెప్పడం జరిగింది. అందుకని ప్రస్తుతానికి, మునిసిపాలిటీలకు ఇన్‌ఛార్జీలను పెట్టడం జరిగింది.

ఉ. 11.40

ఈ విషయం గత సంవత్సరం నుంచి కోర్టులో పెండింగ్‌లో ఉంది. త్వరలోనే దీనిపై స్పష్టమైన ఆదేశాలు వచ్చినట్లయితే, తదనుగుణంగా ఒక ఐ.ఎ.యస్ అధికారిని కార్పోరేషన్ లో నియమించాలనే దిశగా ఖచ్చితంగా ప్రభుత్వం ఆలోచిస్తుంది. ప్రమోషన్ల విషయంలో కార్పోరేషన్‌కి మీరు చెప్పిన సూచన మాదిరిగానే ప్రభుత్వ ఆలోచన కూడా ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు : (మైకు లేకుండా ) అధ్యక్షా, మంత్రిగారిని ఈ విషయంలో కోర్టులో అడ్వాన్సు పిటిషన్ వేయించమనండి.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, తప్పకుండా చేయిస్తాము.

**ఇందిర జలప్రభ పథకం**

ప్రశ్న నెం.5873 (138)

సర్వశ్రీ శ్రీ జూపూడి ప్రభాకర రావు, నారదాసు లక్ష్మణరావు, పొంగులేటి సుధాకర రెడ్డి ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) దళితులు, గిరిజనుల అభివృద్ధి కోసం ఉద్దేశించిన ఇందిర జలప్రభ పథకం అమలు పురోగతి చాలా నెమ్మదిగా వున్న విషయం వాస్తవమేనా;

ఆ) భూగర్భ జలాల కోసం సర్వే కేవలం 22 శాతం మాత్రమే పూర్తిచేసిన విషయం వాస్తవమేనా;

ఇ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి;

ఈ) సదరు పథకం క్రింద సాగు క్రిందకు తెచ్చే భూ విస్తీర్ణంతోపాటు గుర్తించిన ప్రాంతాలలో త్రవ్వాల్సిన
బోరు బావుల సంఖ్య ఖర్చు చేసిన మొత్తమెంత;

ఉ) ఈ విషయంలో ఎస్.సి., ఎస్.టి., బి.సి. కులాలకు విద్యుత్తును సరఫరా చేయడంలో ఏదైనా స్లాబ్ విధానాన్ని అనుమతించడమైందా?

**సమాధానం**

గౌరవనీయ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు)

అ) లేదండీ.

ఆ, ఇ) ఇందిర జలప్రభ 2013, డిశంబర్‌కు ముందే పూర్తిచేసే రెండు సంవత్సరాల ప్రాజెక్టుగా వున్నది.

ఈ రోజు వరకు 4.10 లక్షల ఎకరాలలో భూగర్భ జల సర్వే పనిని అప్పగించడమయింది. 5333

పాయింట్లను గుర్తించడమయింది. దాదాపు 17,000 ఎకరాలకు సాగునీటిని అందిస్తూ ఇప్పటికే 1500

బోరు బావులను త్రవ్వడమయింది.

ఈ) ఈ పథకం క్రింద 10 లక్షల ఎకరాల విస్తీర్ణం గల భూమికి వర్తింపచేస్తూ దాదాపు 71,232

బోరుబావులు/బహిరంగ బావులు/గొట్టం బావులను తాత్కాలికంగా గుర్తించి, రూ.1838 కోట్ల మొత్తాన్ని

ఖర్చు చేయాలని ప్రతిపాదించడమయింది.

ఉ) ప్రస్తుతం అటువంటి స్లాబ్ విధానం ఏదీ లేదు.

శ్రీ జూపూడి ప్రభాకరరావు ( నామినేటెడ్ ) : అధ్యక్షా, మంత్రిగారు తమ సమాధానంలో ప్రభుత్వం దాదాపు పది లక్షల ఎకరాలకు ఎవరైతే ఎస్.సి., ఎస్.టి. భూములు కలిగి ఉన్నారో వారికి బోర్లు వేసి మోటార్లు బిగించి వ్యవసాయానికి అనుగుణమైన ఒక విధానాన్ని తీసుకురావాలని తమ ప్రయత్నమని చెప్పారు. కానీ ఈ రోజు వరకూ 22 శాతం పని మాత్రమే చేసినట్లుగా కనపడుతుంది. మిగిలిన పని ఎపుడు చేస్తారో తెలుపవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. భూగర్భ జలాల కోసం సర్వే కూడా జరుగుతుంది. అసలు వీళ్లకు కేటాయించిన భూములలో నీరు లేదనేది ఒక విషయం. నీరు లేకపోతే మీరు బోర్లు వేసి ప్రయోజనం ఏమిటి? మీరు నీరు లేకపోయినా బోర్లు వేయడం వల్ల వారికి ఏమైనా ఉపయోగం ఉంటుందా? వేసినటువంటి బోర్లకు మోటర్లు బిగించే బాధ్యతను ఎవరికిచ్చారో తెలియలేదు. ఎస్.సి., ఎస్.టి.ల వారికి సంబంధించి దాదాపు రూ. 1838 కోట్ల రూపాయల నిధులను ఖర్చు పెడుతున్నారు కాబట్టి మేము ఒక అంశాన్ని మంత్రిగారికి చెప్పేదేమంటే ఎస్.సి., ఎస్.టి. ఎంటర్‌ప్రెన్యూర్స్ ఎవరైనా ఉంటే బోర్లు గానీ, మోటర్లు గానీ వారికే యిచ్చి ఆ యా సామాజిక వర్గాలకు చెందిన వారిని మీరు ముందుకు తీసుకువచ్చే అవకాశం ఉందా లేకపోతే యిక్కడ కూడా కిర్లోస్కర్, ఉషా మోటర్స్ లాంటి సంస్థలకు చేస్తే ఉపయోగం ఉంటుందా అనేది తెలియజేయవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

MR. CHAIRMAN : Mr. Sudhakar Reddy, your name is there.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేసే అనేక మంచి కార్యక్రమాలలో ఇది ఒకటి. పది లక్షల ఎకరాల విస్తీర్ణం సాగులోకి తెచ్చి దళితులకు, గిరిజనుల అభివృద్ధి కోసం ఉద్దేశింపబడిన ఈ పథకాన్ని మా జిల్లాలో చంద్రగొండ మండలంలో మొదలు పెట్టడం జరిగింది. ఈ సర్వే ఆలస్యం అవుతుంటే దానిని

త్వరితగతిన పూర్తి చేసి, మంత్రిగారు చెప్పిన విధంగా 2013, డిశంబర్‌కు ముందే ఇందిర జలప్రభ ప్రాజెక్టును పూర్తి చేయడానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. రెండవ విషయం, మన రాష్ట్రంలో చాలా మంది పేద రైతులు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కాబట్టి అవకాశం ఉంటే ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఆ పేద రైతులకు ఉచిత విద్యుత్తు సౌకర్యాన్ని కల్పించడానికి పరిశీలించవలసిందిగా గౌరవ మంత్రిగారిని తమ ద్వారా కోరుతున్నాను. ఈ మంచి పథకాన్ని ప్రవేశపెట్టిన మన రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ, ఈ పథకంలో ఎటువంటి అవకతవకలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలసిందిగా కూడా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు : అధ్యక్షా, ఇందిర జలప్రభ కార్యక్రమం అనేది దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టలేదు. గౌరవ ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో మన రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. పది లక్షల ఎకరాల ఎస్.సి., ఎస్.టి. లకు చెందిన బీడు భూములను సేద్యంలోకి తేవాలనేది ఈ పథకం యొక్క కాన్సెప్ట్. ఈ కార్యక్రమాన్ని వేగవంతంగా చేస్తాము. ఈ పథకం ప్రారంభంలో కొంతమంది జియాలజిస్టులను, మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవడానికి కొంచెం సమయం పట్టింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు పనులు వేగంగానే జరుగుతున్నాయి. మేము అనుకున్న ప్రకారం దానిని పూర్తి చేసి పూర్తి వినియోగంలోకి తెస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకరరావు మాట్లాడుతూ, వాటర్ లేకపోతే బోర్లు వేసి ఏమి ప్రయోజనం అని ప్రశ్నించారు. బోర్లు మాత్రమే వేయడం కాదు. బోర్లు గానీ ఏదైనా లిఫ్టు ఇరిగేషన్ గానీ, చిన్న చిన్న బావులు, చిన్నచిన్న కాలువలు నిర్మించి, వాటర్ స్ట్రక్చర్స్ నిర్మించాలనేది ఈ కార్యక్రమంలో ఒక భాగం. మేజర్‌గా బోర్లు ఉంటాయి. మిగతా ప్రత్యామ్నాయాలను కూడా మేము ఏర్పాటు చేసుకుంటామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. మోటార్లు కొనుగోలు విషయంలో ఎస్.సి., ఎస్.టి. వారికి అవకాశం ఉంటుందా అని సభ్యులు అడిగారు. బహుశా అది కష్టం. ఎందుకంటే మోటర్లు అనేవి పెద్ద కంపెనీలు మాత్రమే తయారు చేస్తూ ఉంటాయి. ఈ విషయంలో కొన్ని కోర్టు కేసులుండడం వల్ల మోటర్ల కొనుగోలుకై టెండర్ల ప్రక్రియ కూడా యింకా పూర్తి కాలేదు. కొంచెం ఆలస్యం అయిన మాట వాస్తవం. గతంలో మాన్యుఫాక్చరర్లను ప్రత్యక్షంగా ఇన్‌వాల్వ్ చేయాలనేది మా ఉద్దేశ్యం. గౌరవ సభ్యులు యిచ్చిన సూచనను మేము పరిశీలిస్తాము. బహుశా ప్రాక్టికల్‌గా అది కొంచెం కష్టతరమవుతుంది. తప్పకుండా ఈ విషయంలో మా అధికారులతో సానుకూలంగా చర్చిస్తానని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి గారు చెప్పిన విషయం, నాకు తెలిసినంతవరకూ, ఇందిర జలప్రభ పథకంలో ఉన్న వారు కూడా రైతులే కాబట్టి ఆ ఉచిత విద్యుత్తు పథకం అనేది వీరికి కూడా అప్లై అవుతుంది. మనం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏ విధంగా ఉచిత విద్యుత్తును అందిస్తుందో అదే విధంగా ఇందిర జలప్రభ పథకంలో ఉన్నటువంటి రైతులకు కూడా అదే పథకాన్ని ఎక్స్‌టెండ్ చేయబడుతుందనేది తమ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, ఒక్క విషయం, ఇది చాలా ఇంపార్టెంట్.

MR. CHAIRMAN : Mr. Prabhakar Rao, I have already given two supplementaries to you.

శ్రీ జూపూడి ప్రభాకర రావు : అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ వాటర్ స్ట్రక్చర్స్, మొదలైనవి వాడతామని చెప్పారు. కానీ మేజర్‌గా నేను అడుగుతున్నది ఏమంటే నేను దళిత కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని, వ్యవసాయ కార్మికులుగా ఉన్నటువంటి కుటుంబం మాది. ఒక ఎకరా, రెండు ఎకరాలు భూమి ఉన్నటువంటి దళితులు యొక్క భూములు బీడు భూములుగా మారిపోయిన సమయంలో ఈ ఇందిర జల ప్రభ అని పిలవబడే ఈ పథకం ఒక అద్భుతమైన పథకం. అయితే దీనిని మనం ఇంప్లిమెంటేషన్ చేసే క్రమంలో బోర్లు వేస్తున్నామని మంత్రిగారు చెబుతున్నారు. ఈ బోర్లకు మోటర్లని ఫిక్స్ చేయడం కోసం కొన్ని స్టాండర్డ్స్ వాడుతామంటున్నారు. నేనేమి అడుగుతున్నానంటే, ఎస్.సి., ఎస్.టి.లు ఇంజనీరింగు విద్యనభ్యసించి ఈ అసెంబ్లింగ్ యూనిట్స్ పెట్టుకుని ఈ మోటార్లు తయారు చేసుకునే కంపెనీలు నడుపుతున్నారు. నేను మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్‌లో పదిహేడు సంవత్సరాలు పనిచేశాను. ఐఎస్ఐ మార్కు ఉన్న మోటార్లను తీసుకోండి. అటువంటి ఐఎస్ఐ మార్కు ఉన్నటువంటి వారు ఉన్నారు. నేను మీ ద్వారా అడిగేదేమంటే, వీళ్లకు ఒక అవకాశం మనం ఎందుకు యివ్వకూడదు. స్టాండర్డ్స్ కోసం చూస్తూ మోనోపోలీ ఉన్నటువంటి వారికి ఎక్కడో ఉన్న వారికి యిస్తున్నారు. స్టాండర్డ్స్ చూసేటట్లయితే ఈ బలహీనవర్గాలు ఏ విధంగా పైకి వస్తాయి? ఈ వర్గాలను పైకి తీసుకురావడమే ఈ ఇందిర జల ప్రభ పథకం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. Why don't you give leverage to the people? You have to maintain the standards.

శ్రీ డి. మాణిక్య వర ప్రసాద రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకర రావు అడిగినట్లుగా ఆ మోటార్లపై ఐఎస్ఐ మార్కు ఉంటే ఆ విషయం మేము పరిశీలిస్తాము. వాటి యొక్క స్టాండర్డ్స్ విషయంలో మేము కాంప్రమైజ్ కాదలచుకోలేదు. ప్రొసీజర్ విషయంలో నేను వారియొక్క అభిప్రాయాలు తీసుకుని పాజిబులిటీస్ ఉన్నంతవరకూ వారిని ఇన్‌వాల్వ్ చేయడానికి ప్రయత్నిస్తాను.

MR. CHAIRMAN: Question No.6169 (139) postponed at the request of the Member. Now, Question No.6284 (140)

## మూఢ నమ్మకాల నిర్మూలన

ప్రశ్న నెం. 6284 (140)

సర్వశ్రీ లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ కందుల, కనుకుల జనార్ధన్ రెడ్డి, పొంగులేటి సుధాకర రెడ్డి, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన హోం శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గుప్త నిధుల కోసం మంత్ర విద్యలు ప్రయోగించిన సంఘటనలలో అనేక మందిపై దాడిచేసి, చంపేశారన్న

విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే, ఆ నిందితులపై తీసుకున్న చర్య ఏమిటి; అట్టి మూఢ విశ్వాసాలను, నమ్మకాలను, సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి తీసుకున్న చర్యలేమిటి;

ఇ) ఈ సంఘటనలలో బలి అయిన అమాయకులకు పునరావాసం కల్పించే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా?

## సమాధానం

గౌరవనీయ హోం శాఖ మంత్రిగారు (శ్రీమతి పి. సబిత)

అ) అవునండీ.

ఆ) అట్టి మూఢ నమ్మకాలను, సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి చర్యలు తీసుకోవడమవుతున్నది.

i) అట్టి కేసులను గురించి సమాచారం అందినపుడు వెంటనే రిజిస్టరు చేసి, క్షుణ్ణంగా దర్యాప్తు జరపడమయింది.

ii) నిందితులను వెంటనే అరెస్టు చేసి, వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపడమయింది.

iii) గ్రామాలలో సమావేశాలను నిర్వహిస్తూ ప్రజలలో అవగాహన కల్పించడమయింది. నేరాలు ఎక్కువగా

జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలలోని అధికారులను కూడ చైతన్యవంతులను చేయడమయింది.

iv) బీట్లను నిర్వహించడమయింది.

v) అపరాధులపై హిస్టరీ షీట్లను ప్రారంభించి, వారిపై నిఘా ఉంచడమవుతున్నది.

ఇ) లేదండీ.

ఉ 11.50

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః గుప్త నిధులను తవ్వడంలో జరుగుతున్న చర్యలను నిరోధించడానికి మనం తీసుకున్న కార్యక్రమాలేమిటి? రెండవది మంత్ర విద్యల గురించి. ఇవి సాధారణంగా జరుగుతున్న విషయమే. మేడం చెబుతున్న సమాధానం స్పష్టంగా ఉన్నప్పటికీ ఇలాంటి సంఘటనలు జరిగినపుడు మాత్రమే కార్యక్రమం చేబడుతున్నాము. ఈ తరహా సంఘటనలు జరిగినపుడు ప్రసార మాధ్యమాల్లో చాలా అద్భుతంగా రావడం, ప్రజలంతా చర్చించుకోవడం, ఆ సమయంలో మనం కూడా స్పందిస్తున్నాము. అయితే ప్రజల్ని చైతన్యవంతం చేయడానికి, దీనిని పూర్తిగా నిర్మూలించడానికి, ఈ రకమైన సంఘటనలు నిరోధించడానికి, నిరంతర, నిర్విరామ ప్రచార కార్యక్రమం అవసరమనే భావనను ప్రభుత్వం ఎప్పుడైనా తీసుకుందా? ఈ విషయంలో ఏ రకమైన ఆలోచన చేస్తోంది?

శ్రీ చేరుపల్లి సీతారాములు ః మా నల్గొండ జిల్లాలో కూడా ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి.

మిస్టర్ చైర్మన్ ః మీ నల్గొండ జిల్లాలోనే కాదు రాష్ట్రంలో అంతా ఉంది. దేశమంతా కూడా ఉంది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః అధ్యక్షా, ఈ గుప్త నిధుల కోసం మంత్ర విద్యలనేది గౌరవ మంత్రిగారి సమాధానంలో వివరాలు ఉన్నప్పటికీ, సోదరులు మనవి చేసినట్లు మనం 21వ శతాబ్దంలో ఉన్నప్పటికీ గతంలో శవపూజలు, శవాల మీద పూజలు చేసిన సంఘటనలు చాలా చూశాము. చాలామంది రాజకీయ నాయకులు కూడా ఆ విధంగా చేసినటువంటి పరిస్థితి ఉంది. ఈ ఎం.ఎల్.ఏ క్వార్టర్‌లో కూడా తిరుగుతుంటారు. అలాంటివి కూడా లేకుండా కనీసం పెద్దల సభ కాబట్టి, ఏ సభలో అయినా హోం మంత్రిగారు దీనిపై కఠిన చర్యలు తీసుకుని, అవేర్‌నెస్ తీసుకువచ్చి, గుప్తనిధులంటే ఈజీ మనీ అని గ్రామాలలో వాటికి అలవాటు పడే పరిస్థితి వాస్తవం. వీటి నిరోధానికి చట్టానికి ఇంకా పదును పెట్టి, కఠినమైన శిక్షలు వేసే విధంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందా అని మీ ద్వారా హోం మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ( అసెంబ్లీ ) ః అధ్యక్షా, మంత్రిగారు సాధారణమైన సమాధానం ఇచ్చారు. పోలీసు, రెవెన్యూ యంత్రాంగం ప్రతీ గ్రామంలో ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాల్సిన అవసరం ఉంది. చైతన్యం చేస్తున్నామని మంత్రిగారు చెప్పారు కానీ ఎక్కడా కూడా చేస్తున్న ఆధారాలు లేదు. మా జిల్లాలోని కైతాపురం గ్రామంలో మంత్రాలు చేశారనే కారణంతో ఇద్దర్ని సజీవ దహనం చేస్తే కేసులు పెట్టడానికి ఆరు నెలల సమయం పట్టింది. అరెస్టు చేయడానికి చాలాకాలం పట్టింది. చాలా అన్యాయం జరుగుతోంది. జరుగుతున్న సంఘటనలు మాత్రం సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉంది. పోలీసు వైపు నుంచి గానీ, రెవెన్యూ వైపు నుంచి గానీ సక్రమమైన చర్యలు లేవు. ఎన్ని సంఘటనలు జరిగాయి, ఎన్ని విచారణ చేశారనే దానిపై వివరంగా సమాధానం చెప్పాలని తమరి ద్వారా కోరుతున్నాను.

డాక్టర్ ఎం.గేయానంద్ ( కడప, అనంతపూర్, కర్నూలు )ః అధ్యక్షా, జన విజ్ఞాన వేదికలాంటి సంస్థలు, అనేక హేతువాద సంఘాలు కూడా ఈ విషయంలో చాలా కృషి చేస్తున్నాయి. వాళ్ళందర్నీ సమన్వయ పరచి రాష్ట్ర వ్యాప్తంగా ఒక కమిటీని ఏర్పాటుచేసి వారి ద్వారా ప్రచార కార్యక్రమాలు చేయడానికి ప్రభుత్వం ఏవైనా చర్యలు తీసుకుంటుందా అని మీ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్ ః మీరేమో జనవిజ్ఞాన వేదిక అంటున్నారు. రాజమండ్రివారు ప్రశ్న వేశారు. కందుకూరి వీరేశలింగం పంతులుగారు ఇది ప్రారంభించారని పాలడుగు వెంకటరావుగారు చెప్పారు.

డాక్టర్ ఎం.గేయానంద్ ః జనవిజ్ఞానవేదిక ప్రధానంగా చేస్తోంది.

శ్రీ పాలడుగు వెంకటరావు ( అసెంబ్లీ ) ః మంత్రిగారిదే బాధ్యత అంటూ మనం ప్రశ్న వేసి పోలీసును, రెవెన్యూను ఇన్‌వాల్వ్ చేయమని అడుగుతున్నాము. వారు కూడా అదే చెప్పారు. ప్రజలు, ప్రజా ప్రతినిధులుగా ఒక సాధువు దగ్గర మనం వెళ్ళి చేయి చూపించుకుని నేను మంత్రిని అవుతానా? లేదా? నాకేదైనా గౌరవ పదవి దక్కుతుందా? లేదా? నా గతి ఏమిటి? అని ఎంతమంది బాబాలను అడుగుతున్నారు?

(ప్రతిపక్ష సభ్యుల నుండి హర్షధ్వానాలు)

డాక్టర్ ఎం.గేయానంద్ ః కాళేశ్వర్ బాబా రు.700 కోట్లు సార్.

శ్రీ పాలడుగు వెంకటరావు ః నేను పేర్లు తీసుకోవడంలేదు. ఇది ప్రజా ప్రతినిధులయొక్క బాధ్యత, ప్రజా నాయకుల యొక్క బాధ్యత. మనం పొద్దున లేచిన దగ్గర నుంచి సాయంత్రందాకా మూఢనమ్మకాలతో ఈ దేశాన్ని నడుపుతూ పోలీసులను అంటే వారేమి చేస్తారు? వారికేమి సంబంధం? పోలీసులు, అధికారులు కూడా సాధువుల దగ్గరకే పోతారు.

(ట్రెజరీ బెంజెస్ నుండి నవ్వులు)

ముఖ్యంగా రాజకీయనాయకులు ఎందుకూ పనికిరాని బాబా దగ్గరకెళ్ళి కూర్చుంటారు. రాజకీయనాయకులకు ఎందుకు సిగ్గేయడం లేదో నాకర్థం కావడం లేదు. ఇలాంటి విషయాలలో మనం ప్రజల తరపున బాధ్యత తీసుకోవాలి తప్ప పోలీసులను అనడం న్యాయం కాదు.

ఛైర్మన్‌గా మీకు ఉన్న వేల్యూ ఏంటంటే మొత్తం ఆంధ్ర రాష్ట్రానికి ప్రతినిధి. అలాంటి మీరు పుటుక్కున ఒక బాబా పక్కన నుంచున్నారంటే మరుసటి రోజు పొద్దున్నే ఆ బాబా మార్కెట్ పెరిగిపోతుంది. మనం ఎవరి దగ్గర నుంచోవాలి, ఎవరి దగ్గరకెళ్ళాలనేది ఆలోచించుకోవాలి. అంతేగానీ పోలీసులకు, రెవెన్యూకు సంబంధం లేదనేది నేను మనవి చేస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః నరబలులు కూడా ఎక్కువవుతున్నాయి.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, హత్యలు జరుగుతున్నాయి. మూఢ నమ్మకాలే కాదు నరబలులు కూడా ఎక్కువైపోయాయి.

శ్రీ కనుకుల జనార్థన్ రెడ్డి ( నామినేటెడ్ ) ః అధ్యక్షా, వెనుకబడిన జిల్లాలు ప్రాంతాలలో ఎలా ఉంటారనే విషయం మీకు తెలుసు. మహబూబ్‌నగర్, కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మంలలో గానీ నరబలులు ఎక్కువగా జరుగుతున్నాయి. మహబూబ్‌నగర్‌లో ఒక తల్లి పిల్లవాడిని బలిచేసిన సంఘటనలు ఉన్నాయి. వీటన్నింటినీ చైతన్యం చేసి ప్రజలలో అవేర్‌నెస్ తీసుకురాకపోతే పరిస్థితి చాలా ఘోరంగా తయారవుతుంది. నిన్నగాక మొన్న నౌబత్‌పహాడ్‌లో కూడా గుప్త నిధుల గురించి తవ్వకం జరుగుతోదని పేపర్లో వచ్చింది. ఈ విషయంలో ఇంకా గట్టిగా చర్యలు తీసుకోవాలని, సత్వరమే శిక్షలు అమలుచేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః అధ్యక్షా, నమ్మకం వేరు, మూఢ నమ్మకం వేరు. ఇక్కడ జరుగుతున్న కార్యక్రమానికి ఖచ్చితంగా పోలీసు శాఖకు, రెవెన్యూ శాఖకు బాధ్యత ఉంది. ఏ రకమైన

స్ట్రాటజీతో వెళతామనే దానిమీద మనకు స్పష్టమైన అవగాహన ఉండాలి. జనరల్‌గా ఉండే సమస్య, ప్రపంచ వ్యాప్తంగా ఉండే సమస్యను గురించి పరిష్కరించే దిశగా ఆలోచించేది ఒకటి. ఒక సంఘటన జరిగినపుడు, ఆ సంఘటన గురించి ప్రభుత్వం స్పందించి ఏం చేస్తుందనే దానిమీద స్పష్టమైన అవగాహన మనకు ఉండాలి. ఇలాంటి సంఘటనలు జరుగుతున్నపుడు నిరోధించడానికి మనమేం చేయాలి? దీర్ఘ కాలికంగా ప్రచారం చేయడానికి మనమేం చేయాలి? స్వల్పకాలిక కార్యక్రమాలేమిటి? దీర్ఘకాలిక కార్యక్రమాలేమిటి? అనే స్పష్టత లేకపోతే ఇవాళ బాల బాలికలందరూ అనవసరంగా చనిపోయే పరిస్థితి ఉంది.

శ్రీమతి పి.సబిత : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈరోజు గుప్తనిధుల గురించి ప్రశ్న వేశారు. కొంతమంది సభ్యులు బాణామతి గురించి కూడా అడగడం జరిగింది. గుప్తనిధుల తవ్వకాలు నాలుగు ప్రాంతాలలో జరిగినట్లు పోలీసు అధికారుల దృష్టికి రావడం జరిగింది. అందులో ఆదిలాబాద్ జిల్లాలో రెండు చోట్ల, వరంగల్, మెదక్ జిల్లాలలో ఒక్కొక్క ప్రాంతంలోనూ గుప్తనిధుల తవ్వకాలు జరిగాయి. దీనికి సంబంధించి ప్రభుత్వం కూడా చాలా తీవ్రంగానే పరిగణిస్తుంది. ఇలాంటివి జరిగినపుడు ఏయే ప్రాంతాలలో జరిగితే ఆయా ప్రాంతాలలోని ప్రజలకు కూడా అవగాహన పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నం చేయడం కూడా జరుగుతుంది. గత మూడు సంవత్సరాలలో గుప్త నిధుల విషయంలో ఐదుగురు వ్యక్తులు చంపబడ్డారు. ఆ కేసులలో కూడా వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుంది. నాన్‌బెయిలబుల్ సెక్షన్‌లు పెట్టి ఇప్పటివరకు దాదాపు ఇరవై రెండు మందిని అరెస్ట్ చేయగా, వాటిని సత్వరంగా పరిష్కరించాలని కింది వరకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. పోలీసు డిపార్టుమెంట్‌కు సంబంధించిగానీ, రెవెన్యూ డిపార్టుమెంట్‌కు సంబంధించిగానీ ఇలాంటివి జరుగుతున్నపుడు ముందు ప్రజలలో అవగాహన తీసుకురావల్సిన అవసరం ఉందనేది గమనించినాము కాబట్టి ఆ ప్రయత్నం చేస్తున్నాము. ముఖ్యంగా ఇవి ఎక్కడ ఎక్కువగా జరుగుతున్నాయో అక్కడ అలర్ట్‌గా ఉండడం, అక్కడ ఉన్న అధికారులలోనూ, ప్రజలలోనూ అవేర్‌నెస్ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ఎవరైతే ఇలాంటివాటికి పాల్పడుతున్నారో వాళ్ళమీద నిఘా పెంచడం కూడా జరుగుతోంది. తరచుగా ఇలాంటివి ఎంకరేజ్ చేస్తున్న వారి మీద హిస్టరీ షీట్‌లు కూడా తెరవడం జరుగుతుంది. ఆ ప్రాంతాలలో కూడా తరచూ తనిఖీ చేయడం, నిఘా పెట్టడం కూడా జరుగుతోంది.

మ.12.00

అధ్యక్షా, ఏ ప్రాంతంలో అయితే ఎక్కువగా దురాచారాలు జరుగుతున్నాయో, అక్కడ అవేర్‌నెస్‌ను తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నాము. ముఖ్యంగా గుప్త నిధులకు సంబంధించి ఇటువంటి దురాచారాలు జరగకుండా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నాము. అంతేగాకుండా, మనం నాగరిక

ప్రపంచంలో ఉంటున్నా, ఎంత చదువుకుంటున్నా కూడా ప్రధానంగా గ్రామాలలో ఈ మూఢాచారాలు, మూఢ నమ్మకాలను ఎక్కువగా చూస్తున్నాము. వీటికి సంబంధించి రెవెన్యూ డిపార్టుమెంటుతో కూడా కో-ఆర్డినేట్ చేసుకుని, వారిలో అవేర్‌నెస్‌ను తీసుకువచ్చి, వాటి నుండి ప్రజలను బయటకు తెచ్చే ప్రయత్నాలను చేద్దాము. దీనిని మనమందరం కూడా ఒక బాధ్యతగా చేయవలసిన అవసరం ఉంది. అంతేగాకుండా ఈ అంశాన్ని అందరూ గమనించవలసిన అవసరం కూడా ఉంది.

MR. CHAIRMAN: Working Lunch is organized at 1 p.m. for the Members and the Media brothers. Now, tea break for 15 minutes.

(The House then adjourned at 12.02 p.m. for 15 minutes Tea Break)

*మ.12.20*

(THE HOUSE REASSEMBLED AFTER TEA-BREAK AT 12.37 P.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

మిస్టర్ ఛైర్మన్: జెల్లి విల్సన్ గారూ, స్పెషల్ మెన్షన్.

## స్పెషల్ మెన్షన్:

*శ్రీ జెల్లి. విల్సన్: అధ్యక్షా! రాష్ట్ర వ్యాప్తంగా సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బి.సి వెల్ఫేర్ హాస్టళ్లలో సుమారు 25 లక్షల మంది వంట మేస్త్రీలు, సహాయకులు, వాచ్‌మెన్లు, అందరూ అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు సిస్టంలో పనిచేస్తున్నారు. వీరందరూ 2004వ సంవత్సరం నుంచీ పని చేస్తున్నా కూడా, ఇప్పటి వరకూ వారిని పర్మినెంట్ చేయడం, వారికి సంక్షేమం, రక్షణ లాంటివి ఏమీలేవు. కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ సౌకర్యాలు కూడా లేవు. పైగా ఇటీవలి కాలంలో ఏ విధమైన నోటీసులు లేకుండా కొంత మందిని ఉద్యోగాలనుంచి తొలగిస్తున్నారు. కాబట్టి ఈ విషయాలన్నింటినీ సానుభూతితో పరిశీలించి, వీరందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి సమస్యలను పరిష్కరించే దిశగా ప్రయత్నం చేయాలని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. తమరు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి, వారి సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.*

మిస్టర్ ఛైర్మన్: చంద్రశేఖర్ గారూ, స్పెషల్ మెన్షన్.

*శ్రీ పి.జె. చంద్రశేఖర రావు: అధ్యక్షా! కరువు పీడిత ప్రాంతంగా గుర్తించబడిన నల్గొండ జిల్లా ఎగువ పశ్చిమ ప్రాంతాలకు క్రిష్ణాజలాలను అందించాలనే సుదీర్ఘ పోరాటాల ఫలితంగా, శ్రీశైలం ఎడమ గట్టు సొరంగ పథకాన్ని చేపట్టడం అయింది. జిల్లాలలో వర్షపాతం తక్కువగా ఉండి, కరువు కాటకాలకు గురి అవుతున్న దేవరకొండ, మునిగోడు, నల్గొండ నియోజక వర్గాలకు సాగునీరు అందడం లేదు. ఈ ప్రాంతానికి క్రిష్ణాజలాలను అందించాలని ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన ఫలితంగా, ఏప్రిల్ 2,*

*2005వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి, శ్రీ వై.ఎస్.రాజశేఖర రెడ్డిగారు, శ్రీశైలం ఎడమగట్టు సొరంగ పథకం శంకుస్థాపన సందర్భంగా, డిండి ఎత్తిపోతల పథకం, నక్కల గండి ద్వారా సాగునీరు, త్రాగునీరు అందిస్తామని హామీ ఇచ్చారు. జూలై 7, 2007వ సంవత్సరంలో ఈ పథకం అమలుకు జి.ఒ విడుదల చేసి సుమారు రూ.1 కోటి 30 లక్షలను పరిపాలనా అనుమతికి ఇచ్చారు. ఆరు నెలలలో సర్వే నిర్వహించి, సమగ్ర నివేదిక రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంచడమైనది. ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ.4,200 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు ద్వారా నల్గొండ జిల్లాలో మూడు లక్షల ఎకరాలకు, మహబూబ్‌నగర్ జిల్లాలో 50 వేల ఎకరాలకు సాగు నీరు అందడమే కాకుండా ఫ్లోరోసిస్ బాధితుల గ్రామాలకు, త్రాగునీటి సౌకర్యం కల్పించే అవకాశం ఉన్నటువంటి ఈ నేపథ్యంలో, భారత కమ్యూనిస్టు పార్టీ నల్గొండ జిల్లా సమితి తరపున ఎనిమిది రోజులుగా పాదయాత్ర నిర్వహించి, ఆ మూడు నియోజన వర్గాలకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు ఈ రోజు హైదరాబాదుకు వచ్చి ఈ యొక్క మెమొరాండాన్ని అందించారు. దీని మీద తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి కోరుతున్నాను.*

12.30PM

**స్పెషల్ మెన్షన్ ః**

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ( వరంగల్, ఖమ్మం, నల్గొండ ) ః అధ్యక్షా, హైదారాబాద్, నల్గొండ మరియు ఇతర తెలంగాణ జిల్లాలలో ఉన్న గుట్టలు మరియు గోండ్వానా ఏజెన్సీకి సంబంధించినటువంటివి, నౌబత్ పహాడ్ గుట్టలు కావచ్చు, నల్గొండలో ఉన్నటువంటి గుట్టలు కావచ్చు. ఇలాంటి గుట్టలన్నీ దాదాపు 2 వేల, 3 వేల కోట్ల సంవత్సరాల క్రితం నుండి ఉన్న నాచురల్ జియలాజికల్ ఫార్మేషన్. ఇవన్నీ కూడా మైనింగ్ లీజుల పేరు మీద గుట్టలకు గుట్టలు మాయమై పోతున్నాయి. ఇంతకు ముందే, ఓపెన్ కాస్ట్ పేరు మీద వందలాది, లక్షలాది ఎకరాలు పోయాయి. కరీంనగర్‌లో కొండగట్టు అనే ఊరిలో గుట్ట మీద ఆంజనేయస్వామి గుడి ఉన్నది. దానిని కూడా లీజుకి ఇచ్చారు, అలాగే గుట్టతో సహా దేవుడిని కూడా తీసుకుపోతారు. మనము కర్ణాటకలో కూడా చూసాము. నల్గొండ జిల్లాలో నాంపల్లి దగ్గర రెండు ప్రక్కల చాలా బ్యూటిఫుల్ ఫార్మేషన్ ఉన్నది. బిర్లా మందిర్ దగ్గర ఉన్నటువంటి గుట్టను కూడా చూస్తే దానిలో ఒక చిన్న రాయిని తీసేస్తే, మిగతా బండలన్నీ ఎక్కడ దొర్లి పడతాయో అన్నట్లు ఉంటుంది. అంత చక్కటి ఫార్మేషన్ అక్కడ ఉన్నది. ఇప్పటికే, కర్ణాటకలో దేవాలయం మాయమై ఎంత గొడవ అయిందో మనము చూశాము. అలాగే మా కొండగట్టు ప్రాంతంలోనూ, నల్గొండలోనూ మాయమవుతున్నాయి. రేపు నౌబత్ పహాడ్‌కు కూడా అప్లికేషన్ పెట్టుకోవడం జరుగుతుంది. దయచేసి ఈ 2, 3 వేల కోట్ల సంవత్సరాల నుండి ఉన్నటువంటి గుట్టల ఫార్మేషన్స్‌ని హెరిటేజ్ స్ట్రక్చర్స్‌ని గమనించి, గుర్తించి వాటిని కాపాడటానికి తమరు ప్రభుత్వానికి డైరెక్షన్స్ ఇవ్వాలని మీ ద్వారా స్పెషల్ మెన్షన్ ఇస్తూ, ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(స్పెషల్ మెన్షన్ సమర్పించడమైనది ) .

## PETITIONS

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, రాష్ట్రంలోని బోధనాసుపత్రులలో ఖాళీలుగా ఉన్నటువంటి డైటీషియన్ పోష్టుల భర్తీ కొరకు ఉదయమే నేను మీకు ఒక పిటీషన్ అందజేయడం జరిగింది. మన రాష్ట్రంలో వైద్య విద్యా సంచాలకుల పరిధిలో బోధనాసుపత్రులలో పనిచేస్తున్నటువంటి ఉద్యోగులు రిటైర్డ్ అయి ఖాళీలు ఏర్పడ్డాయి. సుమారు పది సంవత్సరాల నుండి ఖాళీలు భర్తీ చేయడం లేదు. భర్తీ చేయాలంటే, పై అధికారులు క్రిందకు, క్రింది అధికారులు పైకి క్లారిఫికేషన్ పేరుతో కాలయాపన చేస్తున్నటువంటి పరిస్థితి ఉంది. కావున ప్రమోషన్ వచ్చే అర్హతగల ఉద్యోగులు ప్రమోషన్ పొందే అవకాశం కోల్పోతున్నారు. వారికి అన్యాయం జరుగుతోంది. కాబట్టి, సీనియారిటీ ప్రకారం అర్హత గల ఉద్యోగుల లిస్టు తయారు చేసి వైద్య, విద్యా సంచాలకుల పరిధిలో బోధానాసుపత్రులలో ఖాళీలుగా ఉన్నటువంటి డైటీషియన్ పోష్టులను భర్తీ చేయించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

( పిటీషన్ కూడా తమరికి సమర్పించడం జరిగింది )

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, చిన్న సబ్మిషన్, నిన్న అసెంబ్లీ భవనాన్ని illumination చేయడం జరిగింది. దాని ఫంక్షన్ టూరిజమ్ డిపార్ట్‌మెంటు వారు చేయడం, దీనికి ఒక ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది. ఇది అసెంబ్లీకి సంబంధించినటువంటిది. అసెంబ్లీకి illumination చేశారు. కౌన్సిల్‌కి illumination అక్కర లేదు అంటున్నారు. దీనిని అసెంబ్లీ వరకే పరిమితం చేశారు. కౌన్సిల్‌కి కనీసం గుర్తింపు కూడా ఇవ్వలేనటువంటి పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. ప్రతి రోజు కౌన్సిల్‌కు గుర్తింపు లేనటువంటి ఈ విషయాన్ని ఎవరో ఒకరూ ప్రస్తావిస్తూనే ఉన్నారు. ఐనప్పటికి దీని మీద ఏ విధమైనటువంటి స్పందన ఉండేటువంటి పరిస్థితి లేదు.

మిష్టర్ ఛైర్మన్ ః అసెంబ్లీ రోడ్డుకు ఎదురుగా ఉందని పెట్టారనుకుంటాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, ఎక్కడున్నా సరే illumination program అన్నప్పుడు, అసెంబ్లీ, మరియు కౌన్సిల్ రెండిండికి ఇవ్వాలి. వారు ఇన్విటేషన్ ఇచ్చారు. దయచేసి ఈ ఇన్విటేషన్‌ని మీరు చూడండి. ప్రొటోకాల్ ప్రకారం ఏమి observe చేయలేదు. Order of precedence అనేది మనకు ఉంది. కేంద్ర ప్రభుత్వం నిర్దేశాలు, రాష్ట్ర ప్రభుత్వ నిర్దేశాలు ఉన్నాయి, G.O. లు, Protocol Systems

ఉన్నాయి. ఇందులో ఏమి అమలు పరచలేదు. అసెంబ్లీ మరియు కౌన్సిల్ వాటికి హెడ్స్ ఎవరు? Speaker of the Assembly and Chairman of the Council తరువాత Deputy Speaker and Deputy Chairman. వారి పేర్లు ఎక్కడ వేశారు సార్. మన తాలూకు మనుషులను, మనమే అవమానించుకుంటే ఎలా సార్? Leaders of the Opposition పేరును అట్టడుగున వేశారు. తెలుగుదేశం వారి పేర్లను వేయకూడదు అనుకుంటే వేయడం మానేయకపోయారా? మొత్తం అందరి పేర్లు ఎగ్జాష్టు అయిపోయిన తరువాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శ్రీ దాడి వీరభద్ర రావు పేర్లను ఇట్లు తమ విధేయుడు అన్నట్లుగా చివరగా వేశారు. ఒక system, order of precedence ఉంది కదా? దాని ప్రకారంగా ఎందుకు వేయలేదు? మామూలుగా బయట జరిగినటువంటి విషయమైతే నేనేమి మాట్లాడి ఉండే వాడిని కాదు. ఇది అసెంబ్లీ, కౌన్సిల్‌కు సంబంధించినటువంటి విషయం కాబట్టి నేను మాట్లాడుతున్నాను. చట్ట సభల తాలూకు ఇటువంటి విషయాలు మళ్లీ రిపీట్ అవకూడదు. ఈ విధంగా అవమానపడేటువంటి పరిస్థితి రాకూడదు. వారి ఇష్టం వచ్చినట్లు వ్రాసుకోవడం, Order of precedence maintain చేయకపోవడం మంచిది కాదు. ఈ ఇన్విటేషన్ మీకు పంపిస్తున్నాను సార్, ఈ విషయమై ప్రభుత్వానికి explanation call for చేయమని మీ ద్వారా కోరుతున్నాను.

మిష్టర్ ఛైర్మన్ : గౌరవ రోడ్లు, భవనాల శాఖ మంత్రి గారు...

శ్రీ ధర్మాన ప్రసాద రావు ( శ్రీకాకుళం ) : ఇన్విటేషన్ వచ్చిన తరువాత సంబంధిత అధికారులను పిలిచి మందలించడం జరిగింది. పొరపాటున జరిగిందని గుర్తించి ఇకముందు ఇలాంటి పొరపాట్లు జరగ కూడదని అధికారులను మందలించడం జరిగింది. ఆ ఇన్విటేషన్ లాస్ట్ మినెట్ లో వచ్చినటువంటిది. అంతేకాని ఉద్దేశ పూర్వకంగా జరిగింది కాదు. ప్రభుత్వం నుండి మంత్రుల లెవల్ లో తీసుకునేటువంటి నిర్ణయం కాదు. క్రింది లెవల్‌లో జరిగినటువంటి పొరపాటు. వారిని పిలిచి మందలించడం, కోప్పడటం కూడా జరిగింది. మీరు ఏ చర్యలు తీసుకున్నా సరే గాని, వారిని మందలించడం మాత్రం జరిగిందని చెప్పడం జరుగుతోంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రిగారు ఆఖరు నిమిషములో వచ్చింది అనడం మాత్రం కరెక్టు కాదు, ఇన్విటేషన్ అయిన తరువాత డ్రాఫ్టు మంత్రి గారికి చూపిస్తారు. అప్పుడే మంత్రి గారు చర్య తీసుకొని, రీ ప్రింటుకు ఆర్డరు ఇస్తే బాగుండేది. రెక్టిఫికేషన్ చేయకుండా ప్రక్కన పడేయాల్సిన పరిస్థితి వస్తే ఎలా సార్? దయచేసి దీనిని సీరియస్‌గా తీసుకోవాలి. ఎందుచేతనంటే ఎక్కడో ఊర్లో ఉన్నటువంటి పరిస్థితి కాదు. చట్టసభలకు సంబంధించినటువంటి ఫంక్షన్‌లో కనీస ప్రొటోకాల్ కూడా maintain చేయకపోతే ఎలా సార్? Order of precedence ఎందుకండీ?

మిష్టర్ ఛైర్మన్ ః అసెంబ్లీ, కౌన్సిల్ premises లో జరిగే ప్రోగ్రాము ఏదైనా, that should go under the direction of the Speaker of the Assembly and the Chairman of the Council. ఇది మాకు సంబంధమా లేక టూరిజము వారికి సంబంధమా అన్నది అర్థం కావడం లేదు. Whatever it may be, but when it comes to either illumination or lighting within the premises of the Legislature, it concerns with the Legislature Secretariat only, but, not to any other Department.

12.40 p.m.

First of all, that has to be clarified. తర్వాత వేరే విషయం. Whatever may be the function… చార్మినార్‌ను డెకరేట్ చేసుకున్నారు, ఇల్యూమినేట్ చేశారు. సాలార్‌జంగ్ మ్యూజియంను ఇల్యూమినేట్ చేశారు. That is related entirely to the department of the State Government. మా ప్రెమిసెస్‌లో జరిగినపుడు... the premises are very important. Money may be spent by the government. That is a different matter, but that must come under the authority of the both Presiding Officers. That is what I think, subject to correction.

శ్రీ దాడి వీరభద్రరావుః Presiding Officers తాలూకు పరిధిలోకి వస్తుంది సార్.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః ఛైర్మన్ సార్, కౌన్సిల్‌కు సెపరేటుగా ఒక సెక్రటరీని పెడితే బాగుంటుంది. అసెంబ్లీకి, కౌన్సిల్‌కు ఒకరే సెక్రటరీ అయ్యేవరకు ఆయన ఏమైనా అసెంబ్లీ సంగతి ఎక్కువ చూస్తున్నారే తప్ప కౌన్సిల్ సంగతి చూడడం లేదు కాబట్టి మన కౌన్సిల్‌కు సెపరేటుగా ఒక సెక్రటరీని ఏర్పాటు చేస్తే బాగుంటుందని నా అభిప్రాయం .

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, దయచేసి దీని మీద చీఫ్ సెక్రటరీ తాలూకు explanation call for చేయవలసిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN: I will find it out.

SRI DADI VEERABHADRA RAO: Thank you sir.

శ్రీ మహ్మద్ జానిః ఛైర్మన్ సార్, మనకు ఇక్కడ యాక్టింగ్ అడిషనల్ సెక్రటరీ వున్నారు. అవసరమైతే ఆయనని ఇంటికి పంపిస్తారు.

మిస్టర్ ఛైర్మన్ః ఆయన ఎపాయింట్‌మెంటు కూడా రాలేదు. ఆయన ఫైలు కూడా పెండింగులో వుంది.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, మనకు స్టాఫ్ కావాలి కాబట్టి సత్యానందం గారిని ఓయస్‌డి క్రింద తీసుకోవాలని బిఏసిలో నిర్ణయించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు కూడా వున్నారు, ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పడం జరిగింది. రూ.40వేలు గానీ, రూ.50వేలు గానీ difference of salary ఏదైతే వుందో ఆ శాలరీ పే చేయాలని ముఖ్యమంత్రి గారికి ఛైర్మన్ గారు కూడా చెప్పడం జరిగింది. దాన్ని సియం గారు కూడా యాక్సెప్ట్ చేశారు. వారికి రూ.40వేలు ఇద్దామని confirm చేయడం జరిగింది. దాని ప్రకారంగా ఎపాయింట్ చేశామని ఉత్తర్వులు ఇవ్వండని ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గారికి చెప్పారు. ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం, consent ప్రకారం ఛైర్మన్‌గారు ఎపాయింట్‌మెంట్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. ఇచ్చిన తర్వాత వారు జాయిన్ అయ్యారు, ఉద్యోగం చేస్తున్నారు. చేస్తున్నటువంటి పరిస్థితుల్లో రూ.23వేలకే అప్రూవ్ అయిందని ఆర్డర్స్ రావడం జరిగింది. తర్వాత ఛైర్మన్ గారు ఆ విషయాన్ని ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుక రావడం జరిగింది. నేను కూడా ఇక్కడ ముఖ్యమంత్రి గారిని కలిశాను. ఇది మీరు బిఏసిలో నిర్ణయించింది, రూ.40వేలు ఇవ్వాలని మీరే యాక్సెప్ట్ చేశారు, ఛైర్మన్‌గారు దాని ప్రకారం ఆమోదించి ఉత్తర్వులు ఇచ్చారు, దీన్ని ఇప్పుడు డీవియేట్ చేస్తే ఎలా? Difference of pay కాదు, difference of salary రూ.40వేలో, రూ.50వేలో అనుకున్నాం, ఇప్పుడు రూ.23వేలే అనడం కరెక్ట్ కాదు, దీన్ని రివైజ్ చేయండనంటే, అయితే రివైజ్ చేస్తామని కూడా చెప్పడం జరిగింది. దాన్ని రివైజ్ చేయడానికి ఫైల్‌ను రీసర్క్యులేట్ చేయవలసిన అవసరం వుంది. ఆ రీసర్క్యులేషన్‌కు కావలసిన చర్యలు తీసుకోమని నేను ఛైర్మన్‌గారికి ఉత్తరం పెట్టాను. ఎందుకంటే చట్టసభలకు సంబంధించిన, మన తాలూకు ఒక ఫైలు మూడు నెలల పాటు సియం గారి పేషీలో ఉండిపోయింది. దాన్ని ఛైర్మన్‌గారి దృష్టికి తీసుకురావడం జరిగింది. రొటీన్‌గా జరిగే పనులే ఇవన్నీ . మన ఫైల్స్ సియం గారి పేషీలో మూడు నెలలు ఉండిపోయాయంటే ఎలా? సియం గారు అప్రూవ్ చేసిన, agree అయిన ఫైల్స్ ఇవి. అవి కూడా రాకుండా నెగిటివ్ అయిపోతున్నాయి. సియం గారి acceptance కూడా లెక్క చేయకుండా మరి ఏ రకంగా ఫైల్స్ వస్తున్నాయో అర్థం కాని పరిస్థితి. చట్ట సభలను ఇంత నిర్లక్ష్యం చేసే విధానం ప్రభుత్వానికి మంచిది కాదు. ఈ ఫైల్స్ రీసర్క్యులేషన్ చేయడానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా ఛైర్మన్ గారిని కోరుతున్నాను. ఇక్కడ ప్రభుత్వం తరపున మంత్రిగారు కూడా వున్నారు. ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి దీనికి వెంటనే తగినటువంటి ఉత్తర్వులు విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావుః సార్, ఇక్కడ ఎవరైనా వుండవచ్చు, ఇక్కడ ఎవ్వరూ పర్మనెంటు కాదు, కానీ ఇనిస్టిట్యూషన్‌ను వీకెన్ చేసే ఏ చర్యనూ కూడా ప్రభుత్వం అంగీకరించదు. అందులో ప్రొసీజరల్‌గా కొంత డిలే ఉండవచ్చు. లేదా బ్రీఫింగ్ ఇచ్చేటపుడు తప్పు జరిగి వుండవచ్చు., లేదా ఇతర నిబంధనల వల్ల ఏమైనా ఆటంకం వచ్చి వుండవచ్చు గానీ నేను ఆ డీటెయిల్స్‌లోకి పోదలుచుకోలేదు. ఏమి జరిగిందో నాకు తెలియదు గానీ మీ అభిప్రాయాలు ముఖ్యమంత్రిగారికి కమ్యూనికేట్ చేస్తాను. మొదట ముఖ్యమంత్రిగారు ఏ హామీ ఇచ్చారో ఆ హామీ అమలు చేయడానికి ఉన్నటువంటి అవరోధాలు తొలగించ

మని చెప్పడం జరుగుతుంది. ఏదైతే ప్రొటోకాల్ సరిగా పాటించడం లేదో, ఉన్న పద్ధతులను, సాంప్రదాయాలను, ఈ ప్రెమిసెస్‌లో జరిగే కార్యక్రమానికి నిబంధనలు ఏమేరకు అనుమతిస్తున్నాయో ఆ మేరకు చేయడమన్నది తప్పనిసరిగా పాటించాలని మీ ఆదేశాలుగా వారికి తెలియజేయడం జరుగుతుంది. మీరు తదుపరి తీసుకోవలసిన చర్యలు ఏమైనా వుంటే మాకేమీ అభ్యంతరం లేదు. ఇనిస్టిట్యూషన్‌ను వీకెన్ చేయడానికి ప్రభుత్వం అంగీకరించదు. అందులో విధులు నిర్వహిస్తున్న వ్యక్తులు టెంపొరరీ . ఇనిస్టిట్యూషన్‌ను స్ట్రెంగ్తెన్ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎప్పుడూ గౌరవం వుంది. ఆ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి ( స్థానిక సంస్థలు ) ః సార్, డెప్యూటీ ఛైర్మన్‌గారు చెప్పినట్లు మనకు ఇక్కడ సెక్రటరీ లేకపోవడ మన్నది చాలా పెద్ద లోటు. ఎందుకంటే పేపర్స్ మూవ్‌మెంటులో గానీ, అప్రూవల్స్‌లో గానీ, మిగతా విషయాలలో గానీ జాప్యం జరుగుతోంది. ఇది సభ్యులందరి అభిప్రాయం . కౌన్సిల్‌కు సెక్రటరీ సెపరేటుగా లేకపోవడం మూలాన చాలా అకేషన్స్‌లో జాప్యం జరుగుతోందన్నది నిర్వివాదాంశం . కావున వెంటనే సెక్రటరీని ఎపాయింట్ చేయడానికి మీరు ఒక రూలింగ్ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఇది సభ్యులందరి కోరిక .

MR. CHAIRMAN: Now, we will take up the Government Bills.

శ్రీ పాలడుగు వెంకట్రావ్ః సార్, మంత్రిగారు కూడా అనుకూలంగా మాట్లాడారు. మీరు అంత పెద్దలు అక్కడ కూర్చుని.. మరీ ఇంత పెద్దరికమైతే ఎలా సార్? మరీ చిన్నవాళ్లమైపోతున్నాం సార్. మీరింత పెద్ద వాళ్లు, మీరే మమ్ములను కాపాడలేకపోతే ఎలా? మీ మంచితనం ఎక్కువైంది. కొంచెం డోస్ తగ్గిస్తేనే అన్నీ ఆర్డర్‌లోకి వస్తాయి. మాకోసం బిల్డింగ్‌ను ఇల్యూమినేట్ చేయవలసిన అవసరం లేదు. ఈ బిల్డింగు మీద సి.నారాయణరెడ్డిగారు రాసిన పాటలున్నాయి. హైదరాబాదును, దీన్ని పోల్చి ఆయన పాటలు రాశారు. ఇక్కడ ఫలకాలేమీ వుండవు. జూబ్లీహాలును అగౌరపరిస్తే హైదరాబాదును అగౌరపరచినట్లే. సార్, మీ మంచితనం కొంచెం తగ్గించుకోండి, లేకపోతే ఇబ్బందవుతుంది.

MR. CHAIRMAN: Let me see the response of the Government. Then I will make my observation. ఈరోజు ఇక్కడ ప్రస్తావించబడిన విషయాల మీద చర్చించుకుని (మంత్రి నుద్దేశించి) you come with response. గవర్నమెంటు అభిప్రాయం ఏమిటో తెలిసిన తర్వాత నేను చెబితే బాగుంటుందేమో ! As far as possible, we are going with the government. We are sailing together. ముఖ్యమంత్రిగారితో అన్నీ మాట్లాడి – సభ అభిప్రాయాలు ఇలా వున్నాయి, దానికి అనుకూలంగా ఏమి చేస్తే బాగుంటుంది, ఏమి చర్య అవసరమో అది తీసుకుని సభలో చెబితే బాగుంటుంది. మాకు వేరే ఏమీ వుండదు. సామాన్యంగా గవర్నమెంటుది, మాది వేరుగా ఉండదు. సభ ఏర్పాటు అయి

నప్పటి నుంచీ  ఇంత వరకు సభ, గవర్నమెంటు కూడా ఒకే విధంగా పోతున్నాయి.  The House was constituted on 30th March, 2007.  ఆరోజు నుంచి ఈరోజు వరకు సభ అభిప్రాయంతో ప్రభుత్వం, ప్రభుత్వ అభిప్రాయంతో సభ పోతున్నాయి.  వేరే వుండదని నేను అనుకుంటున్నాను.  వేరే వున్నపుడు అది వేరే సంగతి.  కాబట్టి మీరు ఆలోచించుకుని, ముఖ్యమంత్రిగారితో మాట్లాడి, విషయాలేమిటో సభ ముందు వివరిస్తే సరిపోతుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః I will come back to you Sir.  మీ అభిప్రాయాలన్నింటినీ ముఖ్య మంత్రి గారికి కమ్యూనికేట్ చేసి మళ్లీ మీతో మాట్లాడడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN:  Leave the matter at that. ఎక్కువ లాగొద్దు. Now, Item No. II of the Agenda.

**PAPERS LAID**

1. A copy of the Annual Accounts and Audit Report of the Andhra Pradesh State Road Transport Corporation for the year 2009-2010, as required under Section 33 (4) of the Road Transport Corporation Act, 1950.
2. A copy in each of the 49th and 50th Annual Administration Reports of the Andhra Pradesh State Road Transport Corporation for the years 2008-2009 and 2009-2010, as required under Section 33 (4) of the Road Transport Corporation Act, 1950.

శ్రీ డి.శ్రీనివాస్  ( అసెంబ్లీ ) ః  ఛైర్మన్ సార్, అంతా వింటూ బాధపడుతున్నాను.  ఇల్యూమినేషన్ చేస్తామని చెప్పమనండి.  దానికి ముఖ్యమంత్రిగారిని అడగాలా?  Let one of the ministers committed and get it done. Council building ను ignore చేసి అసెంబ్లీ బిల్డింగును ఉగాదికి ఇల్యూమినేట్ చేయడం మంచిది కాదు, అది పద్ధతి కాదు.  దానికి ఎవరిదో పర్మిషన్ కావాలని కాదు.  That will be taken care of అని చెప్పమనండి.  ఎందుకంటే ఎల్లుండే పండగ . There is no time. అదొక్కటి చెప్పమనండి.  ఆ తర్వాత తక్కినవి ఎగ్జామిన్ చేయండి.  ఎలాగూ సెకండ్ గ్రేడ్ ట్రీట్మెంటు ఇస్తూనే వున్నారు, అది నడుస్తోంది.  అది మంచి పద్ధతి కాదు.

మిస్టర్ ఛైర్మన్ః నాకు తెలిసినంత వరకు  ట్విన్ సిటీస్‌లో there are number of Government monuments/heritage monuments. Yesterday, Tourism department people came and informed me that... అసెంబ్లీ బిల్డింగును, చార్మినార్‌ను, సెక్రటేరియట్‌ను, సాలార్జంగ్ మ్యూజియం – మొత్తం నాలుగు బిల్డింగులను టేకప్ చేశాం,  ఈ నాలుగు బిల్డింగులకు ఇల్యూమినేషన్ వర్క్ జరిగింది, ఆ ఫంక్షన్‌కు మీరు రావాలని కోరారు.  ఎన్ని బిల్డింగులు తీసుకున్నారని నేను అడిగితే, నాలుగు తీసుకున్నా

మన్నారు. సిటీలో ఇంకా చాలా వున్నాయి. వీళ్లు తీసుకున్న బిల్డింగులు రోడ్డు మీద వున్నాయి. అసెంబ్లీ road facing, Secretariat- road facing, Charminar – సిటీ సెంటర్‌లో చౌరస్తాలో వుంది, సాలార్జంగ్ మ్యూజియం కూడా అలాగే వుంది. ఈవిధంగా road facing వున్న వాటికి చేశారేమో ! ఇది ఖర్చుతో కూడుకున్నది. రూ.4కోట్లు ఖర్చయిందట.

12.50pm

శ్రీ దాడి వీరభద్రరావుః రోడ్డు మీద ఉన్నదా, లోపల ఉన్నదా అని కాకుండా, ప్రాముఖ్యతను గుర్తించవలసిన అవసరమున్నది.

MD. JANI: Let the Government to do this....

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, ఎందుకు ఈ విధంగా అవమానిస్తున్నారు.

(ఈ దశలో ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో లేచి నిలబడ్డారు)

MR. CHAIRMAN: with a naked eye and as a common man sees…. సాధారణంగా ప్రజలు చూడాలని మనం నాలుగురోడ్ల కూడళ్లలో ఫ్లెక్సీలు పెడతాము. ఆ ఉద్దేశంతో ఒక లేమాన్‌గా నేను నా అభిప్రాయం చెప్పాను. జూబ్లీహాల్‌ని గానీ, కౌన్సిల్‌ని గానీ ఆ విధంగా చేయడానికి I think certainly Government has no objection for this issue, I can say that also... ఇప్పటికే నాలుగు భవనాలకు నాలుగు కోట్లు ఖర్చయింది. Regarding this issue, I informed yesterday that it was given by the Assistant Director of Tourism Department ఖర్చుతో కూడుకున్నదనే ఉద్దేశమే గానీ, జూబ్లీ హాలు, కౌన్సిల్ బిల్డింగ్‌కు ఈ విధంగా చేయాలంటే no Government will say no.

శ్రీ పోట్ల నాగేశ్వర రావు ః అధ్యక్షా, రోజుకొక అవమానం భరిస్తున్నాము. అన్ని హత్యలతోపాటు పరువు హత్యలు దగ్గరకు వచ్చే పరిస్థితి ఉన్నది ఈ కౌన్సిల్‌లో. ఇటువంటి పరిస్థితులలో మా యజమానిగా, మా అందరి కేర్ టేకర్‌గా, మా గౌరవాన్ని, సభా గౌరవాన్ని కాపాడతారని భావిస్తున్నాము.

MR. CHAIRMAN: I am always a caretaker only...

శ్రీ పోట్ల నాగేశ్వర రావు ః మమ్మల్నందరినీ కాపాడతారనే ఉద్దేశంతో మిమ్మల్ని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః ప్రభుత్వం మౌనంగా ఉన్నదిసార్.

శ్రీ ధర్మాన ప్రసాద రావు : మా తరపున ఛైర్మన్‌గారే చెప్పారు. బడ్జెట్ కన్‌స్ట్రైంట్స్ ప్రకారమే తప్ప దీని ప్రాధాన్యత లేదనేది లేదు. గౌరవ సభ్యులు చెప్పిన అంశాలపై concerned people తో మాట్లాడడం జరుగుతుంది. ఆ ప్రాధాన్యతలలో ఇది కూడా పెట్టడం జరుగుతుంది. సంస్థలను గౌరవించడం, ప్రాధాన్యతలలో పెట్టడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

మిస్టర్ ఛైర్మన్ : నిన్న ఎల్.ఓ.పి గారు లంచ్‌టైంలో నాతో ఒక మాట అన్నారు. కొత్త బిల్డింగ్ .....

శ్రీ ఎం. వి. ఎస్. శర్మ : అసెంబ్లీకి లేని బడ్జెట్ కన్‌స్ట్రైంట్ కౌన్సిల్‌కు ఎందుకు సార్?

(అంతరాయం)

MR. K. JANAREDDY: What ever the Hon'ble Chairman gives direction, certainly Government will follow.....

మిస్టర్ ఛైర్మన్ : కౌన్సిల్ కొత్త బిల్డింగ్‌కు గురించి కూడా ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. We will have one small meeting.. కొత్త బిల్డింగ్ శంకుస్థాపన గురించి నిన్న ప్రస్తావించారు. ఫంక్షన్ కాగానే అన్నారు. దానికి కూడా తేదీని ఖరారు చేయాలన్నారు. Definitely we will have one small meeting.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇప్పుడు స్పష్టంగా కౌన్సిల్‌ను అవమానిస్తున్నారు. ప్రయారిటీలను ఫిక్స్ చేయాలి తప్ప రోడ్డు పక్కన ఉందా, రోడ్డు మీద ఉందా, చివర ఉందా అనేటటువంటిది చూడడానికి వీలు లేదు. మంత్రిగారు కూడా ఫైనాన్షియల్ ప్రాబ్లెమ్స్ ఉన్నాయన్నారు. మరి అవి ఉంటే ఈ నాలుగు కోట్లు ఖర్చు ఎందుకు ఖర్చు పెట్టారు? దేనికండీ ఇల్యూమనేషన్? ఆపుచేయలేకపోయారా? ఈ నాలుగుకోట్లు దేనికన్నా ఖర్చు పెట్టవచ్చు కదా! లైటింగ్ చూస్తే సరిపోతుందా! No, I am sorry. ఇల్యూమనేషన్ రద్దు చేయండి. మొత్తం ఎక్కడా అక్కర్లేదు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆ నాలుగు కోట్లు మిగల్చండి.

(అంతరాయం)

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇందులో వివాదం గానీ, ఎవరినీ తక్కువ చేసేది లేదు. నేనేమంటున్నానంటే – ఈ విషయాన్ని సభ్యులు ప్రస్తావించారు. దీనిని పరిష్కరించడానికి ఉన్నటువంటి అంశాలను పరిశీలించి మళ్లీ సభ్యులతో మాట్లాడడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. దీనిని పెద్ద వివాదం చేయవలసిన అవసరం లేదు. తప్పకుండా కౌన్సిల్ గౌరవాన్ని పెంపొందించే విధంగానే నిర్ణయాలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని మనవి చేస్తున్నా ను. అధ్యక్షా, మా సహచర

మంత్రి శ్రీ కె. జానారెడ్డి గారు కూడా చెప్పారు. తమరు కూడా డైరెక్షన్ ఇవ్వండి as it is గా దానిని అమలు చేసే కార్యక్రమం చేద్దాము.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఇంత చర్చ జరిగినప్పటికీ కూడా ప్రభుత్వం వాలంటరీగా ముందుకు వచ్చి ఇల్యూమనేషన్ చేస్తామని చెప్పకపోవడం దురదృష్టం. చేస్తే మొత్తం చేయండి లేదా, మొత్తం ఇల్యూమనేషన్ క్యాన్సిల్ చేయాలి. ఏదో ఒకటి చేయమనండి. ఛైర్మన్ గారు డైరెక్షన్ ఇవ్వాలాండీ? ప్రభుత్వం ఏం చేస్తోంది. నా తాలూకు భవనానికి లైటింగ్ వేయాలని ఛైర్మన్ గారు చెప్పాలా? ప్రభుత్వం చేయలేదా?

(అంతరాయం)

శ్రీ ఎం.వి. ఎస్. శర్మ : ఇది ప్రభుత్వానికే అవమానం.

మిస్టర్ ఛైర్మన్ : (శ్రీ ధర్మాన ప్రసాదరావును ఉద్దేశించి) పరిశీలన చేసి .....

శ్రీ ధర్మాన ప్రసాదరావు : నేను అదే చెప్పాను సార్. ఇంకోమాట ముందుకే చెప్పాను. సంబంధిత మంత్రిని నేను కాదు. ఒక విషయంపై సభ్యులందరూ ఆవేదన వ్యక్తం చేశారు. మా జవాబుని అంత సీరియస్‌గా తీసుకోవలసిన అవసరం లేదు. నేను చాలా పాజిటివ్‌గా రెస్పాండ్ అయ్యాను. ఇందులో వివాదం చేయవలసిన అవసరం లేదు. సభ్యుల అభిప్రాయాలపై సంబంధిత మంత్రితో మాట్లాడి ప్రాధాన్యతలను ఫిక్స్ చేయడంలో ఉండే ఇబ్బందులేమిటని తెలుసుకుంటాను. నేనైతే సంబంధిత మంత్రిని కాను. మిగతా వివరాలగురించి నేను వెంటనే చెప్పలేను.

శ్రీ ఎం.వి. ఎస్. శర్మ: ఇల్యూమనేషన్ విషయంలో కౌన్సిల్‌ను విస్మరించామని ప్రభుత్వం విచారం వ్యక్తం చేస్తున్నదా? ప్రభుత్వం ఈ విషయాన్ని విస్మరించామని కూడా గుర్తించడం లేదు. We are sorry for ignoring the Legislative Council అనే మాట కూడా రావడం లేదు.

(అంతరాయం)

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులందరి అభిప్రాయం, ఆందోళన అర్థమయింది. నేను స్వయంగా ముఖ్యమంత్రిగారితో మాట్లాడి మీ కోరికకు అనుగుణంగా చేయడానికి మాకు సమయం ఇవ్వండి. గౌరవ సభ్యుల గౌరవానికి ఏ మాత్రం భంగం జరగకుండా ఏర్పాటు చేస్తాము.

శ్రీ డి. శ్రీనివాస్ ః అధ్యక్షా, ఈ ఇష్యూ పైన శ్రీ ధర్మాన ప్రసాదుగారు లేచి కూలంకషంగా చర్చించి I will get back to you అని అన్నారు. అంతవరకూ సంతోషం. కౌన్సిల్లో దీపాలు పెట్టుకోవడానికి ఇంత చర్చ జరిగింది అని రేపు పత్రికలలో వస్తే పరిస్థితి ఎలా ఉంటుంది? ఇది సమష్టి బాధ్యత. కాబినెట్‌లో సంబంధిత మంత్రి లేకపోవచ్చు. It is a joint responsibility and also a collective responsibility. అడిగేది ఇల్యూమనేషన్. అందులో ఏదో పొరపాటు జరిగి ఉంటుంది. That will be taken care of అంటే సరిపోతుంది. శ్రీ కె. జానారెడ్డి గారు కూడా అంత జాగ్రత్తగా మాట్లాడుతున్నారు. దీపాల ముచ్చట మాత్రం మాట్లాడడం లేదు.

(సభ్యుల నవ్వులు)

పెట్టించేస్తాము, ఇదేమీ పెద్ద విషయం కాదు అని ధైర్యంగా చెప్పండి.

శ్రీ కె. జానారెడ్డి ః ముఖ్యమంత్రిగారిని ఒప్పించి, మీ కోరిక మేరకు ఏర్పాటు చేస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్, ముఖ్యమంత్రిగారు ఒప్పుకోవలసిన సబ్జెక్టు కాదు ఇది. ఇల్యూమనేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పమనండి. లేదా, వద్దు మొత్తం డ్రాప్ చేస్తామని చెప్పమండి. ఆ నాలుగు కోట్లు మిగల్చమని చెప్పండి. ముఖ్యమంత్రిగారిని ఒప్పించాల్సినంత కష్టమేమీ పడక్కర్లేదు. అవునో, కాదో చెప్పండి.

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ః ముఖ్యమంత్రిగారు ఒప్పుకోవడం లేదా?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మః మా సమస్య ఇల్యూమనేషన్ చేయాలా, వద్దా అనేది కాదు సార్, కౌన్సిల్‌ను పక్కన పెట్టడమనేది సమస్య. We take serious objection……. ఆ రకంగా మమ్మల్ని ఇగ్నోర్ చేశారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు ః ప్రభుత్వంలో ఒక సాంప్రదాయం ఉంటుంది. సంబంధిత మంత్రి ఉంటే ఆయనే చెప్పేవారు. ఇతర పోర్ట్‌ఫోలియో వారికి తగిన సమాచారం ఉండదు. అందుకోసం సమయం ఇవ్వమని అడిగాము. మళ్లీ గౌరవ సభ్యులకు వచ్చి సమాధానం చెబుతాము. అది అగౌరవపరచడం కాదని నా అభిప్రాయం. ఈ విషయాన్ని పట్టుకుని వివాదం చేయడమనేది కరక్ట్ కాదు. చాలా ముఖ్యమైన బిల్స్ ఉన్నాయి. దయచేసి గౌరవ సభ్యులు సహకరించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, మేము మా నిరసన వ్యక్త పరుస్తున్నాము. ప్రభుత్వం ఏ మాత్రం ముందుకు వచ్చి మేము సెట్‌రైట్ చేస్తాము, కౌన్సిల్‌కు తగిన ప్రాధాన్యతనిస్తామని అనడం లేదు. లేదా,

మొత్తం ఇల్యూమనేషన్ కార్యక్రమాన్ని రద్దు చేస్తాము, నాలుగు కోట్ల రూపాయలను మిగులుస్తామని కూడా చెప్పడం లేదు. రెండు విషయాలలోనూ ముందుకు రావడం లేదు. వివాదం కాదు ఇది. కౌన్సిల్ తాలూకు గౌరవప్రతిష్టలకు సంబంధించిన ఇష్యూ ఇది. శ్రీ డి. శ్రీనివాస్ గారు చెప్పారు – అసలు ఇవన్నీ ఎందుకు ఇల్యూమనేషన్ పెట్టమని చెప్పడానికి మంత్రులు ఉన్నారు, వాళ్లు చెప్పగలరు అని అన్నారు. ఇక్కడ ఇంతమంది మంత్రులు ఉండి ముఖ్యమంత్రిగారిని ఇక్కడ లైటింగ్ పెట్టాలా వద్దా అని అడగాలా?

MR. CHAIRMAN: Alright.... I am giving the assurance to the August House that it will be done.

(సభ్యులు హర్షధ్వానాలు వ్యక్తం చేశారు)

(గౌరవ ప్రతిపక్ష సభ్యులు తమతమ స్థానాలలో కూర్చున్నారు)

మ. 1.00

MR. CHAIRMAN: Now, item No. III of the Agenda.

**GOVERNMENT BILLS:**

SRI DHARMANA PRASADA RAO, MINISTER FOR ROADS & BUILDINGS (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move that:

"The Andhra Pradesh Tax on professions, Traders, Callings and Employments (Amendment) Bill, 2011 (L.A. Bill No. 19 of 2011) as passed by the A.P. Legislative Assembly)" be taken into considered.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"The Andhra Pradesh Tax on professions, Traders, Callings and Employments (Amendment) Bill, 2011 (L.A. Bill No. 19 of 2011) as passed by the A.P. Legislative Assembly)" be taken into considered.

Now, the Minister for Roads and Buildings may explain the salient features of the Bill.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఈ బిల్లు సవరణ చాలా చిన్నది. చిన్న అవసరాల కోసం, అంటే, సాంకేతికపరమైనటువంటి అంశాలు చోటు చేసుకున్నందువల్ల అవి తొలగించడానికి తీసుకున్న సవరణలు యివన్నీ. సెక్షన్ 6 లోని సబ్ సెక్షన్ 2 ప్రకారం వృత్తి పన్ను చెల్లింపు దారుడు తన పేరును నమోదు చేసుకునే క్రమంలో అసెసింగ్ అథారిటీ నుంచి ఎన్‌రోల్‌మెంట్ సర్టిఫికెట్ పొందవలసి ఉంటుంది. ఈ సర్టిఫికెట్‌ను జారీ చేసినపుడు పన్ను చెల్లింపుదారుడు ఏటా చెల్లించవలసిన పన్ను మొత్తాన్ని ఏ తేదీలోగా చెల్లించాలో ప్రస్తుతం నమెదు చేయవలసి ఉంది. దీనిని ప్రతి ఏటా యిచ్చే డిమాండు నోటీసుగా పరిగణించాలనే నిబంధన కూడా ఉంది. నియమిత తేదీలోగా నిర్ధారిత పన్నును చెల్లించకపోతే సెక్షన్ 12 ప్రకారం పెనాల్టీ విధించే షరతు కూడా ఉంది. పైవన్నీ ఆచరణలో న్యాయ సమ్మతం కావు కాబట్టి,

చెల్లించవలసిన పన్ను మొత్తం ఎప్పుడూ ఒకేలా ఉండదు కాబట్టి, ఎన్‌రోల్‌మెంట్ సర్టిఫికెట్‌ను శాశ్వతంగా డిమాండు నోటుగా పరిగణించడం అసంబద్ధం కాబట్టి, ముందస్తు హెచ్చరిక లేకుండా నేరుగా పెనాల్టీని విధించడం అన్యాయం కాబట్టి, చెల్లించవలసిన పన్నుల్లో వచ్చే మార్పులకనుగుణంగా తరచూ ఎన్‌రోల్‌మెంట్ సర్టిఫికెట్‌ను మార్చడం ఆచరణ యోగ్యం కాదు కాబట్టి ఈ సెక్షన్ తొలగించాలని ప్రతిపాదించడం జరిగింది.

సెక్షన్ 15 పన్ను చెల్లింపుదారుడు అప్పీలుకు వెళ్లే వెసులుబాటు కల్పిస్తుంది. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు అప్పీలుకు వెళ్లడానికి వెసులుబాటును కల్పించే అధికరణేదీ లేదు. చట్ట ప్రకారం పన్ను చెల్లించవలసిన దానికంటే ఎక్కువ చెల్లించమని అసెసింగ్ అథారిటీ నోటీసు యిస్తే దానిని సవాలు చేస్తూ, అప్పీలుకు వేళ్లే వీలును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు కల్పిస్తూ ప్రస్తుతం వారిని పరిహరించే నిబంధనను తొలగించడాన్ని ప్రతిపాదించడమైనది. అలాగే ఏ అధికారి జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా అయినా డెప్యూటీ కమీషనరు స్థాయి అపిల్లేట్ అధికారికి అప్పీలు చేసుకోవచ్చనే అంశం అదే సెక్షన్‌లో పొందుపర్చబడి ఉంది. ఏ అధికారి అయినా ఉండడం వలన అప్పీలు అధికారి కంటే పై స్థాయి అధికారి జారీ చేసిన ఉత్తర్వులకు వ్యతిరేకంగానైనా అని అప్పీలు చేసుకోవచ్చుననేటటువంటి అర్థం వస్తుంది కాబట్టి ఆ స్పష్టత కోసం దీనిని అసెసింగ్ అథారిటీ అనే పదాన్ని వాడుతూ ఈ సవరణను తీసుకురావడం జరిగింది.

వృత్తి పన్ను చట్టంలోని మొదటి షెడ్యూలులోని 14 వ ఎంట్రీ ఆటో రిక్షాలను మినహా యితర రవాణా వాహనదారులు కలిగినటువంటివారు చెల్లించవలసిన పన్ను రేటును తెలియజేస్తుంది. ఈ ఎంట్రీలో ప్రతి వాహనదారుడు వాహనం ఒక్కంటికీ రూ.750 లు చెల్లించాలని ప్రస్తుతం ఉంది. వాహనాలను పరిగణనలోనికి తీసుకుని పన్ను రేటును నిర్ణయించడం రాజ్యాంగ విరుద్ధం అని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును యివ్వడం వల్ల ఒక రవాణా వాహనం కలిగిన వారికి రూ. 750 లు, రెండు రవాణా వాహనాలు కలిగిన వారికి రూ.1500 లు, మూడు రవాణా వాహనాలు కలిగిన వారికి రూ. 2200 లు, మూడు కంటే ఎక్కువ రవాణా వాహనాలు కలిగిన వారికి రూ.5000 లు గరిష్టంగా పెడుతూ, ఇది సవరించాలని ప్రతిపాదించడం జరిగింది. కొన్ని వాహనాల సంఖ్య పెరిగినప్పుడు ఆ వాహనాల మీద రేటును నిర్ణయించడం కరెక్ట్ కాదని ఒక అబ్జర్వేషన్ ఉంది కనుక ఇది ఈ విధంగా చేయడం జరిగింది. అలాగే వృత్తి పన్ను చట్టంలో మొదటి షెడ్యూలులోని 18 వ ఎంట్రీ, బ్యాంకులు చెల్లించవలసినటువంటి పన్ను రేటుకు సంబంధించినది. ప్రస్తుతం ఈ ఎంట్రీలో బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్ 1949 లో నిర్వచనం పరిధిలోనికి వచ్చే బ్యాంకులు అని ఉంది. అయితే 1949 తరువాత జాతీయం చేయబడిన బ్యాంకులు తాము ఎంట్రీ పరిధిలోకి రామని వాదిస్తుండడంతో ఈ వివాదాన్ని పరిష్కరించడానికి గాను బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్టు 1944 నిబంధనలకు లోబడి పనిచేసే బ్యాంకులని మార్పు చేస్తూ ఆ సాంకేతికమైనటువంటి దానికోసమే ఈ విధంగా చేయడం జరిగింది. ఇవన్నీ సాంకేతికపరమైనటువంటి

అంశాలు. ఒక చట్టాన్ని అమలుచేస్తున్నప్పుడు రోజూ ఎదురవుతున్నటువంటి సమస్యలు తీసుకువచ్చి దీనిలో సవరణలు తీసుకురావడం జరిగింది. యథాతథంగా ఆమోదించాలని సభను కోరుతున్నాను. పెద్దగా చర్చ కూడా ఈ విషయంలో అవసరం లేదు. ఇతర బిల్లులు కూడా యింకా ఆమోదించవలసి ఉన్నాయి కాబట్టి ఈ అంశాలకు ఈ సవరణలను ఆమోదించాలని తమరి ద్వారా గౌరవ సభ్యులను కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, మాకు యిచ్చినటువంటి బిల్లుల పుస్తకంలో ఇపుడు మంత్రిగారు చదివిన తెలుగు భాష ఉంటే బాగుండేది. మంత్రిగారు చదివిన తెలుగు చాలా చక్కగా ఉంది, అర్థం అయింది. మాకు యిచ్చినటువంటి బిల్లుల పుస్తకంలో తెలుగు భాష ఎలా ఉందంటే, "ఆంధ్రప్రదేశ్ వృత్తులు, వ్యాపారములు, అజీవికలు మరియు ఉద్యోగములపై పన్ను విధింపు చట్టము, 1987 యొక్క 6వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (2) ను అనుసరించి (జీతము లేక వేతనమును ఆర్జించు వ్యక్తి తరపున అతడి యజమాని పన్ను చెల్లించవలసి ఉన్నట్టి వ్యక్తి కానట్టి) ఈ చట్టము క్రింద పన్ను చెల్లించవలసి ఉన్నట్టి ప్రతి పన్ను చెల్లింపుదారు, పన్ను నిర్ధారణ ప్రాధికారి నుండి విహితపరచిన రీతిలో నమోదు ధ్రువపత్రమును పొందవలెను.

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ చేరుపల్లి సీతారాములుగారూ, మీకు ఆ భాష అర్థమయింది. మీరు ఆ భాషను అర్థం చేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు, చెప్పండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, నేను మూడు రోజులనుంచి ఈ పుస్తకంలో బిల్లుల గురించి చదువుతున్నాను. ఇంతకు ముందే మంత్రిగారు సభలో చదివిన తర్వాత అర్థం అయింది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, తెలుగు ట్రూ ట్రాన్స్‌లేషన్ ఆ విధంగానే ఉంటుంది. అందువల్లనే, యాజిటీజ్‌గా కొన్ని పదాలు ఆంగ్లంలో వాడడమే కరెక్టు.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఇంగ్లీషు వెర్షన్‌ని తెలుగులోకి అనువదించడం కాదు. తెలుగు వెర్షన్ తయారుచేసి ఆంగ్లంలోకి అనువాదం చేయమనండి.

మిస్టర్ ఛైర్మన్ : బాలసుబ్రహ్మణ్యం గారూ, ఒకవేళ ట్రాన్స్‌లేట్ చేయమంటే నా దగ్గర డబ్బు లేదు. Money is not near me.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, అది తెలుగు వెర్షన్ కనుక అయి ఉన్నట్లయితే, అది మూలం కనుక అయినట్లయితే ఆంగ్లంలోకి అనువాదం చేసినపుడు చిన్న చిన్న సమస్యలు వస్తే సరిపోయేది. ఆంగ్లంలో తయారు చేసి ఆ ఆంగ్ల భాషను ఇంత అద్భుతమైన తెలుగులోకి అనువదిస్తే మంత్రిగారు మళ్లీ తెలుగు అనువాదాన్ని మళ్లీ వారు అనువాదం చేయవలసినటువంటి పరిస్థితి వచ్చింది. ఇది పద్ధతి కాదు. Whenever you prepare the Bills, you kindly prepare the Bills in telugu vernacular first and then you prepare the Bills in the English vernacular. అది బాగుంటుంది. You think on it.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇది తెలుగు భాషను అవమానపరచడం మాత్రమే అవుతుంది. మంత్రిగారు చదివిన తెలుగు బాగుంది. మంత్రిగారు చదివిన తెలుగును ఎవరు అనువదించారు? అనువాదం చేసే పద్ధతి గురించి గతంలో చాలా సందర్భాలలో మేము చెప్పడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : శ్రీ గిడుగు రామమూర్తి గారి నుండి ఈ వాడుక భాష, సాంప్రదాయ భాష వచ్చింది.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా,ఈ బిల్లును అర్థం చేసుకోడానికి ఈ పుస్తకాన్ని మూడు సార్లు చదివి ఇవన్నీ అండర్‌లైన్ చేసుకున్నా. కానీ యిప్పుడే మంత్రిగారు సభలో ఈ బిల్లు గురించి చదివిన తర్వాతనే స్పష్టంగా అర్థం అయింది. మంత్రిగారు చెప్పినట్లుగా ఈ బిల్లును ఆమోదించడానికి నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

శ్రీ పోట్ల నాగేశ్వర్ రావు ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, ఇప్పుడు ఏ రకమైనటువంటి పన్నులు తీసుకువచ్చినా, ఏ మార్పులు చేసినా అల్టిమేట్‌గా భారం మోసేది సామాన్య ప్రజలు.

మ.1.10

దీనిలో మీరు వాహనాల వారీగా పన్ను వేస్తే కోర్టు కాదన్నదనీ, డిస్క్రిమినేషన్ అని చెప్పిందని చెప్పారు. మీరు మళ్ళీ చేసినా రు.750 చేశారు, రు.1500 చేశారు, రు.2250 చేశారు. ఆ రు.750ను కలుపుకుంటూ పోయారు. దానివల్ల ప్రభుత్వానికి వచ్చిన సౌకర్యం ఏమిటో? ప్రభుత్వం చేసే చర్యలవల్ల గానీ, మిస్ అప్రాప్రియేషన్‌వల్ల గానీ ఇంత డబ్బును కూడా సరిపుచ్చుకోని పరిస్థితి వస్తే, ప్రజలమీద భారం మోపే పరిస్థితులు ఎప్పటికి ఆగుతాయి? మీరు ఏ పరిస్థితులు తీసుకువచ్చినా ప్రభుత్వానికి

ఆదాయం వచ్చే విధంగాను, ప్రజల మీద పన్నులు వేసే విధంగా పనులు చేస్తారే తప్ప, ఎవరి సౌకర్యం కోసమో, ఏదో జరిగిందని మేము అనుకోవడం లేదు. అందువల్ల బిల్లు ఏదైతే అమెండ్‌మెంట్ కోసం వచ్చిందో, ప్రజలకు సౌకర్యంగా ఉండేటటువంటి అమెండ్‌మెంట్ చేస్తే మంచిదని తమరి ద్వారా కోరుతున్నాను.

SRI SYED AMINUL HASAN JAFRI : Chairman Sir, I would like to say one thing. Under this Act the Government has to assign 90% of the proceeds to the Local Bodies. But, in case of the GHMC it is not happening and only 25% of the collections are being passed on to the GHMC and the Government is keeping the remaining 75% of the amount with itself. Last year the collections were around Rs.200 Crore. But, the State Government is assigning only Rs.50 Crore to the GHMC. In the next year Budget the amount has been raised to Rs.5,200 Crores and it does not come to 90% and it coming 20 to 30% only. Therefore, I request the Hon'ble Minister to give an assurance on the Floor of this august House that 90% of the proceeds of the Profession Tax is being collected from the GHMC area would be assigned to the GHMC only.

**L.A.BILL NO.19 OF 2011**

MR. CHAIRMAN: The question is:

"The Andhra Pradesh Tax on professions, Traders, Callings and Employments (Amendment) Bill, 2011 (L.A. Bill No. 19 of 2011) as passed by the A.P. Legislative Assembly)" be taken into considered.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI DHARMANA PRASADA RAO, MINISTER FOR ROADS & BUILDINGS (DEPUTIZING THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move that:

“The Andhra Pradesh Tax on professions, Traders, Callings and Employments (Amendment) Bill, 2011 (L.A. Bill No. 19 of 2011) as passed by the A.P. Legislative Assembly)” be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

“The Andhra Pradesh Tax on professions, Traders, Callings and Employments (Amendment) Bill, 2011 (L.A. Bill No. 19 of 2011) as passed by the A.P. Legislative Assembly)” be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A.BILL NO.20 OF 2011**

SRI M. MAHEEDHAR REDDY, (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Chairman Sir, I beg to move that:

" That Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2011 (L.A. Bill No.20 of 2011) (As passed by the Andhra Pradesh Legislative Assembly)." be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. The question is:

" That Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2011 (L.A. Bill No.20 of 2011) (As passed by the Andhra Pradesh Legislative Assembly)." be taken into consideration.

Now, the Minister may explain the salient features of the Bill.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, బి.సి జనాభాకు సంబంధించి ఎన్యూమరేషన్‌ను 2011 నుండి మొదలుపెట్టారు. బి.సి జనాభా ఎన్యుమరేషన్ చేసేటప్పుడు చాలా అవకతవకలకు పాల్పడుతున్నారు. ప్రధానంగా విశాఖపట్నం పరిధిలో ఓ.సికి చెందిన కాపు కులాల వారిని కూడా స్థానికంగా అధికారుల ఇన్‌స్ట్రక్షన్‌తో బి.సిలలో ఎన్‌రోల్ చేస్తున్నారు. దీనివల్ల బి.సిలకు అన్యాయం జరిగే పరిస్థితి ఉంది. ఇటువంటి చర్యలు చేపట్టకూడదు. ఈ నెల 3వ తేదీ ఎన్యూమరేషన్‌కు చివరి తేదీ. అయినా ఇప్పటివరకూ కూడా ఎన్యూమరేషన్ చేస్తూనే ఉన్నారు. అది చాలా తప్పు. ఆ రకంగా కింది లెవల్‌లో జరుగుతోంది. బి.సిలకు ఏదైతే రిజర్వేషన్ ఉన్నదో యధాతథంగా బి.సి ల జనాభాగా పరిగణించాలే తప్ప స్థానికంగా పరపతి ఉపయోగించుకుని అందర్నీ బి.సిలలో కలపడం జరుగుతోంది. దయచేసి ఆ విధంగా జరగకుండా మంత్రిగారు తగు చర్యలు ఈ చట్టం ద్వారా తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, కలెక్టర్‌గారు ఒక ఉత్తర్వులు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కొన్ని కులాలను బి.సిల కిందిక నిర్ధారణ చేసి ఉన్నారు. వాటిలో ఏవైనా మార్పు చేయాలనుకుంటే, ఈ కులాలు చేరాయని మరొక ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వమే జి.ఓ ద్వారా ఇవ్వాలి. అలాగాకుండా విశాఖపట్నంలో జిల్లా కలెక్టరుగారు సర్టిఫికేట్ చూసి, ఇంకోటేదో చూసి మొత్తం బి.సిలకు సర్టిఫికేట్స్ ఇవ్వండని ఉత్తర్వులు ఇవ్వడమనేది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. ఎం.ఆర్.ఓలందరూ కూడా దీనిని చాలా మిస్‌యూజ్ చేశారు. సర్టిఫికేట్ ఇవ్వడం జరుగుతోంది. మున్సిపల్ కమీషనర్ దగ్గర కూడా ఇన్‌ఫ్లూయెన్స్ చేస్తున్నారు. మొత్తం విశాఖపట్నం జిల్లాలో కాపులెవరైతే ఓ.సీల కింద ఉన్నారో, వారందర్నీ బి.సిలుగా చేయమని ఒత్తిడి తీసుకువస్తే దానికి మూడవ తారీఖు వరకు సమయమిచ్చి క్లోజ్ అయిపోయినా ఇవాళ్టివరకు కూడా ఎన్యూమరేషన్ కొనసాగిస్తున్నారు. ఎన్నికల రూల్స్‌ను కూడా అబ్జర్వ్ చేయడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏ కులాలను బి.సిల కింద గుర్తించిందో ఆ కులాలను మాత్రమే బి.సిలుగా పరిగణించాలి. ఆ కులాలనే ఎన్యూమరేషన్‌లో ఇన్‌కార్పొరేట్ చేయాలని కలెక్టరుగారికి ఖచ్చితమైన ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాము.

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ ః అధ్యక్షా, కాపులను బి.సిలుగా పరిగణించడమనే కార్యక్రమం జరగడంవల్ల కాపులకు ఒనగూరే ప్రయోజనమేమిటో నాకు అర్థం కావడంలేదు. ఒకవేళ కాపులను బి.సిగా ఎన్యూమరేట్ చేస్తే, ఆ జిల్లాలలో బి.సిలుగా గుర్తించబడిన కాపులు ఎక్కువగా ఉండడం వల్ల బి.సి రిజర్వేషన్ జరిగితే మళ్ళీ అక్కడ ఓ.సి కాపులు సర్టిఫికేట్ అందజేస్తేగానీ ఎన్నికలలో పోటీ చేసే అవకాశం ఉండదు. ఈ కన్‌ఫ్యూజన్ ఏమిటో నాకు అర్థం కావడంలేదు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రిగారు కూడా ఆ విషయంలో వివరణ ఇస్తే, ఎక్కడైనా అపవాదు వస్తే దానిని పోగొట్టుకోవడానికి

అవకాశముంటుంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలలో  స్పష్టంగా తూర్పు కాపు అనేది బి.సిలో ఉంది. ఒట్టి కాపుగా ఉంటే మాత్రం వారు ఓ.సిగా ఉంటారు. వారి కులనామధేయం 'తెలగ' అని ఉంటుంది. తెలగకాపు అని ఉంటే నూటికి నూరు శాతం వారు ఓ.సిలుగా ఉంటారు. తూర్పుగోదావరి జిల్లాలో కూడా తూర్పు కాపులు బి.సిలుగా ఉండగా, తెలగకాపులు ఓ.సిలుగానే ఉంటున్నారు. ఎక్కడైతే ఎన్యూమరేషన్ జరుగుతుందో అక్కడ తెలగకాపులను బి.సిలుగా గుర్తించినంత మాత్రాన, ఎన్నికలలో వాళ్ళు పోటీచేసినపుడు బి.సి సర్టిఫికేట్ ప్రొడ్యూస్ చేయాల్సి ఉంటుంది కనుక వారు ఎన్నికలలో పోటీ చేయడానికి అవకాశం ఎట్టి పరిస్థితులలో ఉండదు. కాబట్టి ఇందులో మంత్రిగారిని వివరణ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : దీనివల్ల లాభం ఉందా? నష్టం ఉందా అని కాదు. రూల్స్‌ను ఫాలో అవ్వాలి. బి.సిల కింద రాష్ట్ర ప్రభుత్వం ఎవరిని గుర్తించిందో వారినే ఎన్యూమరేషన్‌లో గుర్తించాలి. దీనివల్ల వాళ్ళు పోటీ చేయడానికి వీలుందా? వీలులేదా? వారికి సర్టిఫికేట్ ఇస్తారా ఇవన్నీ మనకెందుకండీ. దీనివల్ల మొత్తం డిస్టర్బ్ అవుతోంది. ఓ.సిలందర్నీ తీసుకువచ్చి బి.సిల కింద మీరు ఎన్యూమరేట్ చేస్తే, ఓ.సిల కింద ఉండే వార్డులు కూడా బి.సిల కిందకే రిజర్వేషన్ అయ్యే పరిస్థితి వస్తుంది. దానివల్ల ఓ.సిలు కూడా దెబ్బతినే పరిస్థితి వస్తోంది. ఎవరు బి.సిల కింద ఉన్నారో వారిని ఎన్యూమరేట్ చేయమనండి. దానికి ఇంత చర్చ ఎందుకు ? రాష్ట్ర ప్రభుత్వం బి.సిలుగా ఎవరిని గుర్తించిందో వారినే ఎన్యూమరేషన్ చేయాల్సిందిగా డిమాండ్ చేస్తున్నాము. అదే రూల్ పొజిషన్.

శ్రీ ఎం.మహీధర్ రెడ్డి : అధ్యక్షా, ఇది చాలా సింపుల్ బిల్లు. ఇందులో కాంప్లికేషన్ ఏమీ లేదు. ఇది వెనుకబడిన తరగతులు అనేదాని మీద ఒక నిర్ధిష్టమైన నిర్వచనం ఇవ్వడం కోసం పెట్టినది. దీనిలో కన్‌ఫ్యూజన్ ఉండకూడదనీ, జి.హెచ్.ఎం.సిలో ఆల్‌రెడీ యాక్ట్ అమెండ్‌మెంట్ చేసి ఉన్నాము కనుక మిగిలిన మున్సిపల్ కార్పొరేషన్‌లోగానీ, జి.వి.ఎం.సిలో గాని, వి.ఎం.సిలోగానీ, ఇతర మున్సిపల్ కార్పొరేషన్‌లో గానీ ఈ యాక్ట్‌ను ఇన్‌కార్పొరేట్ చేయడానికి సంబంధించిన బిల్లు.

మ. 1.20

బి.సి.లో వెనకబడిన కులాలకు సంబంధించిన అంశంలో ఎ,బి,సి,డి వర్గీకరణలతో సంబంధం లేకుండా, క్రీమీ లేయర్స్‌తోనూ, ఈ రెండు వర్గాలతోనూ సంబంధం లేకుండా, బి.సి.లు అందరూ కూడా ఈ రిజర్వేషన్లకు అర్హులేననీ, ఎవరైనా కూడా రాజకీయంగా పోటీ చేయవచ్చు అనే దానికి స్పష్టత కోసం ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. 1986 నుండి ఈ చట్టంలో రిజర్వేషన్ ప్రక్రియ ఉన్నప్పటికీ కూడా ఇటువంటి స్పష్టత లేనందువలన జిహెచ్ఎంసి ఎన్నికల సమయంలో కొంత ఇబ్బంది వచ్చింది. అందువలన ఆ ఇబ్బందులు మళ్ళీ రాకుండా ఉండడం కోసం మరియు ఒక క్లారిటీ కోసం ఈ బిల్లును

తీసుకురావడం జరిగింది. అంటే, ఈ బిల్లు పెట్టింది దానికోసమేననీ, దయచేసి గౌరవ సభ్యులు అందరూ ఈ బిల్లును అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. మరొక విషయం ఏమిటంటే, బిల్లుకు సంబంధించి, ఎన్యూమరేషన్‌కు సంబంధించి బి.సి.ల గుర్తింపు అనేది సెల్ఫ్ డిక్లరేషన్ మీద ఆధారపడి ఉంటుంది. దీనికి సంబంధించిన లిస్టు పబ్లిష్ అయిన తరువాత, ఎవరికైనా అబ్జెక్షన్సు ఉంటే వాటిని కాల్-ఫర్ చేసినప్పుడు గానీ, తమ ఆక్షేపణలను తెలియపరిచినా ఖచ్చితంగా ఆ లిస్టును క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగిన న్యాయం చేయడం జరుగుతుంది. ఫైనల్ లిస్టు పబ్లిష్ అయిన తరువాత అబ్జెక్షన్స్ ఏమైనా ఉంటే, వాటిని తెలియజేయమని గౌరవ సభ్యులను అడుగుతున్నాము. ఇప్పుడు ఉన్నటువంటి జీ.వో.ల మేరకే జిల్లా కలెక్టర్లందరూ కూడా బి.సి.లను గుర్తించడం జరుగుతుంది. క్రొత్తగా మా డిపార్టుమెంటు నుండి ఫలానా సెక్షన్లను గుర్తించమని మేము ప్రత్యేకంగా ఇచ్చింది ఏమీ లేదు. ప్రస్తుతం ఉన్నటువంటి జీ.వో.లే గానీ, క్రొత్తగా ఏమీ రాలేదు. ఆ జీ.వో.ల మేరకు జిల్లాకలెక్టర్లు వారిని గుర్తించే కార్యక్రమం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మేము స్పెసిఫిక్‌గా ఒక జిల్లాకు సంబంధించి అడిగినప్పుడు, ఆ జిల్లాకు తగినటువంటి ఇన్‌స్ట్రక్షన్స్ ఇస్తామని చెప్పాలి సార్. అది మాకు చెబితే సరిపోతుంది.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : ఎక్కడైనా బి.సి.లకు సంబంధించి అవకతవకలు జరిగినప్పుడు...

శ్రీ దాడి వీరభద్ర రావు : విశాఖ జిల్లా ...

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : విశాఖ జిల్లాలో గానీ, మరి ఎక్కడైనా జరిగినా, వాటికి సంబంధించి ఖచ్చితంగా, ఒక లిస్టు కనుక ఇచ్చినట్లయితే ...

శ్రీ దాడి వీరభద్ర రావు : మీరు మళ్ళీ అబ్జెక్షన్సును మా మీద వేస్తున్నారు. జీ.వో.లు ఏవైతే ఉన్నాయో, ఎవరైతే ప్రభుత్వం గుర్తించినటువంటి బి.సి.లు అని మీరు బిల్లులో ఇచ్చారో, దానికి సంబంధించి ప్రభుత్వం ఇచ్చినటువంటి బి.సి.లను మాత్రమే ఎన్యూమరేషన్‌లో గుర్తించడం లేదనే విషయంపై మీరు ఇన్‌స్ట్రక్షన్ ఇస్తే సరిపోతుంది.

శ్రీ ఎం. మహీధర్ రెడ్డి : అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ఉన్న జీ.వో.లు అన్నీ జిల్లాకలెక్టర్లకు తెలుసు. వాటికనుగుణంగానే చేయడం జరుగుతుంది. క్రొత్తగా ఏదైనా, ఎక్కడైనా జరిగినట్లు ఉంటే, ఇప్పుడు విశాఖపట్టణం జిల్లా అయినా కూడా, జిల్లా కలెక్టరు మిగతా జిల్లాలకు విరుద్ధంగా అక్కడ కార్యక్రమాలు చేస్తుంటే, ఖచ్చితంగా వాటికి సంబంధించి ఏ విధమైన చర్యలు తీసుకోవాలో, పరిశీలించి తీసుకోవడం జరుగుతుంది.

MR. CHAIRMAN: The question is:

That "The Andhra Pradesh Municipal laws (Second Amendment) Bill, 2011" be taken into consideration.

PAUSE

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 5, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 5, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI M. MAHEEDHAR REDDY, MINISTER FOR MUNICIPAL ADMINISTRATION: Chairman Sir, I beg to move:

"the Andhra Pradesh Municipal laws (Second Amendment) Bill, 2011" be passed".

MR. CHAIRMAN: Motion moved. The question is:

“that the Andhra Pradesh Municipal laws (Second Amendment) Bill, 2011 (L.A. Bill No.20 of 2011) (As passed by the A.P. Legislative Assembly) be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

Now I request the Minister for Revenue to move the motion for taking into consideration the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2011 (L.A. Bill No.21 of 2011) (As passed by Andhra Pradesh Legislative Assembly).

SRI N. RAGHUVEERA REDDY, MINISTER FOR REVENUE: Mr. Chairman Sir, I beg to move:

"The Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2011" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the Hon'ble Minister may explain the salient features of the Bill.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి ( మడకశిర ) ః అధ్యక్షా, 1973లో ఈ లాండు రిఫార్మ్స్‌ను తీసుకువచ్చినప్పుడు ఎవరి దగ్గరయితే, సీలింగు కంటే ఎక్కువ భూములు ఉన్నాయో, అటువంటి సర్‌ప్లస్ భూములను తీసుకుని, భూమిలేనటువంటి నిరుపేదలకు ఇవ్వాలనే లక్ష్యంతో ఈ చట్టం తీసుకురావడం జరిగింది. కొంతమంది సర్‌ప్లసు భూములను ట్రిబ్యునల్స్ నందు తప్పుడు డిక్లరేషన్లను ఇచ్చి,

వాస్తవాలను సర్‌ప్లస్ చేసి, ఆ భూములను వారి దగ్గరే ఉంచుకున్నటువంటి సంఘటనలు కూడా ప్రభుత్వం దృష్టికి వచ్చాయి. 1973లో ఈ చట్టాన్ని తెచ్చినప్పుడు, దానిని రీ-ఓపెన్ చేసే అవకాశం ఈ చట్టంలో లేదు. అందుకోసమే ఈ రోజు ఈ చట్టంలో ఒక సవరణను మీ ముందుకు తీసుకురావడం జరిగింది. అసెంబ్లీలో కూడా దీనికి ఆమోదం వచ్చింది. ఈ సర్‌ప్లస్ భూములకు సంబంధించి ఎవరైతే తప్పుడు అఫిడవిట్లు ఇచ్చి, ఈ ట్రిబ్యునల్ ముందు పెట్టారో కానీ అధ్యక్షా, ఇక్కడ ట్రిబ్యునల్ అంటే ఆర్‌డిఓ అని అర్థం. వారికి అధికారాలను ఈ సవరణ ద్వారా ఇస్తున్నాము. ఎవరైనా కలెక్టర్ల దగ్గరకి గానీ, ఆర్.డి.ఓ.ల దగ్గరకి గానీ, మంత్రుల దృష్టికి గానీ, లేక సుమోటివ్‌గా అయినా వారి నోటీసులకు వస్తే, సర్‌ప్లస్ భూములుగా ఉండి, వాస్తవాలను త్రొక్కిపెట్టి వారి దగ్గరే ఉన్నట్లయితే, అటువంటి భూములను బయటకు తీసి, పేదవారికి పంచి పెట్టాలనే మంచి ఉద్దేశ్యంతో ప్రభుత్వం దీనిని తీసుకురావడం జరిగింది. దయచేసి గౌరవ సభ్యులందరూ దీనిని ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటున్నాను.

SRI DADI VEERABHADRA RAO: No objection Sir.

MR. CHAIRMAN: The question is:

That "the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2011" be taken into consideration.

PAUSE

The motion was carried and the Bill was considered.

**Clause 2, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was carried and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Revenue to move the motion for passing the Bill.

SRI N. RAGHUVEERA REDDY, MINISTER FOR REVENUE: Chairman Sir, I beg to move:

"The Andhra Pradesh Municipal laws (Second Amendment) Bill, 2011" be passed".

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings) (Amendment) Bill, 2011 (L.A. Bill No.21 of 2011) (As passed by the A.P. Legislative Assembly) be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

(సభ్యుల చప్పట్లు)

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఈ చట్టానికి సవరణ ఇంత ఆలశ్యంగా ఎందుకు తీసుకువచ్చారు? ఇంకొంచెం ముందుగా తీసుకువచ్చినట్లయితే అందరికీ మంచి జరిగేది...

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : కామ్రేడ్, మీరు ముందుగా ఎందుకు అడగలేదు...

శ్రీ చేరుపల్లి సీతారాములు : మేము ఎన్నో సార్లు అడిగాము. ఇప్పటికైనా సవరణ చేసినందుకు చాలా సంతోషం. మీరు ఈ చట్టానికి సంబంధించిన సవరణను తెలుగులో చెప్పిన తరువాత మాకు అర్థమయ్యింది.

MR. CHAIRMAN: Bill No.4. Now, I request the Minister for Rural Development to move the motion for taking into consideration the Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Bill, 2011 (L.A. Bill No.24 of 2011) (As passed by Andhra Pradesh Legislative Assembly).

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించిన తెలుగు ట్రాన్స్‌లేషను ఇవ్వలేదు.

SRI D. MANIKYA VARA PRASADA RAO, MINISTER FOR RURAL DEVELOPMENT: Mr. Chairman Sir, I beg to move:

"The Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt Practices Bill, 2011" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the Hon'ble Minister may explain the salient features of the Bill. మంత్రిగారు దీనికి సంబంధించి తెలుగులో aims and objects ఏవైతే ఉన్నాయో, వాటిని గౌరవసభ్యులకు తెలియజేయండి...

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, తెలుగు భాషకు చాలా అవమానం జరుగుతోంది, ఆ భాషను చాలా చిన్న చూపు చూస్తున్నారు...

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, పట్టణాభివృద్ధి శాఖా మాత్యులు బిల్లును తెలుగులో ఇచ్చారు. గ్రామీణాభివృద్ధి శాఖా మాత్యులు ఆంగ్లంలో బిల్లును ఇచ్చారు...

(సభ్యుల నవ్వులు )

శ్రీ డి. మాణిక్య వరప్రసాద రావు : అధ్యక్షా, మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యు.పి.ఏ. ప్రభుత్వం మన దేశంలో ప్రవేశపెట్టింది. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ఉండే పేద ప్రజలు ముఖ్యంగా కూలీ జీతం మీద ఆధారపడే వారు, వారి దినసరి వేతనం సంపాదించుకుంటూ, వారి గ్రామాలలోనే పని చేసుకుని, అక్కడే గౌరవంగా బ్రతికే ఒక ఆలోచనను యు.పి.ఏ. ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీగారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగింది. బహుశా నాకు తెలిసి ఈ ఎన్.ఆర్.ఐ.జి.ఎస్. పథకం ఒక మంచి ఆలోచనతో కూడుకున్నటువంటిది. ప్రపంచంలో ఏ దేశంలో ఉన్నదో కూడా నాకు తెలియదు. ఈ క్రెడిట్ అంతా కూడా యు.పి.ఏ. ప్రభుత్వానికే చెందుతుందనేది నాకున్నటువంటి నమ్మకం. అదేవిధంగా వీటికి సంబంధించి మన రాష్ట్రంలోని చాలా గ్రామాలలో సుమారు 21,000 గ్రామ పంచాయతీలలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నాము. ఇందులో లక్షలాదిమంది పనిచేస్తున్నారు. సుమారు ఒక కోటీ, ఇరవై లక్షల మంది కూలీలు పనిచేస్తున్నారు. చాలామంది ఉద్యోగులు కూడా పనిచేస్తున్నారు. ఇందులో వేతనాల రూపేణా కూడా చెల్లించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో కొన్ని చోట్ల అవకతవకలు జరుగుతున్నాయని మా దృష్టికి వచ్చింది. అందుకనే ఇందులో మేము మొట్టమొదటిసారిగా ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా మన రాష్ట్రప్రభుత్వమే ముందుకు వచ్చి, సోషల్ ఆడిట్ అనే కార్యక్రమాన్ని తీసుకుని, దాని ద్వారా ఆ గ్రామ పంచాయతీలలోనే విచారించి, ఎవరైనా, ఎక్కడైనా పొరపాటు చేస్తే, ఫలానా వారు పొరపాటు చేశారని, ప్రజల ముందే వారిని దోషులుగా నిలబెట్టి, వారి దగ్గర నుండి రికవరీ చేసే ఒక కార్యక్రమాన్ని చేపట్టాము.

*మ.1.30*

అయితే ఆ సోషల్ ఆడిట్ విధానంలో కూడా, రికవరీలు సరిగా రాక, ప్రొసీజర్స్‌ని కోర్టులలో ఛాలెంజ్ చేయడం, ఇలా రకరకాల ప్రక్రియలలో ఆలస్యం జరగడం వల్ల, ట్రాన్స్‌పరెంట్ విధానంలో ఒక ప్రత్యేక చట్టం తీసుకొని వచ్చి ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ పథకాన్ని అమలు చేయాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ఉద్ధేశ్యం. అందుకోసమే ఈ కొత్త చట్టాన్ని తీసుకురావడం జరిగింది. బహుశా ఇలాంటి చట్టం Promotion of Social Audit and Prevention of Corrupt Practices Bill బహుశా భారత దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా తీసుకురాలేదు. మన రాష్ట్ర ప్రభుత్వం ధైర్యంగా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా సరే పేద ప్రజలకు కేటాయించిన నిధులు, పేదలకే చెందాలని, ఎవరైనా అవినీతికి పాల్పడితే వారిని మొబైల్ కోర్టుల ద్వారా విచారించి, ఆ గ్రామాలలోనే వారిని శిక్షించి, వారి దగ్గర నుంచి రికవరీ చేయాలనేది ప్రభుత్వం యొక్క ఉద్ధేశ్యం. అందుకనే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఇప్పటి వరకు జరిగిన, జరగబోయే కేసులు ఏమైనా ఉంటే మొబైల్ కోర్టుల ద్వారా ఆ గ్రామాలలోనే విచారించి, నేరస్తులందరికీ శిక్షలు పడే విధంగా ఈ చట్టం పనిచేస్తుంది. పేద ప్రజలకు రూపొందించిన చట్టాలను, కార్యక్రమాలను ఎవరు

దుర్వినియోగం చేసినా, వారు ఏ స్థాయిలో ఉన్నా పట్టుకొని శిక్షించే ఈ మంచి చట్టానికి మీరందరూ కూడా మద్దతు తెలియచేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి ( అసెంబ్లీ ) : అధ్యక్షా! మేము ఈ బిల్లును ఆహ్వానిస్తున్నాము. కానీ ఇప్పటి వరకు మన దేశంలో ఎక్కడ చూసినా అవినీతి చాలా విస్తృతంగా ఉంది. ఈ రోజు ఈ చట్టం ద్వారా ఇచ్చే శిక్ష, మూడు నెలల నుంచి, రెండు సంవత్సరాలు అనేది చాలా తక్కువగా ఉంది. చట్టాన్ని తేలికగా తీసుకునే పరిస్థితి ఉంది. ఇంకా తీవ్రంగా శిక్షించే విధంగా, ఈ చట్టాన్ని మాడిఫై చేయాల్సిన అవసరం ఉంది. అలాగే కొత్త చట్టం ప్రకారం ఎవరైతే సోషల్ ఆడిట్ టీములు ఉన్నాయో, వారికి ప్రొటక్షన్ ఇచ్చారు. దీనివల్ల చాలా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ఎందుచేతనంటే, కొన్ని కొన్ని గ్రామాలలో కావాలనే ఉద్దేశ్వపూర్వకంగా కొంత మందిని టార్గెట్ చేసుకొనే అవకాశం ఉంటుంది. పనిష్మెంట్‌కు అర్హత ఉండికూడా శిక్షించకపోయినట్లయితే, సోషల్ ఆడిట్ టీం మీద కూడా యాక్షన్ తీసుకునే విధంగా సమగ్రంగా ఈ బిల్లును తీసుకుని వస్తే బాగుంటుందని ఈ సదర్భంగా మీద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ జల్లి విల్సన్: అధ్యక్షా! ఈ సోషల్ ఆడిట్ చేసేది ఎన్.జి.ఒలా లేకపోతే ప్రభుత్వం తరపున ఉన్న ఉద్యోగస్తులా? వారికి ఏవిధమైన అధికారాలు ఉంటాయి? ఈ సోషల్ ఆడిట్ చేయడంలో పలు సందర్భాలలో అవకతవకలు జరిగాయి. సోషల్ ఆడిట్ టీం కూడా కొన్ని సందర్భాలలో ప్రలోభాలకు లొంగిపోతున్నారని మనకు రుజువు అయింది. వీరి మీద తీసుకునే చర్యలు ఏ పద్ధతిలో ఉండాలనే దానిమీద వివరణ ఇవ్వాల్సిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఎం. గేయానంద్: ఈ అమెండమెంట్‌ని ఆహ్వానిస్తున్నాము సార్. అయితే దీంట్లో "'Corrupt practices' means an act or omission made by any functionary entrusted with a task" అని ఉంది. మొత్తం గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఉద్యోగులందరినీ ఒకే తాడుకు కట్టేయడం అన్నది సరైనది కాదు. క్రింది స్థాయిలో ఉన్న టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు బలహీనులుగా ఉంటారు, చాలా అంశాలు అనుకోకుండా వీరి నెత్తిన పడుతుంటాయి. కరప్షన్ అనేది క్రింది స్థాయి ఉద్యోగసుల నుంచి కాకుండా, వేరే వారి దగ్గర నుంచి కూడా వస్తుంది. అందుకని క్రింది స్థాయి ఉద్యోగస్తులకు కూడా అవసరమైన ప్రొటక్షన్ ఉండాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ: అధ్యక్షా, చిన్న క్లారిఫికేషన్ కావాలి. సోషల్ ఆడిట్ చేసే వాళ్లు technically not competent. వాళ్ళు ఇచ్చిన రిపోర్టును, competent authority cross check చేసి వీళ్ళు పనిషబుల్ అనే నిర్ధారణకు వచ్చిన తరువాతనే శిక్షను వేయాలి. అటువంటి ప్రొవిజన్లు ఏమైనా ఉన్నాయేమో మంత్రిగారు చెప్పాలి.

శ్రీ జి.తిప్పేస్వామి ( అసెంబ్లీ ) : అధ్యక్షా! ఈ సోషల్ ఆడిట్‌ను తీసుకువచ్చినందుకు మంత్రిగారిని అభినందిస్తూ, మొట్టమొదటి సారిగా ఫిబ్రవరి, 2006వ సంవత్సరంలో ఈ యాక్ట్‌ని అనంతపురం జిల్లాలో బండ్లపల్లి గ్రామంలో ప్రారంభించారు. అప్పుడు నేను జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా ఉన్నాను. భారత దేశంలో మొట్టమొదటగా ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌ని అనంతపురం జిల్లా పరిషత్‌లోనే ఇచ్చారు. ఇటువంటి సందర్భంలో ప్రభుత్వానికి కొన్ని సూచనలను చేయాల్సి ఉంది. సోషల్ ఆడిట్ అనేది టెక్నికల్ పర్సన్లు చేయడం లేదు. ఇంటర్మీడియట్, డిగ్రీ చదివిన వాళ్ళు చేస్తున్నారు. వాళ్ళు ఏ విధంగా చేస్తున్నారంటే 'మేమేదో బ్రహ్మలం, క్రింద స్థాయిలో ఉన్న వాళ్ళంతా దొంగలు' అనే భావనలో ఉన్నారు. ఉదాహరణకు అనంతపురం జిల్లాలో, కొండల్లో ట్రెంచ్‌లు కొట్టినారు. ట్రెంచ్‌లు కొట్టిన తరువాత వర్షాలు వచ్చి ట్రెంచ్‌లు మూసుకుపోయాయి. ఆ తరువాత ఐదారు నెలలకు సోషల్ ఆడిట్ వాళ్ళు వచ్చి అసలు ట్రెంచ్‌లు కొట్టలేదు, ఇదంతా బోగస్ అని చెప్పారు. అక్కడ పనిచేసినటువంటి కూలీలు, 'అయ్యా మేము ఈ పని చేశాము, మాకు డబ్బులు కూడా ఇచ్చారు' అని రశీదులు చూపించినా కూడా నమ్మకుండా, టెక్నికల్ అసిస్టెంట్లు దగ్గర నుంచి రెండు లక్షల రూపాయలు రికవరీ పెడితే, ఆ రోజు సాయంత్రమే ఫీల్డ్ అసిస్టెంటు విషం తాగి ఆత్మహత్యకు పాల్పడినాడు. సకాలంలో ఆసుపత్రికి తీసుకుపోవడం వల్ల ప్రాణాపాయం తప్పింది అధ్యక్షా. సోషల్ ఆడిట్ వాళ్ళు రాత్రివేళల్లో కూడా గ్రామాలలో తిరుగుతున్నారు. ఇలా రాత్రివేళల్లో తిరగడం వల్ల చాలా అక్రమాలు, అనర్థాలు జరుగుతున్నాయి. చాలా గ్రామాలల్లో కంప్లైట్లు వస్తున్నాయి. సోషల్ ఆడిట్ చేసేటప్పుడు దయచేసి రాత్రిపూట చేయకండి. అంతేకాకుండా ఈ సోషల్ ఆడిట్ సభ్యులు లాలూచీ కూడా పడుతున్నారు. నీకు ఇన్ని లక్షల పని జరిగింది, నాకు ఇంత ఇస్తే నేను ఓకే చేస్తాను, లేకపోతే నీకు శిక్ష వేస్తాను అనే పరిస్థితి ఉంది. ఇప్పుడు కోర్టులు వచ్చాయి కాబట్టి కొంచెం తక్కువ అయింది. సోషల్ ఆడిట్ పార్టీ వారు ఏదైనా తప్పు చేస్తే వారిని కూడా శిక్షించే విధంగా చర్యలు తీసుకోవాలి. ఆ విధంగా లేకపోతే ఇబ్బంది అవుతుంది. ఎన్.ఆర్.ఇ.జి.పి యాక్ట్ ప్రకారం 15 రోజులలో బిల్లు పాస్ చేయాలనే నిబంధన ఉంది. అలాకాకుండా బిల్లు పాస్ అవడానికి ఆలస్యం జరిగితే, సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకునే విధంగా పారదర్శకంగా తీసుకురావాలి. ఈ రోజు అనంతపురం జిల్లాలో . . .

మిస్టర్ ఛైర్మన్: మీరేమైనా అమెండమెంట్ మూవ్ చేశారా?

శ్రీ జి.తిప్పేస్వామి: అవును అధ్యక్షా! మీరు కోప్పడితే మేమేమీ చేయలేము. ఈ రాష్ట్రంలో 22 జిల్లాలల్లో ఒక్క అనంతపురం జిల్లాలోనే ఉపాధిహామీ పథకం క్రింద ఎక్కువ పనులు జరుగుతున్నాయి. కానీ ఈ రోజు అనంతపురం జిల్లాలో ఫీల్డ్ స్టాఫ్ ఏవిధంగా తయారయిందంటే, ఈ పని చేస్తే మా ఉద్యోగాలు పోతాయి, సోషల్ ఆడిట్ వారు ఉద్యోగాల్లోంచి తీసేస్తారు అనే నిర్వీర్య స్థితిలో ఉన్నారు. అనంతపురం జిల్లాలో ఎక్స్‌పెండిచర్ ఈ రోజు నిల్ అయింది. నేనేమంటున్నానంటే, ఈ చట్టంలో

లొసుగులు లేకుండా పారదర్శకంగా తీసుకురండి. కూలీలకు రక్షణ కల్పించండని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ ఛైర్మన్: మీకు జెడ్.పి ఛైర్మన్‌గా అనుభవం ఉంది. డిస్కస్ చేసుకునే ముందు you should have moved an amendment to the Bill.

SRI REDDIVARI REDDAPPA REDDY (Nominated) : Sir, NREGS is one of the biggest anti-poverty programmes undertaken by the UPA Government and I congratulate the Minister and the team of Rural Development Officers because Andhra Pradesh is the first in effective implementation of the Scheme. As far as I know, in the year 2002, the best of the Officers have been put in this NREG Scheme. 18,000 crores have been spent in the last five years benfitting about 1.2 crores people.

1.40PM

అంతకుముందు ఉన్న పథకాలలో అన్నీ అవకతవకలు జరిగాయి. అవన్నీ కూడా గ్రామీణ ప్రాంతాలలో నాయకులు తిన్నారనే ఒక సంస్కృతి ఏర్పడి పోయింది. ముఖ్యంగా మేము 2004లో గ్రామాలలో తిరుగుతున్నప్పుడు ఎక్కడ చూసినా గుంతలు చూపించే వారు ఇవన్నీ బియ్యపు గుంతలు అనే వారు. కాని బిల్స్ మాత్రము కూలీలకు వచ్చేవి కాదు. బిల్లులు మాత్రము పెద్ద, పెద్ద నాయకులు చేసుకునే వారు. ఆ లోపాలన్నీ దృష్టిలో పెట్టుకొని NREGS వారు చట్టాలలోనే చాలా మార్పులు తీసుకు వచ్చారు. అది కాకుండా ఆ సంస్కృతిని తొలగించి, ఈ బిల్లును ఎవరిని ఉద్దేశించి పెట్టారో, వారికే లబ్ది జరిగేలా ఉండాలని ఆశిస్తున్నాను. సోషల్ ఆడిట్ పద్దతి వల్ల కూడా కొంత భయము ఉన్నది. గౌరవ సభ్యులు చెప్పిన కొన్ని లోపాలు, సోషల్ ఆడిట్‌లో కూడా రెక్టిఫై చేసుకోవచ్చు. రెండవది కూడా, prosecution expedite చేయడం Judicial process expedite చేయడానికి కూడా ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా ఈ చట్టము తెస్తున్నారు. కాబట్టి, ప్రభుత్వాన్ని, గౌరవ మంత్రి గారిని మరియు ఆఫీసర్స్‌ని అభినందిస్తున్నాను. ఈ గ్రామీణ హామీ పథకం ఇంకా చక్కగా ఇంప్లిమెంటు అయి, అభివృ ద్దిలోకి వస్తోందని, భారతదేశంలోనే ఇతర రాష్ట్రాలకు మన రాష్ట్రం ఆదర్శవంతము అవుతోందని ఆశిస్తూ, ఈ బిల్లును పూర్తిగా సమర్థిస్తున్నాను.

మిష్టర్ ఛైర్మన్ ః (గౌరవ మంత్రి గారిని ఉద్దేశించి మాట్లాడుతూ... ) మీ బిల్లు డ్రాఫ్టింగ్ ఉందేమో, జిల్లా పరిషత్ వారు మెంబర్స్, ఛైర్మన్, ఎక్స్ ఛైర్మన్ వారి దగ్గర ఏమన్నా సలహాలు తీసుకున్నారా?

శ్రీ డి. మాణిక్య వర ప్రసాద్ ః అధ్యక్షా, ఎం.ఎల్.ఏ. ల మీటింగ్ కూడా కండెక్ట్ చేశాము.

మిష్టర్ ఛైర్మన్ ః ఈ బిల్లు గురించి సోషల్ ఆడిట్ మీద ఏమన్నా సలహాలు ఇచ్చారా? ( శ్రీ జి. తిప్పే స్వామి గారిని ఉద్దేశించి )

శ్రీ జి. తిప్పే స్వామి ః అధ్యక్షా, క్షేత్ర స్థాయిలో జరిగేటప్పుడు మమ్మల్ని పిలవడం లేదు.

మిష్టర్ ఛైర్మన్ ః తిప్పే స్వామి గారు, మీ తరపున నేను మంత్రి గారికి చెప్పాను.

శ్రీ జి. తిప్పే స్వామి ః అధ్యక్షా, గౌరవ సోనియా గాంధీ గారు, గౌరవ ప్రధాన మంత్రి గారు మమ్మల్ని పిలిపించడం జరిగింది. దానికి మేము ఆ రోజు ఢిల్లీ వెళ్లి దీనిలో ఉన్న లోపాలు అక్కడ చెప్పడం కూడా జరిగింది. కాని ఈ రోజు చట్టము ఎలా ఉందంటే, గుర్రాన్ని నీటి దగ్గరకు తీసుకువెళ్లి, ముకుతాడు పెట్టినట్టు ఉంది. ఈ క్షేత్ర స్థాయిలో మీ స్టాఫ్ అంతా నిర్వీర్యం అయిపోయినారు, ఎవరు ముందుకు రావడంలేదు, ఈ చట్టము తెచ్చి ఎందుకు? ఏమి లాభము?

MR. CHAIRMAN : Now, reply to the debate by the Minister.

శ్రీ డి. మానిక్య వర ప్రసాద్ ః అధ్యక్షా, సర్వశ్రీ సతీష్ రెడ్డి విల్సన్ గారు, గేయా నంద్, ఎం .వి.ఎస్. శర్మ, రెడ్డప్ప రెడ్డి, తిప్పే స్వామి గార్లు అందరూ కూడా చాలా మంచి విషయాలు ఈ సభ దృష్టికి తీసుకురావడం జరిగింది, చాలా సంతోషము. ఈ చట్టము యొక్క శిక్షా కాలము పెంచాలని గౌరవ సభ్యులు శ్రీ సతీష్‌రెడ్డి గారు అంటున్నారు. కాని ఈ చట్టము రాష్ట్ర ప్రభుత్వంలో చేయబడింది కాబట్టి, శిక్షా కాలము రెండు, మూడు సంవత్సరాలకు పరిమితమై చేయాల్సి వచ్చింది. అంతకంటే ఎక్కువ పనిష్మెంట్స్ ఉంటే , కేంద్ర ప్రభుత్వం పరిధిలోకి వస్తుంది. మన లెవల్‌లో ఏముందో, అంతవరకే ఈ చట్టము చేయబడింది. To a large extent ఇది బాగుందని అనుకున్నాము. మేము జ్యుడిషల్ ఎక్స్‌ఫర్ట్స్‌నుండి, లీగల్ ఎక్స్‌ఫర్ట్స్ నుండి అలాగే సుప్రీం కోర్టులో నైపుణ్యత గల న్యాయవాదులను కూడా కలవడం జరిగింది. అలాగే ఈ చట్టం రాష్ట్ర పరిధి దాటింది అనే అపోహ రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని శ్రీ సతీష్ రెడ్డి గారికి తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే సోషల్ ఆడిట్ టీమ్స్‌కి ప్రొటెక్షన్ ఉంది అంటున్నారు, తప్పకుండా గవర్నమెంటు ఉద్యోగులకు ఆ విధమైన ప్రొటెక్షన్ ఉంటుంది. However, in the event of any violation by the Government employee, the same will be taken care of. దానికి సంబంధించిన చట్టానికి కూడా ఈ బిల్లులో ఒక provision ఇవ్వడం జరిగింది. ఆ కంప్లైంట్స్ ద్వారా వచ్చినటువంటి విషయాలను పరిగణనలోకి తీసుకొని అవసరమైతే ఈ provisionని రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు రెవ్యూ చేయడానికి ఆ protection ఉందని చెప్పి తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఏదైనా పొరపాటు జరిగి ఉంటే గవర్నమెంటు ఎప్పటికప్పుడు రెవ్యూ చేసుకుంటూ వస్తోంది. గౌరవ సభ్యులు శ్రీ విల్సన్ గారు అంటున్నది ఏమంటే సోషల్ ఆడిట్ టీమ్స్‌కి ఎన్.జి.ఓ.లను

ఏర్పాటు చేసినామ అంటున్నారు. కాని వీరు ఒక చట్టము ద్వారా ఏర్పాటు చేసినటువంటి వారు. ఒక సొసైటీని ఫామ్ చేశాము. Society for Social Audit, Accountability and Transparency అని ఒక సొసైటీని ఫామ్ చేశాము. గ్రామాలలో ఉండేటువంటి కొంత చదువుకున్న వర్కర్స్‌ని తీసుకొని వారికి ట్రైనింగ్ ఇప్పించి వారి ద్వారా అదే గ్రామాలలో సోషల్ ఆడిట్ చేయడం జరుగుతోంది. కాని ఆ సోషల్ ఆడిట్‌లో గౌరవ సభ్యులు తిప్పే స్వామి గారు చెప్పినట్లుగా కొన్ని కాంప్లెంట్స్ కూడా వస్తున్నాయి. వాటిని కూడా ఒక్కొక్క కేసుగా రెవ్యూ చేయడం జరుగుతోంది. ఈ సోషల్ ఆడిట్‌లో రెవ్యూ చేసినప్పుడు ఏమైనా అవకతవకలు జరిగినట్టు తేలితే, తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతోందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. కంప్లైంట్స్‌కి ప్రొటెక్షన్ ఉంటుందా అని గౌరవ సభ్యులు శ్రీ ఎం.వి.ఎస్. శర్మ గారు అంటున్నారు, అలాంటి వాటిపైనా కూడా మేము జాగ్రత్తలు తీసుకుంటున్నాము. అలాగే గౌరవ సభ్యులు తిప్పే స్వామి గారు అనంతపురం చాలా వెనుకబడిన జిల్లా, గౌరవనీయులైనటువంటి శ్రీమతి సోనియా గాంధీ గారు కూడా అనంతపురం జిల్లా నుండే ఈ చట్టాన్ని మొదలు పెట్టాలని చెప్పారు. దాని ద్వారా దేశానికి ఒక మెసేజ్ ద్వారా వెళుతుంది, మెస్సేజి ద్వారా ప్రతి పేదవాడికి వారి గ్రామంలో పని దొరుకుతుందనే విశ్వాసం కలుగుతుందనే ఉద్దేశంతో శ్రీమతి సోనియా గాంధీ గారు, గౌరవనీయలైన ప్రధాన మంత్రి శ్రీ మన్‌మోహన్ సింగ్ వారు అనంతపురం జిల్లాలోని బండ్లగూడ అనే ఊరిలో తిప్పే స్వామి గారి నాయకత్వంలో ఈ చట్టము మొదలు పెట్టడం జరిగింది. అలాగే వారి జిల్లాలో చాలా కార్యక్రమాలు తీసుకోవడం జరిగింది. ఉద్యోగులకు సంబంధించి, సోషల్ ఆడిట్‌కి సంబంధించి వారు చెప్పిన సూచనలను అన్నింటిని తీసుకొని, వారు చెప్పిన భయాందోళనలు భవిష్యత్తులో జరగకుండా మా అధికారులకు సూచనలు ఇచ్చి, సోషల్ ఆడిట్ చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలని తప్పకుండా తీసుకోవడం జరుగుతుందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. NREGS వల్ల వచ్చే ప్రయోజనాలు తప్పకుండా పేద వారికే చెందాలి, దుర్వినియోగం కాకూడదనేదే మా ముఖ్య ఉద్దేశం. రెడ్డప్ప రెడ్డి గారు చెప్పినట్టు ఈ చట్టము దేశంలోనే మొదటిసారి ఈ రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిందని గర్వంగా చెబుతున్నాము, రాష్ట్ర ముఖ్యమంత్రి, గౌరవ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో మొట్ట మొదటి సారి తీసుకువచ్చాము. పేదవారి ప్రయోజనాలు ట్రాన్స్‌పరెంటుగా వారికే చెందాలి, ఎవరైనా మధ్యవర్తులు దుర్వినియోగం చేస్తే, వారిపైనా కఠినంగా చర్యలు తీసుకుంటామని చెప్పి ఈ సభ ద్వారా తెలియజేయాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య ఉద్దేశం. ఈ యొక్క NREGS యొక్క ఉద్దేశ్యాలని promote, పచారం చేయండి. గౌరవ సభ్యులు చెప్పిన ప్రతి ఆలోచనని పరిగణనలోకి తీసుకుంటానని తమరి ద్వారా తెలియజేసుకుంటున్నాను.

**L.A. BILL NO. 24 OF 2011**

MR. CHAIRMAN: The question is:

"That the Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt practices Bill, 2011 (L.A. Bill No. 24 of 2011)" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 17, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses 2 to 17, Clause 1, Enacting Formula & Long Title" do stand part of the Bill.

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 17, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI D. MANIKYA VARA PRASAD RAO (HON'BLE MINISTER FOR RURAL DEVELOPMENT): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt practices Bill, 2011" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Promotion of Social Audit and Prevention of Corrupt practices Bill, 2011 (L.A. Bill No. 24 of 2011) (As passed by the A.P. Legislative Assembly)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A.BILL NO.25 OF 2010**

SRI ERASU PRATHAP REDDY, (HON'BLE MINISTER FOR LAW AND COURTS): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh University of Law (Amendment) Bill, 2011 (L.A. Bill No.25 of 2011) (as passed by the A.P. Legislative Assembly)" be considered.

MR. CHAIRMAN: Motion moved. Now, the Hon'ble Minister may explain the salient features of the Bill.

శ్రీ ఏరాసు ప్రతాప్ రెడ్డి ( శ్రీశైలం ) ః అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు, ఈ బిల్లు ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో 2008 లో ఏర్పాటు చేయబడినటువంటి "Andhra Pradesh University of Law" పేరును "National Law University" గా మార్పు చేయబడుతుంది. విశాఖపట్నం, కడప, నిజమాబాద్ హెడ్ క్వార్టర్స్‌లో చదువుకుంటున్న విద్యార్థులందరికి మంచి క్వాలిటీతో కూడుకున్నటువంటి విద్యను

అందజేస్తూ, జాతీయంగాను, అంతర్జాతీయంగాను ఇది మంచి గుర్తింపు తెచ్చుకోవడం జరుగుతుంది. దీనికి అనుగుణంగా యూనివర్సిటీ పేరును మన రాష్ట్రానికే పరిమితము చేయకుండా, జాతీయ విశ్వవిద్యాలయంగా మార్పు చెందుతుంది. ఈ మార్పు ద్వారా దేశంలోని న్యాయ శాస్త్ర విద్యార్థులందరినీ ఆకర్షించడానికి వీలవుతుంది. దీనిని గౌరవ సభ్యులు పాస్ చేయవల్సిందిగా తమరి ద్వారా కోరుతున్నాను.

1.50 pm.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, ఈ పేరు మార్పు చేయడమన్నది ఆహ్వానించదగిందే. ఈ యూని వర్శిటీకి ఆంధ్రప్రదేశ్ నేషనల్ లా యూనివర్శిటీ అని పేరు పెట్టి స్టేటస్ పెంచారు. స్టేటస్ పెంచారు కాబట్టి మీ బాధ్యత ఇంకా ఎక్కువైంది. దీనికి భూ కేటాయింపు సమస్య వుంది. మొట్టమొదట దీనికి సబ్బవరం ఏరియాలో భూమి ఇవ్వడం జరిగింది. తర్వాత అది సరిపోదని మరొక స్థలాన్ని ఇవ్వడం జరిగింది. దానికి ఇంతవరకు కూడా alienation process కంప్లీట్ కాలేదని మాదగ్గర వున్న సమాచారం . ముందు ల్యాండ్ దానికి ఇవ్వడ మన్నది జరగాలి. తర్వాత దీనికి కావలసిన బిల్డింగ్స్, స్టాఫ్ తదితర వన్నీ కూడా త్వరగా – కనీసం వచ్చే అకాడమిక్ ఇయర్‌లోనైనా పూర్తి స్థాయిలో ఎస్టాబ్లిష్ అయ్యేలా దీనికి కావలసిన నిధులను ఏర్పాటు చేస్తేనే ఈ యూని వర్శిటీ పెట్టినటువంటి ఫలితం త్వరగా రాష్ట్రానికి అందడం జరుగుతుంది. కాబట్టి మంత్రిగారిని కోరేదేమంటే – దీని మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. మా జిల్లా మంత్రిగారిని మీరు పక్కనే పెట్టుకున్నారు. దీన్ని పూర్తి స్థాయిలో గ్రౌండ్ అయ్యేలా చేయాలి. పూర్తి స్థాయిలో గ్రౌండ్ చేసి దీనికి ఒక నేషనల్ ఇమేజ్ వచ్చేలా చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతు న్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః సార్, పేరు మార్చడం వరకు అభ్యంతరం లేదు. దాడి వీరభద్రరా వుగారు చెప్పిట్లు పేరు మార్చడం వరకే పరిమితం కావొద్దు. దానికి కావలసిన మౌలిక వసతులు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. ఇప్పుడు వచ్చినటువంటి విశ్వవిద్యాలయాలు నిధులు లేక కునారిల్లుతున్నాయి. మీరు పేరును ప్రమోట్ చేశారు గానీ నిధులు ఇస్తామని చెప్పడం లేదు. దానికి కావలసిన నిధులు ఇచ్చి అన్ని విధాలుగా యోగ్యతగా వుండే పద్ధతిలో తీర్చిదిద్దాలని కోరుతున్నాను. మీరు అలా చేయకుండా కేవలం పేరు మారిస్తే – ఇంటి పేరు కస్తూరి, ఇంట్లోకి వెళితే గబ్బిలాల వాసన అన్నట్లుగా ఉంటుంది. పేరుకు తగిన విధంగా నిధులు ఇవ్వాలని, తగిన నాణ్యత పెంచాలని ఈ సంద ర్భంగా కోరుతూ నేను ఈ బిల్లును సమర్థిస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః వీరభద్రరావు గారూ, మనం రూల్స్ కమిటీలో బీహార్‌కు వెళ్లాం . సీతారాములు గారు కూడా వచ్చారు. అక్కడ వున్న నేషనల్ లా యూనివర్శిటీ పేరు తెలుసా? Did you remember, what is that name? That is … Chanakya National Law University, Patna. మన లా మిని స్టర్ గారి తండ్రి పెద్ద నాయకులు . మంత్రిగారూ, ఈ యూనివర్శిటీకి మన మాజీ ముఖ్యమంత్రి అయిన

దామోదరం సంజీవయ్య గారి పేరు పెట్టవచ్చు కదా . Why don't you suggest that name? నేను సిన్సియర్‌గా చెబుతున్నాను.

శ్రీ ఏరాసు ప్రతాప్‌రెడ్డిః హౌస్ పాస్ చేస్తే మాకేమీ అభ్యంతరం లేదు.

MR.CHAIRMAN: House is ready to pass. I suggest Sri Damodaram Sanjeevaiah's name. He was the first harijan minister in the country, he did Law course also. వారిది మన లా మినిస్టర్ గారి జిల్లా . ఈ యూనివర్శిటీకి Sri Damodaram Sanjeevaiah National Law University అని పేరు పెట్టవచ్చు కదా. This suggestion came from me.

శ్రీ దాడి వీరభద్రరావుః ఛైర్మన్‌గారు చేసింది చాలా అద్భుతమైన సూచన. పెద్దలు దామోదరం సంజీవయ్య గారు మంచి సాహితీవేత్త, న్యాయవాది, మాజీ ముఖ్యమంత్రి . ఈ యూనివర్శిటీకి వారి పేరును పెట్టడం మంచిదే. ప్రభుత్వం దాన్ని ఆమోదిస్తే మంచిదే. సార్, మీ తాలూకు అభిప్రాయాన్ని సభ ఏకగ్రీవంగా ఆమోదించినట్లు ఒక తీర్మానం క్రింద పెట్టండి.

MR.CHAIRMAN: As amended, it will again to the Assembly, what is there.

శ్రీ కె.యస్.లక్ష్మణరావుః సార్, ఈ బిల్లు ద్వారా నేషనల్ అనే పదాన్ని చేర్చడాన్ని నేను కూడా ఆహ్వానిస్తున్నాను. అయితే ఈ యూనివర్శిటీ ఏర్పాటు చేసినపుడు రెండు ఉద్దేశ్యాలు చెప్పారు. అవి-ప్రపంచ స్థాయిలో పోటీ పడుతూ విద్యా ప్రమాణాలను అందించడం, న్యాయశాస్త్ర విద్యలో శాశ్వత ప్రమాణాలు అందించడం . కానీ ఆ యూనివర్శిటీలో వైస్ ఛాన్సలర్ తప్పితే మిగిలి వారెవ్వరూ లేరు. రిజిస్ట్రార్ కూడా ఆచార్య నాగార్జున యూనివర్శిటీ నుంచి డెప్యుటేషన్ మీద ఇక్కడికి వచ్చి పని చేస్తు న్నారు. అందుకని ఫ్యాకల్టీని వెంటనే నియమించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే భవనాలు నిర్మించడానికి స్థలం కేటాయించాలని కోరుతున్నాను. మనం బెంగుళూరులో వున్న నేషనల్ లా యూనివర్శిటీని చూశాం . అది చాలా గొప్పగా పని చేస్తోంది. అవసరమైతే ఒక టీమును అక్కడికి పంపించి, ఆ యూనివర్శిటీ స్వభావంతో మనది కూడా అభివృద్ధి చేయాలని మీద్వారా మంత్రిగారిని కోరు తున్నాను.

శ్రీ ఏరాసు ప్రతాప్‌రెడ్డిః సార్, యల్‌ఓపి గారు ల్యాండు గురించి, అదే విధంగా స్టాఫ్ గురించి సీతారాములుగారు, లక్ష్మణరావు గారు అడగడం జరిగింది. ప్రస్తుతం రెంటల్ బిల్డింగులో యూనివర్శి టీని నిర్వహిస్తున్నాం . మనం ఆశించిన విధంగా అడ్మిషన్స్ రాలేదు . అక్కడ 139 సీట్లుంటే కేవలం 49 మాత్రమే భర్తీ అయ్యాయి. అక్కడ స్టాండర్డ్స్ పెంచాలనే ఆలోచనతో - రెండు, మూడు బ్రాంచ్‌లను ఓపెన్ చేయమని నల్సార్ యూనివర్శిటీ వాళ్లను మేము అడగడం జరిగింది. అయితే వాళ్లు ఏమి చెప్పా రంటే - సబ్ బ్రాంచెస్ పెట్టడం కష్టంగా వుంది, మీకు కావలసిన సూచనలు మేము ఇస్తాం, మా సహ

కారం వుంటుంది, ముందు మీరు పేరు మార్పు చేసుకోండి, నేషనల్ అని మార్చడం వల్ల outside pupil ను ఎట్రాక్ట్ చేయడానికి వీలవుతుంది కాబట్టి ఫస్ట్ పేరు మార్పు చేసుకోండి, దానికి కావలసిన నిధులు, స్టాఫ్‌ను సమకూర్చుకోండి, తర్వాత మా సహకారం అందిస్తామని నల్సార్ వాళ్లు చేసిన సూచనల మేరకు దీన్ని నేషనల్ లా యూనివర్శిటీగా మార్చడం జరిగింది. దీనికి 50 acres of land has already been allotted. కానీ అది డిస్ప్యూట్ లో పడింది. దీని కోసం ఇప్పుడు 15.4ఎకరాలను క్లియర్ చేయడం జరిగింది. భవన నిర్మాణం చేపట్టడానికి 15 ఎకరాలు మనకు రెడీగా వుంది. మనం బిల్డింగ్స్ స్టార్ట్ చేయబోతున్నాం . త్వరలో ఆ లిటిగేషన్ కూడా పూర్తి చేసి ఆ 50 ఎకరాలు తీసుకోవడం జరిగింది.

శ్రీ బి. మోహన్‌రెడ్డిః సార్, వీళ్లు కాలేజీలు పెట్టేటపుడు వున్న ఉత్సాహం పోస్టులు భర్తీ చేయడంలో, మౌలిక సదుపాయాలు కల్పించడంలో చూపించడం లేదు. మీరూ, మేము కూడా వెళ్లాం, బీహార్‌లో నేషనల్ లా యూనివర్శిటీ ఎలా వుందో చెప్పండి. ఏ పద్ధతిలో నడుస్తోంది ఆ కాలేజి?

శ్రీ ఏరాసు ప్రతాప్‌రెడ్డిః ఏ స్థాయిలో మీరు అనుకుంటున్నారో అ స్థాయిలో ఆ కాలేజీ వుండాలనే ఉదేశ్యంతో ఈరోజు ఈ కృషి చేయడం జరుగుతోంది. గౌరవ సభ్యులు స్టాఫ్ గురించి అడిగారు. ప్రొఫెసర్స్ ముగ్గురు, అసిస్టెంట్ ప్రొఫెసర్స్ ఎనిమిది మంది, టీచింగ్ స్టాఫ్ పన్నెండు మంది, నాన్ టీచింగ్ స్టాఫ్ 28మంది, అవుట్ సోర్సింగ్ క్రింద 31 మంది, రెగ్యులర్ క్రింద 28 మంది - టోటల్ స్టాఫ్‌తో ఈ రోజు వీళ్లందరినీ అపాయింట్ చేయడానికి we have taken a decision.

మ.2.00

అధ్యక్షా, వీరందరినీ నియమించడానికి కావలసిన బడ్జెట్‌ను కూడా ఇవ్వడం జరిగింది. అదే విధంగా, 2008-09 సంవత్సరంలో కేవలం రు.55లక్షలు మాత్రమే బడ్జెట్‌లో కేటాయిస్తే, 2009-10 వ సంవత్సరానికి వచ్చే సరికి రు.1కోటి కేటాయించడం జరిగింది. 2010-11వ సంవత్సరానికి రు.4.12కోట్లు కేటాయించడం జరిగింది. 2011-12వ సంవత్సరానికి రు.7.15కోట్లు మనం కేటాయించి, ఖర్చు చేయబోతున్నాం. ఇంకా రు.2.50కోట్లు రిలీజ్ చేసేది ఉంది. అది కూడా రిలీజ్ చేయడం జరుగుతుంది. 2012-13వ సంవత్సరానికి రు.10కోట్లు ఖర్చు పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, పేరు గురించి చెప్పమనండి.

శ్రీ ఏరాసు ప్రతాప రెడ్డి ః అధ్యక్షా, ఈ సజెషన్‌ను కౌన్సిల్‌కు పంపిస్తాము. ఇక్కడ ఆమోదించిన తరువాత, we will certainly send it to the Legislative Council because Legislative Council has to approve it…..

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా, ఇక్కడ ఆమోదించి అక్కడ అసెంబ్లీకి పంపిద్దాం.

MR. CHAIRMAN ః Whatever amendment we want we can do the amendment before the House. It is for the Legislative Council that whoever it may be the authority … as amended it will go to the Legislative Assembly and then to the executive Council. No problem, then what for this bill? We have right to amend the bill. Let it be approved it goes to the Assembly.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, అఫీషియల్ అమెండ్‌మెంట్‌ను మంత్రి గారు మూవ్ చేస్తే, ఇక్కడ మనం ఆమోదించిన తరువాత అసెంబ్లీకి పంపించవచ్చు.

MR. CHAIRMAN: The suggestion came for the consideration of the Government. Sri. Damodaram Sanjeevaiah, Andhra Pradesh National Law University, Let it go to the Legislative Assembly and let the Legislative Assembly consider it and pass on it to the concerned executive Council. Let every thing is connected with the National Name. He was a National Leader as also a Union Cabinet Minister. He was also a Law Minister and also worked under Rajaji, he worked in the Prakasham Gari Cabinet and he further worked under Gopal Reddy Cabinet as a Minister and he worked for the formation of Andhra Pradesh under Neelam Sanjeeva Reddy. He succeeded a Chief Minister and was also twice a Labour Minister, Industrial Minister and National Congress President. What is this? ఇంతకు ముందే ఏదో ఒక పేరు ఉంటే అమెండ్‌మెంట్ తీసుకురావాల్సిన అవసరం లేదు. పేరు లేదు, బ్లాంక్‌గా ఉంది కాబట్టి ఫిలప్ చేస్తున్నాం.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, అది కూడా కౌన్సిల్ నుండి చేస్తున్నాం. అసెంబ్లీ వేరు, కౌన్సిల్ వేరు. ఇది పెద్దల సభ. కౌన్సిల్‌లో మేధావులు ఉంటారు కాబట్టి దానికి ఒక అర్థం ఉంటుంది.

మిస్టర్ ఛైర్మన్ ః ముందుగానే ఒక పేరు పెట్టి ఉంటే అది వేరే సంగతి. ఇప్పుడు పేరు లేదు కాబట్టి నామకరణం చేస్తున్నాం. గతంలో హౌస్ కమిటీ పాట్నా వెళ్లినప్పుడు చాణుక్య రాజా పేరు మీద అక్కడ నేషనల్ లా యూనివర్శిటీ ఉందని వాళ్లు చెప్పారు. అది నా మైండ్‌లో ఉంది. అప్పుడు ఆ కమిటీలో మోహన్ రెడ్డి గారు, సీతారాములు గారు, పువ్వాడ నాగేశ్వరరావు గారు కూడా ఉన్నారు. అక్కడ యూనివర్శిటీకి నేషనల్ లీడర్ పేరు, పాట్నాకి సంబంధించి పెట్టడాన్ని చూశాం.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, పేరుతో స్ఫూర్తి రావాలి.

మిస్టర్ ఛైర్మన్ ః అవును, ఇన్‌స్పిరేషన్ రావాలి.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, మంత్రి గారు మంచి క్రీడాకారుడు.

శ్రీ ఏరాసు ప్రతాప రెడ్డి ః అధ్యక్షా, ఇక్కడ హౌస్‌లో పాస్ చేసి పంపిస్తే, మరల దానిని అసెంబ్లీకి పంపడానికి మాకేమి అభ్యంతరం లేదు.

MR. CHAIRMAN: The Government came with a sportive spirit and when there is a point or reason….. When it came from the House and that too from the Hon'ble Members and there is a unanimous voice from this August House.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, కొన్ని బిల్లులు ఇక్కడ కూడా ప్రవేశ పెట్టాలని గతంలో ఒకసారి మీరు చెప్పారు. ఇక్కడ పాస్ అయిన తరువాత అసెంబ్లీకి పోవాలని కూడా చెప్పారు. ఎప్పుడూ అక్కడ పాస్ అయి ఇక్కడకు రావడం తప్ప, ఇక్కడ నుండి ముందుగా పాస్ చేసి పంపించిన సందర్భాలు లేవు. మీరు చెప్పిన దానిని అమలు పరచడం లేదు.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ ః అధ్యక్షా, మంత్రి గారు ఒకవేళ దీనిని వేరే విధంగా పరిశీలించాలనుకుంటే తరువాతనే ఈ బిల్లుని మనం పాస్ చేద్దాం. మనకేమీ తొందరలేదు.

మిస్టర్ ఛైర్మన్ ః అదేం లేదు.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా, దామోదం సంజీవయ్య గారి పేరుతో నేషనల్ యూనివర్శిటీకి నామకరణం జరగాలని సభ ఏకగ్రీవంగా సూచించిన దానికి, ఛైర్మన్ గారు చేసిన సూచనకు .. ..

MR. CHAIRMAN: No. No. Suggestion came from this August House and the Government took it in a right sense and they are now moving. The House is expecting amendment from the Government.

శ్రీ దాడి వీరభద్రరావు ః (మంత్రి గారిని ఉద్దేశించి) అఫీషియల్ అమెండ్‌మెంట్‌ను ప్రభుత్వం తరపున మీరే మూవ్ చేయాలి సర్.

MR. CHAIRMAN: How it came to my mind and every one also…. మోహన్ రెడ్డి గారు చెప్పినట్లు, మేము పాట్నా వెళ్లి వచ్చిన తరువాత స్ఫూర్తి వచ్చింది. అన్నింటికీ పేరు పెట్టుకున్నాం కాబట్టి దీనికి కూడా ఒక పేరు పెట్టవలసిన అవసరం ఉంది. Because National University. They are inviting students from different states also … మన వాళ్లు కూడా అక్కడ చదువుకుంటున్నారు. మోహన్ రెడ్డి గారు చెప్పినట్లు.. ఇది పెద్దల సభకు వచ్చింది కాబట్టి ఈ సజెషన్ వచ్చింది. మెకానికల్‌గా

ఏమీ చేయలేదు. He gave suggestions also. బిల్లును ఇక్కడే ఇంట్రడ్యూస్ చేసి ఉంటే ముందుగానే పేరు నిర్ణయించి పంపించే వాళ్లం.

SRI A. PRATAP REDDY: Sir, Under Clause (2) for the word that "Andhra Pradesh National Law University Act., 2008", "Sri Damodaram Sangeevaiah Andhra Pradesh National Law University Act"., shall be modified.

(హర్షద్వానాలు)

MR. CHAIRMAN: Law Minister is also an advocate.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు సభ తాలూకు అభిప్రాయాన్ని, ఛైర్మన్ గారి తాలూకు అభిప్రాయాన్ని కూడా దృష్టిలో పెట్టుకొని ఒక మంచి నిర్ణయాన్ని తీసుకొన్నందుకు వారికి అభినందనలు తెలియపరుస్తూ, ఇదే స్ఫూర్తిని మిగిలిన మంత్రులు కూడా తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

(సభలో నవ్వులు)

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు : అధ్యక్షా, మంత్రి గారు స్పోర్టివ్‌గా తీసుకున్నందుకు ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రి గారు లా చేశారు. He is a son of great Advocate. Worthy son of worthy father.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించినది కాకపోయినా నేను మంత్రి గారిని మరొకటి కోరుతున్నాను. హైకోర్టు బెంచ్‌స్ ఒకటి కాని, రెండు కాని కోస్తాంధ్రలో, రాయలసీమలో ఏర్పాటు చేయాలని మనం చాలా కాలంగా కోరుతూ వస్తున్నాం. లాస్ట్ టైం ప్రశ్న అడిగినప్పుడు కూడా మంత్రి గారు సానుకూలంగా స్పందించి, దానికి తగిన నిర్ణయాన్ని త్వరలో తీసుకుంటామని చెప్పారు. మంత్రి గారు దీని మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో హైకోర్టు చీఫ్ జస్టిస్ గారు కూడా మాకేమి అభ్యంతరం లేదని తెలియపరచడం జరిగింది. చాలా రాష్ట్రాలలో హైకోర్టు బెంచెస్ ఉన్నాయని తెలిసింది. తమరు కూడా ఈ విషయంపై ఒకసారి రాష్ట్రపతికి రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. ఇప్పటికే చాలా ఆలస్యమైంది. మంత్రి గారు తగిన శ్రద్ధ తీసుకొని, కనీసం రెండు హైకోర్టు బెంచెస్‌ను అంధ్రా ప్రాంతంలో ఒకటి, రాయలసీమ ప్రాంతంలో ఒకటి

ఏర్పాటు చేయడానికి తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను. హామీని ఇవ్వమని మంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్ : అధ్యక్షా, ఈ లా యూనివర్శిటీని శాంక్షన్ చేసేటప్పుడు మూడు సెంటర్లలో మూడు కాలేజీలను ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని తీసుకోవడం జరిగింది. ముందుగా విశాఖపట్టణంలో, తరువాత, నిజామాబాద్‌లో, తరువాత, తిరుపతిలో కాని కడపలో కాని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మిగతాచోట్ల నెలకొల్పారో లేదో నాకు తెలియదు కాని నిజామాబాద్‌లో ఇంతవరకు ఏమీ లేదు. మేమైతే 50 ఎకరాలను కూడా ఆలాట్ చేయడం జరిగింది. దానిని ఏమైనా టేకప్ చేస్తున్నారా? ఈ విషయంపై చెప్పవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

2.10PM

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : అధ్యక్షా, వైజాగ్‌లో పెట్టినప్పుడు సరైన స్పందన లేనందుకే ఈ మూడు ప్రాంతాలలో మీరేమైనా బ్రాంచెస్ తీసుకుంటారా అని మేము నల్సార్ యూనివర్శిటీని అడగడం జరిగింది. వారి సజెషన్ మేరకే ఈ రోజు తీసుకోవడం జరిగింది. ఇప్పుడు వైజాగ్ లో మొదలు పెట్టాము. అది కూడా రెంటెడ్ బిల్డింగ్‌లో ఉన్నాము. ఈరోజు నిధులు కేటాయించాము. తప్పకుండా మూడు ప్రాంతాలలో ఈ యూనివర్శిటీని ఫుల్‌ఫ్లెడ్జ్‌గా చేయడం జరుగుతుందని సభా ముఖంగా తెలియచేస్తున్నాను.

(సభ్యుల హర్షధ్వానాలు)

శ్రీ దాడి వీరభద్రరావు : హైకోర్టు బెంచ్ గురించి కూడా చెప్పండి సార్.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : ఇప్పుడు చెప్పడం కరక్ట్ కాదనుకుంటాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సబ్జెక్ట్ ఇదే సార్. ఫరవాలేదు చెప్పండి.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి : గతంలో ఒకసారి రిజెక్ట్ అయింది. ఈ సారి మళ్లీ మూవ్ చేస్తున్నాము. ఎందుకంటే లిటిగేషన్స్ ఎక్కువ పెరిగిపోవడము, స్పీడీ డిస్పోజల్ లేకపోవడం, క్లైంట్స్‌కు సంబంధించిన ఖర్చు వంటి విషయాల దృష్ట్యా ఇటు ఆంధ్రా ప్రాంతంలోగానీ, అటు రాయలసీమ ప్రాంతంలో గానీ, రెండు సెపరేట్ బెంచెస్ ఏర్పాటు చేయాలనేది except Telangana Area ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నటువంటి

దాదాపు అన్ని బార్ అసోసియేషన్ నుండి ఈ డిమాండ్ ఉన్నది. వారు నిరాహార దీక్షలు చేయడం జరుగుతోంది. దీనిని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లాము. మళ్లా రిజెక్ట్ కాకుండా ఎటువంటి చర్యలు తీసుకోవాలో, అటువంటి సూచనలు తీసుకుని మూవ్ చేయాలనే విషయం పరిశీలనలో ఉంది. తప్పకుండా దీనిని పరిశీలించడం జరుగుతుందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావుః రిటైర్డ్ ఛీఫ్ జస్టిస్ గారు ఒక ప్రకటన చేశారు. అదేమింటే ఈ సారి మాకెటువంటి అభ్యంతరం లేదు, ప్రభుత్వం నుండి ప్రతిపాదనలు వస్తే హైకోర్టుకు ఎటువంటి అభ్యంతరం లేదు అన్నారు కాబట్టి దానిని ప్రభుత్వం రికార్డులలోకి తీసుకుంటే సరిపోతుంది.

SRI ERASU PRATHAP REDDY: Definitely, it will be considered పరిశీలనలో ఉన్నది తప్పకుండా దానిని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువెడతాము.

శ్రీ మహ్మద్ జానీః సార్, గుంటూరులో కూడా హైకోర్టుకు సంబంధించి ఒక బ్రాంచ్ పెట్టాలని కోరాము. దానిపై మంత్రిగారిని చెప్పమని తమద్వారా కోరుతున్నాను.

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి ః కోర్టులు ఎక్కడ పెట్టాలి, ఎలా పెట్టాలనేది మా చేతుల్లో ఉండదు. మొత్తం ఈ ప్రాసెస్ అంతా డిస్టెన్స్, క్లైంట్స్ కన్వీనియన్స్, లిటిగేషన్స్ ఆధారంగా జ్యూరిడిక్షన్, హైకోర్టు నిర్ణయం తీసుకుంటుంది. గుంటూరులో కావాలి, కర్నూలు లో కావాలి, విజయవాడలో కావాలంటే పెట్టలేము అధ్యక్షా.

శ్రీ మహ్మద్ జానీః రిక్వెస్ట్ చేశాము. దానికి మంత్రిగారు ఈ విధంగా అంటే ఎలా .......

శ్రీ ఏరాసు ప్రతాపరెడ్డి ః గౌరవ సభ్యుల బాధను నేను అర్థం చేసుకుంటాను సార్. నేను మామూలుగానే చెప్పాను. గౌరవ సభ్యులకు బాధ కలిగించేవిధంగా మాట్లాడి ఉంటే మన్నించమని కోరుతున్నాను.

MR. CHAIRMAN: We will separately discuss on this issue.

**L.A.BILL NO. 25 OF 2011**

SRI ERASU PRATHAP REDDY: Chairman Sir, I beg to move for an amendment in the Bill:

"that the Andhra Pradesh National Law University Act, 2008" shall be substituted in the Paragraph No. 2 at Page No.2 with an amendment of "Sri Damodaram Sanjeevaiah Andhra Pradesh National Law University Act, 2008"

"that the Andhra Pradesh National Law University" shall be substituted in the paragraph No.3 at Page No.2 with an amendment of "Sri Damodaram Sanjeevaiah Andhra Pradesh National Law University."

"that the Andhra Pradesh National Law University" shall be substituted in the paragraph No.4 under Sub Section (1) at Page No.2 with an amendment of "Sri Damodaram Sanjeevaiah Andhra Pradesh National Law University"

"that the "Establishment of the Andhra Pradesh National Law University" shall be substituted in the last paragraph under Sub Section (2) at Page No.2 itself with an amendment of "the Establishment of Sri Damodaram Sanjeevaiah Andhra Pradesh National Law University" be taken into consideration.

MR. CHAIRMAN: Now, the question is:

"that the Andhra Pradesh National Law University Act, 2008" shall be substituted in the paragraph No. 2 at Page No.2 with an amendment of "Sri Damodaram Sanjeevaiah Andhra Pradesh National Law University Act, 2008"

"that the Andhra Pradesh National Law University" shall be substituted in the Paragraph No.3 at Page No.2 with an amendment of "Sri Damodaram Sanjeevaiah, Andhra Pradesh National Law University."

"that the Andhra Pradesh National Law University" shall be substituted in the Paragraph No.4 under Sub Section (1) at Page No.2 with an amendment of "Sri Damodaram Sanjeevaiah Andhra Pradesh National Law University"

"that the "Establishment of the Andhra Pradesh National Law University" shall be substituted in the last paragraph under Sub Section (2) at Page No.2 itself with an amendment of "the Establishment of Sri Damodaram Sanjeevaiah Andhra Pradesh National Law University" be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI ERASU PRATHAP REDDY: Chairman Sir, I beg to move:

"that the Andhra Pradesh University of Law Bill 2011 (L.A. Bill No.25 of 2011) (As passed by Andhra Pradesh Legislative Assembly) as amended by Sri Damodaram Sanjeevaiah Andhra Pradesh National Law University Act. 2008” be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"that the Andhra Pradesh University of Law Bill 2011 (L.A. Bill No.25 of 2011) (As passed by Andhra Pradesh Legislative Assembly) as amended by Sri Damodaram Sanjeevaiah Andhra Pradesh National Law University Act. 2008” be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. BILL NO. 1 OF 2012**

SRI KASU VENKATA KRISHNA REDDY (MINISTER FOR CO-OPERATION): Chairman Sir, I beg to move:

"that the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 2012 (L.A. Bill NO.1 of 2012) (As passed by Andhra Pradesh Legislative Assembly) be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"that the Andhra Pradesh Cooperative Societies (Amendment) Bill, 2012 (L.A. Bill NO.1 of 2012) (As passed by Andhra Pradesh Legislative Assembly) be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

Now, the Minister for Co-operation may explain the salient features of the Bill.

శ్రీ కాసు వెంకట కృష్ణారెడ్డి ( నర్సారావు పేట ) ః 1964 ఆంధ్రప్రదేశ్ సహకార చట్టములోని సెక్షన్ 31 ప్రకారం మరియు 115 –డి ప్రకారం సహకార సంఘం పాలకవర్గం పదవీకాలం 5 సంవత్సరములు. వారి పదవీకాలం ముగియుటకు ముందు రిజిస్ట్రారు ఎన్నికలు నిర్వహించవలసి

ఉంటుంది. ఏదైనా సంఘమునకు సెక్షన్ 34 కింద సూపర్ సీడ్ చేసినట్లయితే ఆ సంఘమునకు ఆరునెలలలోపల ఎన్నికలు జరపాలి. అయితే, మన రాష్ట్రంలో 2949 పాక్స్, 22 డిసిసిబిలకు అక్టోబరు 22న ఎన్నికలు జరిగాయి. ఈ సంఘం యొక్క పాలకవర్గం పదవీకాలం 2010 అక్టోబరు 20 తేదీతో ముగిసినది. భారత ప్రభుత్వం మరియు నాబార్డుతో ఒప్పందం కుదుర్చుకుని వెద్యనాథన్ సిఫారసులను అమలు చేయడానికి మన రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించినది. ఈ ఒప్పందం ద్వారా సహకార సంఘాలలో రూ.1806 కోట్లు రివైవల్ ప్యాకేజీ మంజూరు చేయబడిందని ఈ సందర్భంగా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రప్రభుత్వం పాక్స్ మరియు డిసిసిబిలకు కొన్ని చట్టపరమైన, వ్యవస్థాగతమైన సంస్కరణలు చేయుటకు అంగీకరించినది. సంస్కరణల ప్రగతి పరిరక్షించుటకు గాను ఒక మంత్రివర్గ ఉపసంఘమును నియమించింది. ఉపసంఘం ఇంతవరకు 8 సార్లు సమావేశమైంది. ఇంకనూ కొన్ని అంశాలు పరిష్కారం కొరకు చర్చించవలసి ఉన్నది. అందువల్ల ఆంధ్రప్రదేశ్ సహకార చట్టం 115 -డి సబ్‌సెక్షన్ 16కు సవరణ ద్వారా ఈ క్రింది వాక్యము జతపరచడమైనది. ప్రభుత్వం ప్రత్యేక ఆదేశముల ద్వారా సహకార సంఘముల పాలకవర్గం యొక్క పదవీకాలం ఒక దఫా 6 నెలలకు మించకుండా మొత్తం కాలం ఒక సంవత్సరం మించకుండా ఎన్నికైన పాలకవర్గాల పదవీకాలం పొడిగించవచ్చును. పైన పేర్కొన్న వైద్యనాథన్ ప్యాకేజీలోని సంస్కరణల అమలు ఇంకనూ పూర్తి కానందున, మొదటి సారి అనగా 2010, అక్టోబర్ 21 మరియు 25వ తేదీలలో ముగిసిన పాలకవర్గ పదవీకాలం మొదటి సారి ఆరు నెలలు మరియు రెండవ పర్యాయము ఆరు నెలలు అనగా మొత్తం సంవత్సరం పొడిగించడమైనది. అట్టి పొడిగింపబడిన కాలము 2011, అక్టోబరు 21 మరియు 25వ తేదీతో ముగిసినది. కానీ, మంత్రివర్గ ఉపసంఘము తమ నివేదికను ఇంతవరకూ సమర్పించనందున ప్రభుత్వం మరల ఒక ఆర్డినెన్స్ ద్వారా మూడవసారి ఆరునెలలు పొడిగించుటకు జారీచేయడమైనది. ఈ ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల పదవీకాలం 2011, అక్టోబరు 21, 25 నుండి ఆరు నెలలు పొడిగించబడి ఏప్రియల్ 21, 25వరకూ పొడిగించబడింది. అయితే, ఈ ఆర్డినెన్స్ శాసనసభ ఆమోదం పొందుటకు వ్యవధి సరిపోనందున, ప్రస్తుత ఆర్డినెన్స్ 2 / 12 గవర్నర్ గారు జారీ చేశారు. ప్రస్తుతం ఈ ఆర్డినెన్స్ చట్టముగా మారినచో ఆంధ్రప్రదేశ్ సహకార చట్టము సవరణ జరిగి ఎన్నికైన పాలకవర్గం పదవీ కాలం ఒక సంవత్సరం అనగా మొత్తం రెండు సంవత్సరాలు పొడిగించుటకు వీలు కలుగుతుంది. ఈ బిల్లును గౌరవ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ గంగాధర్ గౌడ్, ఉల్లోళ్ల ( అసెంబ్లీ ) : అధ్యక్షా, 2006వ సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి వైద్యనాథన్ కమిటీని సిఫారసులకనుగుణంగా రూ.1806కోట్లతో ప్యాకేజీని ఇవ్వడం జరిగింది. అయితే, ఈ సొమ్మును ఆప్కాబ్‌లో, డిసిసిబిలో, డిపాజిట్లుగా చేశారు తప్ప, నాబార్డు ద్వారా ప్రభుత్వం ఏదైతే ఒప్పుకుందో ఆ సొసైటీ రీస్ట్రక్చరింగ్ లక్ష్యాన్ని ఇంతవరకూ పూర్తి చేయలేదు. సొసైటీ ద్వారా ఋణాలు ఇవ్వకుండా ఆ సొమ్మునంతా డిపాజిట్లుగా పెట్టుకున్నారు. సంఘాలలో గల ఇంబాలెన్స్‌ని వైప్ ఔట్ చేయడానికి, పునరుద్ధరణ చేయడానికి గాను ఇవ్వబడిన ప్యాకేజీ యొక్క లక్ష్యం

నెరవేరడం లేదు. మీ ద్వారా నేను మంత్రిగారిని కోరేదేమంటే ఇప్పటికీ వ్యాపార రూపంలో మొత్తం డబ్బు ఉన్నదే తప్ప ఋణాలు ఇవ్వడానికి సంఘాలకు విడుదల చేయడం లేదు.

మ.2.20/ఐకెఆర్/కెఎమ్

రూ. 1806 కోట్ల నిధులను సంఘాలకు యిచ్చినట్లయితే, వారు దీని ద్వారా రైతుల దగ్గర వరి ధాన్యం లేక యితర పంటలను కొనుగోలు చేయడానికి, అదే విధంగా వ్యాపారాలు చేసుకోవడానికి, ఉపాధి క్రింద ఉన్నటువంటి యువతకు రుణాలివ్వడం వంటి వాటి ద్వారా ఈ నష్టాలు అన్నీ రీకూప్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. డి.సి.సి.బి. బిల్లు ఆప్కాబ్‌లో డిపాజిట్ చేసుకుంటే దాని ద్వారా కొంత వడ్డీ వస్తుంది గానీ ఈ లక్ష్యం నెరవేరదని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

115 డి సబ్ సెక్షన్ 16 ద్వారా ఏదైతే సవరణ తీసుకువచ్చారో, ఇంతకుముందే దానిని ఎక్స్‌టెన్షన్ చేశారు. ఈ రీస్ట్రక్చరింగ్ కార్యక్రమం క్రింద ఏదైతే ఒక లక్ష్యం పెట్టుకున్నటువంటి సందర్భంలో రూ. 1806 కోట్లు ఆప్కాబ్‌లో, డిసిసిబిలో పెట్టకుండా రిలీజ్ చేయడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయాలని అధ్యక్షుల ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ప్రత్యక్ష ఎన్నికలు గతంలో జరిగాయి. క్యాబినెట్‌లో ఈ ఎన్నికల విషయం చర్చకు వచ్చినట్లు వార్తా పత్రికలలో చదవడం జరిగింది. ప్రత్యక్ష ఎన్నికలు జరిపే ఆలోచన ఏమైనా ప్రభుత్వానికి ఉందా? ప్రత్యక్ష ఎన్నికల ద్వారా అయితేనే రైతాంగానికి కొంత మేలు చేకూర్చే అవకాశం ఉంటుంది కాబట్టి గతంలో కూడా ఆ విధంగా జరిగినాయి కాబట్టి అటువంటి అవకాశం యివ్వాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ సహకార పరపతి సంఘాల ఎన్నికలకు సంబంధించి ఇప్పటికే ఆరు నెలలు ఒకసారి, మరో ఆరునెలలు యింకొకసారి వాయిదా వేశారు. మళ్లీ రెండు సంవత్సరాలు సమయం పొడిగించడం అనేది అప్రజాస్వామికం. ఎన్నికలు జరిపితే తప్ప న్యాయం జరుగదు. రైతులు ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నారు. ఈ ఎన్నికలు జరగకుండా పదేపదే వాయిదా పడుతుండడం, మంచి పద్ధతికాదని నా అభిప్రాయం. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలు జరగడం లేదు. రైతాంగానికి సంబంధించిన ఈ సహకార పరపతి సంఘాల ఎన్నికలు కూడా జరగకపోవడం మంచి పద్ధతి కాదు. ఈ కారణం చేతనే, ఈ బిల్లును నేను వ్యతిరేకిస్తున్నాను. ఎన్నికలు జరపాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ జల్లి విల్సన్ : సహకార రంగంలో ఉన్నటువంటి సొసైటీలలో రకరకాల ఎన్నికలు జరుగుతున్నాయి. అర్బన్ బ్యాంకులకు చెందిన సంఘాలు కూడా వారి పద్ధతిలో వారు ఎన్నికలు

జరుపుకుంటున్నారు. అదే విధంగా సొసైటీలుగా ఉన్నటువంటి టీచర్ల సంఘాలు లేదా యితర కోఆపరేటివ్ సంఘాల పేర్లతో ఉన్న సంఘాలు కూడా వేరుగా ఎన్నికలు జరుపుకోవడం అనేది జరుగుతోంది. కోఆపరేటివ్ రిజిస్ట్రార్ కొన్ని రకాల ఎన్నికలను జరిపించడం జరుగుతోంది. 1964 సొసైటీల చట్టం, 1995 చట్టం కంపెనీల పేరు మీద మార్చుకుంటూ ఉన్నారు. పాల సొసైటీలు కూడా ఉన్నాయి. దీని వల్ల సహకార రంగం అనేది స్ఫూర్తికే యిబ్బంది కలిగించేటటువంటి పరిస్థితి కనిపిస్తోంది. ఏది ఏమైనా, కాల పరిమితి ప్రకారం సొసైటీల యొక్క ఎన్నికలు సక్రమంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే స్థానిక సంస్థల ఎన్నికలన్నీ వాయిదా పడుతున్నటువంటి పరిస్థితుల్లో సొసైటీల ఎన్నికలు కూడా వాయిదా వేసుకుంటూ వెళ్లడం సరైనది కాదు. ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ పరిధిలోకి గానీ లేక ఎలక్షన్ కమీషన్ పరిధిలోకి గానీ తీసుకువచ్చి సక్రమంగా ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వాన్ని తమరి ద్వారా నేను కోరుతున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ఈ సవరణ బిల్లును ఆమోదించడం కష్టం. పునరుద్ధీకరణ ప్యాకేజిని అమలు చేయడం కోసం, అందుకు కావలసిన సంస్కరణలను తీసుకురావడం కోసం, మంత్రి వర్గం ఎనిమిది సార్లు సమావేశమయిందని, ఎనిమిది సార్లు సమావేశమైనా ఎటువంటి నిర్ణయం తీసుకోలేకపోయిందని, అందువల్ల ఎన్నికలను వాయిదా వేస్తుందని చెప్పడం ఎలా ఉందంటే ఎన్నికలు వాయిదా వేయాలని చెప్పి అనుకుని ఈ నిర్ణయాలను మీరు వాయిదా వేస్తూ వస్తున్నారా లేక నిజంగానే ప్రభుత్వం తేల్చుకోలేక వాయిదా వేస్తున్నారా? ఇది చాలా అన్యాయమైన అంశం. సహకార పరపతి సంఘాల లాంటి సంస్థలకు ఎన్నికలు వాయిదా వేసుకుంటూ పోతే ఒక బాడ్ మెస్సేజ్ యివ్వడం అనేది జరుగుతుంది. అందువల్ల, ఇది కష్టంగా ఉన్నప్పటికీ ఖచ్చితంగా అక్టోబర్, 2012 లోగా మేము ఎన్నికలు జరుపుతామని చెప్పి మంత్రిగారు హామీని యివ్వగలరా ? మంత్రిగారు హామీ ఆ విధంగా యివ్వగలరని చెప్పి మేమయితే అభిప్రాయపడడం లేదు. మళ్లీ 2012 తర్వాత యింకొక సవరణ తెస్తారేమోనని మేము భయపడుతున్నాము.

శ్రీ బి.మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఈ ప్రత్యక్ష ఎన్నికలు జరిపితే బాగుంటుంది. ఎందుకంటే పరోక్ష ఎన్నికల వల్ల అనేక రకాల రాజకీయాలు జరుగుతూ ఉన్నాయి. ఈ బిల్లులో ప్రత్యక్ష ఎన్నికలు అనే పద్ధతిలో సవరణ తీసుకువస్తే బాగుంటుందని నా ఆలోచన. టీచర్ల సొసైటీలే కాక యింకా అనేక రకాల సొసైటీలు ఉన్నాయి. వీటికి ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహిస్తే చాలా లాభాలుంటాయి కాబట్టి ఈ విషయాన్ని బిల్లులో చేర్చడానికి మీ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రాజేంద్రప్రసాద్ గారూ, ఏదైనా సలహా ఉంటే చెప్పండి.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ ( స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, ఇప్పటికే సహకార సంఘాల ఎన్నికలు జరగ వలసి సంవత్సరం, ఆరు మాసాలు అయింది. ఇప్పుడు మళ్లీ రెండు సంవత్సరాల కాలానికి సవరణను అడుగుతున్నారు. సవరణ ఇప్పటినుంచి రెండు సంవ త్సరాలకు అడుగుతున్నారా లేక గడచిన సంవత్సరం ఆరు మాసాలు కలిపి మరో ఆరు నెలల సమయం కోసం సవరణ అడుగుతారా? ఈ విషయంలో క్లారిటీ కావాలి. మంత్రిమండలి ఎన్నికలను నిర్వహించడానికి ఒక నిర్ణయం తీసుకుందని నిన్ననే వార్తాపత్రికలలో చూశాము. ఎన్నికలు జరపడానికి మీరు నిర్ణయం తీసుకున్నప్పుడు మరలా ఈ సవరణ ఎందుకు? అంటే ప్రభుత్వం ఎవరిని మోసం చేయదలచుకున్నదనే విషయాన్ని స్పష్టంగా నేను అడుగుతున్నాను. సహకార సంఘాలు కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతనే తీవ్రంగా దెబ్బ తింటున్నాయి. పంచాయితీలకు గానీ, మున్సిపాలిటీలకు గానీ, సహకార సంఘాలకు గానీ ఎన్నికలు జరగవు. ఈ విధంగా అయితే ఎలా? ప్రత్యక్ష పద్ధతిలో ఎన్నికలు నిర్వహిస్తారా లేదా అసలు ఎన్నికలు నిర్వహించే ఉద్దేశ్యమే ప్రభుత్వానికి లేదా అనేది స్పష్టంగా తెలియజేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డి ( ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు ) : అధ్యక్షా, వైద్యనాథన్ కమిటీని అడ్డం పెట్టుకుని ఎన్నికలు రెండు సంవత్సరాలు వాయిదా వేయడం అనేది ఇప్పటికే పతనావస్థలో ఉన్న సహకార వ్యవస్థ అనేక లోటుపాట్లతో నడుస్తూ ఉంది. ఒక రాంగ్ మెస్సేజ్ క్రిందికి వెళ్తుంది. అందువల్లనే ఈ బిల్లును ఆమోదించడం చాలా కష్టంగా ఉంటుంది. ఎన్నికలకు స్పష్టమైన హామీ యిస్తే గానీ సరిగా అర్థం చేసుకోవడానికి కష్టంగా ఉంటుంది. క్రిందకు మాత్రం ఒక క్లియర్ మెస్సేజ్ మీరు పాస్ ఆన్ చేయవలసిన అవసరం ఉందని తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

శ్రీ ఆర్. పద్మరాజు ( అసెంబ్లీ ) : అధ్యక్షా, ఈ ఆంధ్రప్రదేశ్ సహకార సంఘాల బిల్లు, 2012 నేను హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్, నాబార్డు వారితో చేసుకున్నటువంటి ఒప్పందం ప్రకారం ముఖ్యంగా వైద్యనాథన్ సిఫారసుల మేరకు సహకార సంఘాలకు సుమారు రూ. 1806 కోట్ల నిధులు రావడం కూడా జరిగింది. ఈ విధంగా ప్రాథమిక సహకార సంఘాలు గానీ, డి.సి.సి. బిల్లు గానీ పటిష్టం చేయాలనేటటువంటి ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఒప్పందాన్ని తీసుకురావడం జరిగింది. తదనుగుణంగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఒక మంత్రి వర్గ ఉపసంఘాన్ని కూడా ఏర్పాటు చేయడం, ఆ ఉపసంఘం కూడా ఇప్పటికే ఎనిమిది సార్లు వారి యొక్క సమావేశాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఈ సంస్కరణలు తీసుకురావడం వల్ల క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ఈ సంఘాలన్నీ కూడా పటిష్టపరచాలనేటటువంటి ఒక సదుద్దేశ్యంతో చేసిన నిర్ణయం. మీకు తెలుసు. సహకార సంఘాలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక సారి ఎన్నికలు జరగాలనే ఆనవాయితీ ఉన్నప్పటికీ కూడా కొన్ని కారణాల

రీత్యా ఎన్నికలు కొంచెం వాయిదా వేయడం జరిగింది. ముఖ్యంగా మీ ద్వారా కోరేదేమంటే, ఈ రాష్ట్ర మంత్రి వర్గ ఉపసంఘం వీలైనంత త్వరలో ఆ సంస్కరణల విషయంలో శ్రద్ధ వహించి త్వరగా ఆ ప్రక్రియను పూర్తి చేసి వీలైనంత త్వరగా సహకార సంఘాల ఎన్నికలను జరిపించాలని తమద్వారా కోరుతున్నాను. నిన్ననే రాష్ట్ర ముఖ్య మంత్రి, వారి మంత్రివర్గ సహచరులంతా సహకార సంఘాల ఎన్నికలు రాబోయే ఏప్రిల్ నెలలోనే పెట్టాలనే ఆలోచన చేస్తున్నట్లుగా వినడం జరిగింది. ఏది ఏమైనా, ఖచ్చితంగా నిర్ణీత సమయంలో ఎన్నికలు పెట్టడం ద్వారా ప్రాథమిక సహకార సంఘాలలో చక్కని స్ఫూర్తి వస్తుంది. అక్కడ మంచి సేవలందించడానికి దోహదపడుతుందనే విషయాన్ని నేను ప్రగాఢంగా విశ్వసిస్తూ ఈ బిల్లును హృదయ పూర్వకంగా సపోర్ట్ చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : దాడి వీరభద్రరావుగారూ, మోహన్ రెడ్డిగారూ, సమయం 2.30 అయినాక ఈ పెద్దల సభలోని సభ్యులు కనీసం నీరసంగా కనిపిస్తారని భావించాను. అన్నం తిన్నాక నీరసం, అన్నం తినక ముందు నీర్సం.

శ్రీ బి.మోహన్ రెడ్డి : (మైకు లేకుండా) : అధ్యక్షా, తమరు మాటలతో సభ్యులకు టానిక్ యిస్తున్నారు.

(సభలో నవ్వులు)

మిస్టర్ ఛైర్మన్ : సమయం 2.30 అయినా ఇంత ఫుల్ అటెండెన్స్, గమ్మున ఉంటారేమోనని అనుకున్నాను. ఇది పెద్దల సభనా? ఎక్కడా, ఎవరిలో ఎటువంటి నీర్సం లేదు. We are all looking like youngsters. We are all working like a team spirit. It is already 2.30 p.m., it seems that there is a strong will towards all the Members to participate in the debate.

మ.2.30

శ్రీ కాసు వెంకటకృష్ణా రెడ్డి ః అధ్యక్షా! గౌరవ సభ్యులు గంగాధర్ గారు, సీతారాములుగారు, బాలసుబ్రమణ్యంగారు, మోహన్ రెడ్డిగారు, రాజేంద్రప్రసాద్ గారు, రాజుగారు తదితర సభ్యులు రెండు విషయాలను ముఖ్యంగా ప్రస్తావించారు. ఒకటి సహకార సంఘాలకు ఎన్నికలు జరుపుతారా? రెండవది క్రింది స్థాయిలో పి.ఏ.సి.ఎస్‌లను బలోపేతం చేస్తారా? ఈ పి.ఏ.సి.ఎస్‌లనేవి ఎందుకు దిగజారిపోయాయనే విషయం గురించి నేను ప్రస్తావించదలచుకోలేదు. ఏది ఏమైనా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్రతీసారీ ఎన్నికలు జరుగుతున్నాయి. 1990వ సంవత్సరం నుంచి ఎన్నికలు జరగకపోయినా, 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆశీస్సులతో అధికారంలోకి వచ్చిన

వెంటనే ఎన్నికలు జరపడం జరిగింది. ఇప్పుడు కొన్ని ప్రత్యేక కారణాల వల్ల ఎన్నికలు జరగకపోయినా, త్వరలోనే ఎన్నికలు జరపడానికి ఈ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని తెలియజేస్తున్నాను. అదేవిధంగా పి.ఏ.సి.ఎస్‌ల గురించి కూడా కొంతమంది సభ్యులు చెప్పారు. 2012 అంతర్జాతీయ సహకార సంఘాల యూనియన్లను ప్రకటించారు. కాబట్టి వీటిని క్రింది స్థాయిలో బలోపేతం చేయడానికి కొన్ని ప్రత్యేకమైన సమావేశాలు ఏర్పాటు చేయాలని ఈ మధ్యనే మేము నిర్ణయం తీసుకున్నాము. ఫుడ్ రిటైల్, ఇన్సూరెన్స్, ట్రావెల్ మరియు టూరిజం, వైద్యశాలల సహకార సంఘాలు కొన్ని రాష్ట్రాలలో ఉన్నాయి. ఆటో రిక్షా సహకార సంఘాలు, ఇంటర్నెట్ సహకార సంఘాలు, రైతు బజార్ల సహకార సంఘాలు, ఇలా కొన్ని సహకార సంఘాలను కలిపి జోడిస్తే క్రింది స్థాయిలో ఉన్నటువంటి పి.ఏ.సి.ఎస్‌లు బలోపేతం అయిన తరువాత రైతుకు, రైతుకూలీలకు న్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది. ఈ బిల్లును ఆమోదించమని గౌరవ సభ్యులను కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ గంగాధర్‌గౌడ్ ఉల్లోళ్ళ : అధ్యక్షా! కేటాయించిన డబ్బులు క్రింది స్థాయిలోని సొసైటీలకు వెళ్ళడం లేదు. దానిని కేవలం డి.సి.సి.బిలు, ఆప్కాబ్‌లో డిపాజిట్ చేసుకొని, క్రింది స్థాయిలో రిలీజ్ చేయడం లేదు. ఈ విషయమై మంత్రిగారు వివరణ ఇవ్వాలని కోరుతున్నాము.

శ్రీ కాసు వెంకటకృష్ణా రెడ్డి : అధ్యక్షా! మంత్రివర్గ ఉపసంఘంలో కూడా దీని గురించి చర్చించడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఎక్కడ, ఏ విధమైన లోపాలు ఉన్నా, సరిదిద్దుకోవడానికి . . .

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా! అక్టోబర్, 2012లో ఎన్నికలు జరుపుతామని హామీ ఇవ్వమనండి.

శ్రీ కాసు వెంకటకృష్ణా రెడ్డి : త్వరలోనే ఎన్నికలు జరుపుతాము. సకాలంలోనే ఎన్నికలు జరుపుతామని హామీ ఇస్తున్నాను.

**L.A.BILL NO.1 OF 2012**

MR. CHAIRMAN: The question is:

“That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2012 (L.A. Bill No.1 of 2012) (As passed by Andhra Pradesh Legislative Assembly)" be taken into considered.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. “

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI KASU VENKATA KRISHNA REDDY : Chairman Sir, I beg to move that:

“That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2012 (L.A. Bill No.1 of 2012) (As passed by Andhra Pradesh Legislative Assembly)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Co-operative Societies (Amendment) Bill, 2012 (L.A. Bill No.1 of 2012) (As passed by Andhra Pradesh Legislative Assembly)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

MR. CHAIRMAN : Now, we will have a lunch and I am also inviting the Print and Electronic Media personnel for lunch. We will meet again at 10-00 a.m. on Monday i.e. 26th March, 2012 or what to do now ?

( At that juncture, all the Members of the august House unanimously urged the Hon'ble Chairman to meet again on Monday the 26th March, 2012).

Now, the House is adjourned to meet again at 10.00 a.m. on Monday the 26th March, 2012.

(Then, the House adjourned at 2-34 p.m. to meet again at 10-00 a.m. on Monday the 26th March, 2012)

* * *